VELTHURU TELUGU DAILY
వెలుతురు
తెలుగు దిన పత్రిక
రంగారెడ్డి,నల్గొండ : గురువారం 01.10.2026
సంపుటి : 09 సంచిక : 106, పేజీలు : 12 , వెల:రూ . 5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH
www.velthuru.com



హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30:
పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ గారిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులు సామ రామ్మోహన్ రెడ్డి, రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి.

ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా
ప్రజాపాలన

- అభివృద్ధి–సంక్షేమానికి సమ ప్రాధాన్యం: మంత్రి పొన్నం ప్రభాకర్
- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం
- అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం

సిరిసిల్ల వెలుతురు సెప్టెంబర్ 30:

సిరిసిల్ల గడ్డపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న సభకు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేసిన ప్రజలకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన కొనసాగిస్తూ, అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. సిరిసిల్ల ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి చర్యలు చేపట్టేందుకు ఈ సభ వేదికగా నిలిచిందన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, మిగతా 2వ పేజీలో..

బీజేపీతో బీఆర్ఎస్‌కు ఎలాంటి పొత్తు ఉండదు

- భావజాలపరంగా, సైద్ధాంతికంగా బీఆర్ఎస్ బీజేపీకి వ్యతిరేకం
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారు
- ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం
- కొచ్చిలో జరిగిన ఇండియా టుడే సదస్సులో కేటీఆర్

కొచ్చి, వెలుతురు సెప్టెంబర్ 30:
తెలంగాణలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే సదస్సులో కేటీఆర్ పాల్గొన్నారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ బీజేపీతో బీఆర్ఎస్‌కు ఎలాంటి పొత్తు ఉండదని స్పష్టం చేశారు. గత 26 ఏళ్లలో బీజేపీతో బీఆర్ఎస్ ఒక్కసారి కూడా పొత్తు పెట్టుకోలేదని, 2014, 2018, 2023 ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేసిందని చెప్పారు. భావజాలపరంగా, సైద్ధాంతికంగా బీఆర్ఎస్ బీజేపీకి వ్యతిరేకమని, అలాంటప్పుడు ఆ పార్టీతో ఎందుకు పొత్తు పెట్టుకుంటామని కేటీఆర్ ప్రశ్నించారు. డీలిమిటేషన్‌పై కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను కేటీఆర్ తీవ్రంగా వ్యతిరేకించారు. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేపడితే జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. దేశ జనాభాలో దక్షిణాది రాష్ట్రాల వాటా గతంలో మిగతా 2వ పేజీలో..

ఆదివాసులకు పట్టాలివ్వండి

- ఆదివాసుల సమస్యపై గవర్నర్‌కు వినతి
- లోక్ భవన్‌లో గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లను కలిసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఆదివాసులు
- కొమురం భీం కాలనీ (సర్వే నం. 72, బట్టిసవర్గాం, మావల మండలం)లో సుమారు 500 ఆదివాసీ కుటుంబాలు, 30 ఏళ్లుగా పట్టాలు లేవు
- ఆదివాసుల సమస్యలపై గవర్నర్‌కు వినతి – నెల రోజుల్లో పరిష్కరించకపోతే సెక్రటేరియట్ ముందు ధర్నా: ఎమ్మెల్యే పాయల్ శంకర్

2

2

మంచిపేరొచ్చినా.. చెడ్డ పేరొచ్చినా ఉద్యోగుల వల్లే

- కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవనాన్ని ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి .. ప్రారంభించి, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.

రాజస్థాన్‌తో విద్యుత్ ఒప్పందం రద్దు చేయాలి

- తల్లికి అన్నం పెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు కొనిచ్చినట్టే
- రైతులు కష్టాల్లో ఉంటే ఇతర రాష్ట్రాలకు కరెంటు ఎలా ఇస్తారు?
- రాజస్థాన్ విద్యుత్ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్

2

సంఘ్ పరివార్ లేని భారత్ ను ఊహించుకునే స్థితిలో ప్రపంచమే లేదు

- కాంగ్రెస్ లేని భారత్ ను చూడాలని దేశ ప్రజలంతా ఎదురు చూస్తున్నారు
- హిందూ దేవుళ్ల మధ్య విభజన సృష్టించేందుకు కాంగ్రెస్ కుట్ర
- సంఘ్ పరివార్ నీడ లేని సిలబస్ రూపొందించాలనడం అవివేకం
- 370 ఆర్టికల్ ను మళ్లీ ప్రవేశపెట్టాలని సిలబస్ లో చేరుస్తారా?
- కాశ్మీర్ పాకిస్తాన్ లో అంతర్భాగమని చెబుతారా?
- అయోధ్యలో రామ మందిరం లేదు బాబ్రీ మసీదు ఉందని చెబుతారా?
- కాంగ్రెస్ నేతలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్

కరీంనగర్, వెలుతురు సెప్టెంబర్ 30:
సంఘ్ పరివార్ లేని భారత్ ను ఊహించుకునే స్థితిలో ప్రపంచమే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ లేని భారత్ ను చూడాలని దేశ ప్రజలంతా ఎదురు చూస్తున్నారని, అందులో భాగంగా ఒకనాడు దేశమంతా విస్తరించిన కాంగ్రెస్ ను నేడు 3, 4 రాష్ట్రాలకే పరిమితం చేశారని చెప్పారు. మిగతా 2వ పేజీలో..

కాంగ్రెస్‌లోకి పాత నేతలు రావాలి

- జగన్, మమతా, పవార్ సొంతగూటికి రావాలని ఆహ్వానం
- సీఎం రేవంత్ రెడ్డితో ఎలాంటి విభేదాలూ లేవు: డిప్యూటీ సీఎం స్పష్టీకరణ
- గ్యారెంటీ పథకాలు ఉచితాలు కావు.. ఆర్థిక వ్యవస్థకు ఊతం

2

వెలుతురు
తెలుగు దిన పత్రిక

ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన

(మొదటిపేజీ తరువాయి)

మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల భారంలోకి నెట్టిందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించకుండా నిరంకుశంగా వ్యవహరించిందని విమర్శించారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా సిరిసిల్ల చేనేత రంగం, నేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తూ తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

మంచిపేరొచ్చినా.. చెడ్డ పేరొచ్చినా ఉద్యోగుల వల్లే

- **కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవనాన్ని ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.**

వెలుతురు సెప్టెంబర్ 30:

పేదల సమస్యల పరిష్కార వేదికలుగా కలెక్టరేట్ కార్యాలయాలు సక్రమంగా ఉపయోగపడాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కరీంనగర్‌లో నూతనంగా నిర్మించిన కలెక్టర్ భవనాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఆయనతో పాటు కేంద్ర మంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నారు. అనంతరం అక్కడే కలెక్టరేట్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ప్రభుత్వ పాలన, ఉద్యోగుల బాధ్యతలు, కేంద్రరాష్ట్ర సంబంధాలపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వ ఉద్యోగులే కీలక ప్రతినిధులని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌కు లేదా ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు సాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరినీ ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులుగా భావించి సేవలు అందించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 10.5 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు సుమారు 4 కోట్ల మంది ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. కేవలం 3 శాతం మంది ఉద్యోగులు 97 శాతం ప్రజలకు సేవ చేయడం శ్రమతో కూడుకున్న పనైనప్పటికీ, ఎంతో బాధ్యతగా పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వానికి మంచి పేరొచ్చినా, చెడ్డ పేరొచ్చినా అది పూర్తిగా ఉద్యోగుల పనితీరు వల్లే ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పట్ల ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం సరిగా పని చేయడం లేదనే భావన ప్రజల్లోకి వెళ్తుందని హెచ్చరించారు. అందరి సహకారంతోనే రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్నామని, ఇంకా అనేక సమస్యలు ఉన్నందున వాటిని ప్రజలకు నిత్యం సేవలందిస్తూనే పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇక అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (Urban Challenge Fund) కింద కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.810 కోట్ల నిధులను విజయవంతంగా సాధించుకున్నామని సీఎం వెల్లడించారు. కేంద్రం రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తే దాన్ని బహిరంగంగా అభినందించడానికి తమకు ఎలాంటి శషభిషలు లేవని స్పష్టం చేశారు. ఎన్నికల సమయం వచ్చినప్పుడే రాజకీయాలు, ప్రత్యర్థులు ఉంటామని... మిగతా సమయాల్లో రాష్ట్రం, కేంద్రం కలిసికట్టుగా రాష్ట్రాభివృద్ధి కోసం పరస్పరం సహకరించుకునే ఆరోగ్యకరమైన ధోరణి ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

రాజస్థాన్‌తో విద్యుత్ ఒప్పందం రద్దు చేయాలి

వెలుతురు సెప్టెంబర్ 30:

సింగరేణి విద్యుత్‌ను రాజస్థాన్‌కు ధారాదత్తం చేయడం ప్రజాద్రోహమేనని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. మన రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు ధారాదత్తం చేయడం ప్రజా వ్యతిరేక చర్య కాక మరేమిటి? అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బొగ్గు మనది, నీళ్లు మనవి, స్థలం మనది.. కానీ మంచిర్యాల్ జైపూర్ (సింగరేణి)లో తయారయ్యే 800 మెగావాట్ల కరెంటు మాత్రం రాజస్థాన్‌కా అని నిలదీశారు. తల్లికి అన్నం పెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు కొనిచ్చినట్టు.. సొంత రాష్ట్రంలో కరెంటు ఇవ్వలేక రాజస్థాన్‌కు విద్యుత్‌ను కట్టబెడుతున్నారని మండిపడ్డారు. సింగరేణి (జైపూర్) కరెంటును రాజస్థాన్‌కు కట్టబెట్టే జాయింట్ వెంచర్ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఇవాళ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. సొంత రాష్ట్రంలో రైతులు కరెంటు లేక ఇబ్బందులు పడుతుంటే ఇతర రాష్ట్రాలకు కరెంటును ఎలా ధారాదత్తం చేస్తారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల ఆస్తి అయిన సింగరేణి నుంచి దాదాపు 22 వేల కోట్ల పెట్టుబడిని రాజస్థాన్ అభివృద్ధికి ఎందుకు మళ్లించాలి? రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని చెప్పి కనీసం 7-8 గంటలు కూడా ఇవ్వలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనం అని లేఖలో పేర్కొన్నారు. విద్యుత్ కోతలతో పవర్ హాలిడేలు ప్రకటిస్తూ.. మీ పాలనా వైఫల్యాన్ని ఎల్‌నినో మీదకు నెట్టి తప్పించుకుంటారా? అని నిలదీశారు. మీ నిర్వహణ లోపం వల్లే కేసీఆర్ ఎంతో ముందుచూపుతో నిర్మించిన విద్యుత్ కేంద్రాలు నేడు కునారిల్లుతున్నాయన్నారు. యాదాద్రి ప్లాంటుకు జీ10, జీ11 గ్రేడ్ బొగ్గు వాడాలి.. కానీ నాసిరకం జీ13, జీ14 బొగ్గు వాడి బాయిలర్లు దెబ్బతినేలా చేస్తున్నారని, కృతిమ బొగ్గు కొరత సృష్టించి కొత్తగూడెం 800 MW, భద్రాద్రి 540 MW కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి పూర్తిగా నిలిపేశారని ధ్వజమెత్తారు.

బీజేపీతో బీఆర్ఎస్‌కు ఎలాంటి పొత్తు ఉండదు

(మొదటిపేజీ తరువాయి)

24 శాతం ఉండగా, ప్రస్తుతం 19 శాతానికి తగ్గిందని తెలిపారు. పార్లమెంట్ సీట్లు పెంచాలనుకుంటే అసెంబ్లీ స్థానాలను కూడా ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. దామాషా ప్రకారం సీట్లు పెంచితేనే మద్దతు ఇస్తామని చెప్పారు. అస్సాం, జమ్మూకాశ్మీర్‌లో అసెంబ్లీ సీట్లు పెంచినప్పుడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎందుకు పెంచలేదని కేటీఆర్ ప్రశ్నించారు. తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ రాజకీయ ప్రభావం తక్కువగా ఉండటం వల్లే సీట్ల పెంపును పట్టించుకోవడం లేదన్న అనుమానాలు ఉన్నాయని అన్నారు. డీలిమిటేషన్ వల్ల ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇచ్చిన హామీలపై తమకు నమ్మకం లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. 2023 ఎన్నికల్లో 420కి పైగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిలో ఒక్కదానినీ పూర్తిగా అమలు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 'RRR—Recall, Regret and Revolt' పరిస్థితి కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్‌కు ఓటేసినందుకు ప్రజలు పునరాలోచిస్తున్నారని, ఈ అసంతృప్తి తిరుగుబాటు దిశగా మారుతోందని చెప్పారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ప్రయోజనాల కంటే ఢిల్లీ నాయకత్వానికి విధేయత చూపుతున్నారని

కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన రాముడుశివుడు వ్యాఖ్యలపై స్పందిస్తూ, బీజేపీ మత ప్రాతిపదికన దేశాన్ని విభజించాలనుకుంటే, కాంగ్రెస్ ముఖ్యమంత్రి దేవుళ్ల ప్రాతిపదికన విభజిస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇదేనా రెండు జాతీయ పార్టీల ఎజెండా అని ప్రశ్నించారు. ఉద్యోగాల కల్పన, హామీల అమలు, అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై ఎందుకు చర్చించడం లేదని నిలదీశారు. 2022 నాటికే ప్రతి ఇంటికీ మంచినీరు, బుల్లెట్ రైళ్లు, ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వంటి లక్ష్యాలు సాధించాల్సి ఉండగా, వాటి పరిస్థితి ఏమిటని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించకుండా యూసీసీ, వందేమాతరం వంటి అంశాలపై దృష్టి పెట్టడం ఎందుకని అన్నారు.

ఎన్నికల సంఘం విశ్వసనీయత కూడా ప్రశ్నార్థకంగా మారిందని కేటీఆర్ అన్నారు. ఎన్నికల సంఘంలో జరుగుతున్న పరిణామాలను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకుని విచారణ జరిపించాలని, సుప్రీంకోర్టు న్యాయమూర్తితో స్వతంత్ర దర్యాప్తు చేయించాలని కోరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆయన నైతిక బాధ్యత వహించి పదవి నుంచి తప్పుకోవాల్సిందని వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్‌పై కేటీఆర్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు ప్రక్షాళన చేయడం అవసరమేనని, అయితే ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని అన్నారు. బీఆర్ఎస్ గెలిచిన 39 నియోజకవర్గాల్లోనే అత్యధిక ఓట్లు తొలగించారని ఆరోపించారు. ఎస్ఐఆర్‌పై నెలకొన్న అనుమానాలు, ఆందోళనలను ఎన్నికల సంఘం పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని కోరారు.

జెన్‌జీ ఉద్యమాలపై స్పందించిన కేటీఆర్.. దేశంలో యువత ఉద్యమించడం కొత్తేమీ కాదని, తెలంగాణ ఉద్యమం కూడా అదే తరహాలో సాగిందని అన్నారు. దేశంలో నెలకొన్న పరిస్థితులపై యువత, ముఖ్యంగా జెన్‌జీ తీవ్ర ఆగ్రహంతో ఉందని చెప్పారు. సమస్యలపై యువత ప్రశ్నిస్తుంటే కేంద్ర ప్రభుత్వం దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఉద్యోగాల కోసం యువత ప్రశ్నిస్తుంటే పట్టించుకోవడం లేదని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బీజేపీ ఇచ్చిన హామీ ఏమైందని కేటీఆర్ ప్రశ్నించారు. ఉద్యోగాలపై సమాధానం ఇవ్వకుండా దృష్టి మళ్లించడం సరికాదని, ఇంకెంతకాలం మతం పేరుతో దేశాన్ని విభజిస్తారని ప్రశ్నించారు.

సంఘ్ పరివార్ లేని భారత్ ను ఊహించుకునే స్థితిలో ప్రపంచమే లేదు

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ ముక్త్ భారత్ బీజేపీ లక్ష్యమని అన్నారు. సంఘ్ పరివార్ నీడ లేని సిలబస్ ను రూపొందించాలంటూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేతలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలను ఆదేశించడం విడ్డూరమన్నారు. ఈరోజు సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ వద్ద మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. 840 కోట్ల రూపాయల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) నిధులతో చేపట్టిన అనేక పనులకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. ఈ నిధులతో నగరంలో చెత్త నిర్వహణ, పాత చెత్త డంప్‌యార్డుల శుద్ధీకరణ, నదీతీర అభివృద్ధి, పట్టణ రవాణా మెరుగుదల, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి, పునరావాసం, వరదల ప్రభావాన్ని తగ్గించే మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు స్టార్ట్ చేస్తున్నాం. అట్లాగే స్మార్ట్ సిటీ మిషన్ కింద 5 కోట్ల 70 లక్షల రూపాయల వ్యయంతో సెంట్రల్ లైబ్రరీని ప్రారంభించాం. 16 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, డీఆర్ఎఫ్ బిల్డింగ్ ను ప్రారంభించుకున్నాం. కశ్మీరీ గడ్డలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రారంభించుకున్నాం. దీంతోపాటు వర్షపు నీటి డ్రెయిన్ల నిర్మాణం కోసం 21 కోట్ల రూపాయలతో పనులకు శంకుస్థాపన చేశాం. ముఖ్యంగా కరీంనగర్ టవర్ సర్కిల్ వద్ద పార్కింగ్ సమస్యను పరిష్కరించేరందుకు 25 కోట్ల రూపాయలతో మల్టీ లెవల్ కార్ పార్కింగ్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది.

ఈనెల 4న కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు. కరీంనగర్ ప్రతిమ మెడికల్ కళాశాల కార్యక్రమంతోపాటు మెదక్ జిల్లాలో జరిగే కార్యక్రమంలో అమిత్ షా పాల్గొంటారు. సంఘ్ పరివార్ నీడలేని సిలబస్ ను రూపొందించాలని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలకు సీడబ్ల్యూసీ చెప్పడం ఆశ్చర్యమేస్తోంది. సంఘ్ పరివార్ నీడలేని సిలబస్ ను ఎందుకు మార్చాలి? సంఘ్ పరివార్ లేని భారత్ ను ఊహించుకునే స్థితిలో ప్రపంచమే లేదు. కాంగ్రెస్ లేని భారత్ ను చూడాలని దేశ ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. అందుకే కాంగ్రెస్ 3, 4 రాష్ట్రాలకే పరిమితమైంది. 370 ఆర్టికల్ ను మళ్లీ ప్రవేశపెట్టాలని సిలబస్ లో చేరుస్తారా. కాశ్మీర్ పాకిస్తాన్ లో అంతర్భాగమని చెబుతారా? అయోధ్యలో రామ మందిరం లేదు బాబ్రీ మసీదు ఉందని చెబుతారా? సర్జికల్ స్ట్రయిక్స్ లేవు... పాకిస్తాన్ వాళ్లే వచ్చి దాడులు చేయాలని చెబుతారా? సైనికులకు మోదీ స్వేచ్ఛ ఇచ్చారు... ఇవ్వొద్దని సిలబస్ లో చెబుతారా? నిజాం చాలా గొప్పోడని కాంగ్రెస్ ప్రభుత్వాలు రూపొందించిన సిలబస్ లో చెబుతారా? హిందు దేవాలయాలపై దాడులు చేయాలని, మహిళలను అర్ధ నగ్నంగా బతకమ్మలా ఆడించాలని చెబుతారా. రజాకార్ల దాడుల్లో అసువులు బాసిన

వారి చరిత్రను తెరమరుగు చేస్తారా. సర్దార్ పటేల్ వద్దు... నిజాం ముద్దు అని చెబుతారా. దేశాన్ని కాంగ్రెస్ పార్టీ చీలుస్తోంది. హిందూ సమాజాన్ని చీల్చాలని కాంగ్రెస్ పెద్ద ఎత్తున కుట్ర చేస్తోంది. అందులో భాగంగానే సీఎం హిందూ దేవుళ్ల మధ్య విభజన సృష్టిస్తున్నారు. దేశమంతా హరహర మహాదేవ్ అని మార్మోగుతోంది. మోదీ ప్రాతినిధ్యం వహిస్తోంది వారణాసి నుండే కదా. సర్వే జన సుఖినోభవంతు అన్నదే హిందూ ధర్మం. రాముడిని బీజేపీకే పరిమితం చేసినందుకు సీఎంకు థ్యాంక్స్ చెప్పాలేమో. దేవుళ్లను విభజిస్తున్న సీఎంను చూసి కాంగ్రెస్ నేతలే అసహ్యించుకుంటున్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పుడు బాధ్యతాయుతంగా మాట్లాడాలి. రాముడు, శివుడి పేరుతో దైవాన్ని చీల్చాలనుకుంటే హిందూ సమాజం తిరగబడటం తథ్యం. ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తి సంస్థ. బీజేపీకి సంబంధమేముంది? ఎన్నికల కమిషన్ వ్యవస్థపై విష ప్రచారం చేసి భ్రష్టు పట్టించాలని కాంగ్రెస్ చూస్తోంది. ఏబీవీపీ మంచి ఆర్గనైజేషన్ అని సీఎం గుర్తించినందుకు థ్యాంక్స్. ఏబీవీపీ బీజేపీ అనుబంధ సంస్థ కానేకాదు. ఒకే భావజాలంతో పనిచేస్తున్నాం. ఆ విషయం సీఎం గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందే. తిట్టుకోవడం, విమర్శించుకుంటూ 6 గ్యారంటీలను పక్కదారి పట్టిస్తున్నారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుతున్నారు. ఆ దిశగా బీజేపీ ఆ రెండు పార్టీలతో ఫైట్ చేస్తున్నాం.

ఆదివాసులకు పట్టాలివ్వండి

వెలుతురు హైదరాబాద్, 30 సెప్టెంబర్ 2026:

బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ బుధవారం రోజున హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో తెలంగాణ గవర్నర్ శ్రీ శివ్ ప్రతాప్ శుక్ల గారిని ఆదివాసులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివాసుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. మావల మండలం, బట్టిసవర్గాం గ్రామంలోని సర్వే నం. 72లో ఉన్న కొమురం భీం కాలనీలో సుమారు 500 ఆదివాసీ కుటుంబాలు దాదాపు 30 సంవత్సరాలుగా నివసిస్తున్నా, వారికి ఇళ్ల పట్టాలు/గుర్తింపు పొందిన ఇంటి స్థల హక్కులు లేవని ఆయన గవర్నర్ దృష్టికి తెచ్చారు. దీంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యుత్, సురక్షిత తాగునీరు వంటి కనీస సౌకర్యాలు పొందడంలో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ప్రకారం అర్హులైన కుటుంబాలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చేలా అధికారులను ఆదేశించాలని కోరారు.

ఈ సందర్భంగా గవర్నర్ గారితో కలిసి సమావేశంలో కూర్చుని ఆదివాసుల సమస్యలను వివరంగా వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని గవర్నర్ హామీ ఇచ్చారు. అనంతరం కార్యక్రమంలో ఆదివాసీ కుటుంబాలు వారి సంప్రదాయం

ప్రకారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి గవర్నర్ గారిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఆదివాసుల సమస్యలను ఇప్పటికే అసెంబ్లీలో ఎన్నో సార్లు ప్రస్తావించాను. అయినా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నెల రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే, అక్కడ నివసిస్తున్న 2 వేల కుటుంబాలతో కలిసి సెక్రటేరియట్ ముందు నిరసన ధర్నా చేపడతాం," అని హెచ్చరించారు.

కాంగ్రెస్‌లోకి పాత నేతలు రావాలి: భట్టి విక్రమార్క

వెలుతురు హైదరాబాద్, 30 సెప్టెంబర్ 2026:

గత మూడు టర్ములుగా జాతీయ రాజకీయాలను శాసిస్తున్న బీజేపీకి రాబోయే ఎన్నికలు అంత సులభంగా ఉండబోవనే చర్చ జరుగుతున్న వేళ.. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ చీఫ్ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరిగి కాంగ్రెస్ పక్షానికి రాబోతున్నారనే చర్చ తెలుగు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఏపీలో రాజకీయ పరిణామాలు, జాతీయ రాజకీయాల్లో వస్తున్న మార్పుల నేపథ్యంలో జగన్ ఇండియా కూటమిలో చేరే అవకాశం ఉందని వైఎస్ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బుధవారం కొచ్చిలో జరిగిన 'ఇండియా టుడే కాంక్లేవ్ సౌత్ 2026 కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ పార్టీని వీడి వెళ్లిన పాత నాయకులందరూ తిరిగి పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు.

సొంతగూటికి రండి:

ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌ను వీడి సొంత పార్టీలు లేదా ఇతర పార్టీల్లో ఉన్న పాత నేతలందరినీ తిరిగి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్నట్లు భట్టి తెలిపారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డితో తాను పనిచేశానని, ఆయన కుమారుడు జగన్ మోహన్ రెడ్డితో నేరుగా పని చేయకపోయినా.. పాత నేతలందరూ పార్టీలోకి తిరిగొస్తే అత్యంత సంతోషించే వ్యక్తిని తానేనని పేర్కొన్నారు. జగన్, మమతా బెనర్జీ, శరత్ పవార్ వంటి పాత నేతలంతా తిరిగి కాంగ్రెస్‌లోకి రావాలన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాల అమలు, దేశ బలోపేతం కోసం వారంతా మళ్లీ ఒకే వేదికపైకి రావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలూ లేవని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ దళిత్ పాలిటిక్స్ గురించి మాట్లాడుతుంటే తెలంగాణలో అన్ని అర్హతలు ఉన్న మిమ్మల్ని కాదని రేవంత్ రెడ్డికి సీఎం పోస్టు ఇవ్వడం ఏంటని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ కులం ఆధారంగా కాంగ్రెస్ నేతలను చూడకూడదన్నారు. పార్టీలో పనిచేస్తున్న ప్రతి నాయకుడు, కార్యకర్త కాంగ్రెస్‌లో భాగమేనని భట్టి అన్నారు.

పట్టభద్రుల ఓటు హక్కు పొందాలి

ఎంపీ వద్దిరాజు ప్రకటన

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 30: శాసనమండలిలోని రెండు పట్టభద్రుల నియోజకవర్గాలకు జరిగే ఎన్నికల్లో ఓటు వేసేందుకు గాను తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర పట్టభద్రులను కోరారు. నల్లగొండ-ఖమ్మం-వరంగల్, హైదరాబాద్ -రంగారెడ్డి-మహబూబ్ నగర్ జిల్లాల రెండు పట్టభద్రుల నియోజకవర్గాలకు వచ్చే ఏడాది మార్చిలో ఎన్నికలు జరుగుతాయన్నారు. ఈ ఉమ్మడి జిల్లాలకు చెందిన పట్టభద్రులు ఫారం -18 పూర్తి చేసి నవంబర్ 6వతేదీ లోగా ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసి ఓటు హక్కు పొందాల్సిందిగా ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర కోరారు."మన ఓటు-మన హక్కు" నినాదంతో 2023 నవంబర్ నాటికి ఏదేనీ డిగ్రీ లేదా దానికి సమానమైన డిప్లొమా పూర్తి చేసిన వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. పట్టభద్రుల ఎన్నికల్లో ఇంతకుముందు ఓటేసిన వాళ్లు కూడా తమ పేర్లను తిరిగి నమోదు చేసుకోవలసి ఉంటుందని ఎంపీ రవిచంద్ర తెలిపారు. ఇందుకుగాను ఓటరు గుర్తింపు,ఆధార్ కార్డులతో పాటు డిగ్రీ/గ్రాడ్యుయేట్ ధృవీకరణ పత్రం,పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, మొబైల్ నంబరుతో తమ పేర్లను (ఓట్లు) నమోదు చేసుకోవాల్సిందిగా ఎంపీ వద్దిరాజు పట్టభద్రులను కోరారు.

ఎమ్మెల్సీ పోరులో బీసీ ప్రాతినిధ్యానికి కొత్త ప్రశ్న

- కాంగ్రెస్ రెండు స్థానాల్లోనూ అభ్యర్థుల ఖరారు
- బీసీ ఆశావహుడికి దక్కని అవకాశం
- ఇక బీజేపీ, బీఆర్ఎస్ వైఖరిపై ఆసక్తి



హైదరాబాద్, సెప్టెంబర్ 30(వెలుతురు): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కసరత్తులో కీలక ఘట్టం చోటుచేసుకుంది. మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గానికి సామ రామ్మోహన్‌రెడ్డిని, నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గానికి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధికారికంగా అభ్యర్థులుగా ఖరారు చేసింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదంతో పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ పేర్లను ప్రకటించారు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థిత్వంపై స్పష్టత వచ్చినప్పటికీ.. రెండు స్థానాల్లోనూ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థుల ఎంపిక నేపథ్యంలో బీసీ ప్రాతినిధ్యంపై చర్చ మొదలైంది. మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ స్థానానికి కాంగ్రెస్‌లో పలువురు ఆశావహుల పేర్లు పరిశీలనలోకి వచ్చాయి. తుది దశలో మన్నె జీవన్‌రెడ్డి, సామ రామ్మోహన్‌రెడ్డి, గౌరీ సతీశ్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. గౌరీ సతీశ్ బీసీ వర్గానికి చెందిన ఆశావహుడిగా ప్రస్తావించబడ్డారు. అయితే తుది నిర్ణయంలో సామ రామ్మోహన్‌రెడ్డి ఎంపికయ్యారు. దీంతో బీసీ ప్రాతినిధ్యానికి ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల ఎంపికలో ఎంత ప్రాధాన్యం లభిస్తోంది? అన్న ప్రశ్న తెరపైకి వచ్చింది. ఇది ఒక పార్టీపై తీర్పు కాదు.. అభ్యర్థుల ఎంపిక నేపథ్యంలో సహజంగా తలెత్తిన సామాజిక ప్రాతినిధ్య చర్చ.

పట్టభద్రుల ముందు ప్రశ్నలు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సాధారణ ఎన్నికలకు భిన్నమైనది. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ పట్టభద్రులు, ఐటీ--ప్రైవేటు రంగ ఉద్యోగులు, వృత్తి నిపుణులు, యువత వంటి విభిన్న వర్గాల ఓటర్లు ఇందులో ఉంటారు. విద్య, ఉపాధి, నియామకాలు, పోటీ పరీక్షలు, నిరుద్యోగం, ఉద్యోగ భద్రత, నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం వంటి అంశాలు వారి జీవితాలతో ముడిపడి ఉంటాయి. అందుకే పార్టీ గుర్తుతో పాటు అభ్యర్థి సామాజిక నేపథ్యం, ప్రజా పరిచయం, గత ప్రజా రికార్డు, సమస్యలపై అవగాహన, శాసనపరమైన దృష్టి కూడా ఎన్నికల చర్చలో ప్రాధాన్యం పొందుతున్నాయి. ఇక్కడే బీసీ ప్రాతినిధ్యంపై అసలు చర్చ మొదలవుతోంది. బీసీ అభ్యర్థికి అవకాశం ఇవ్వాలన్నది ఒక ప్రశ్న అయితే.. బీసీ నేపథ్యంతో వచ్చే నాయకుడు మొత్తం పట్టభద్రుల సమాజం సమస్యలను ఎలా ముందుకు తీసుకెళ్తారన్నది మరో ప్రశ్న. అదే సమయంలో ఏ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి అయినా విద్య, ఉపాధి, నియామకాలు, నిరుద్యోగం, సామాజిక న్యాయం వంటి అంశాలపై సమగ్రంగా స్పందించగలగడం కూడా అంతే ముఖ్యం. అందువల్ల "ఎవరు ఏ వర్గానికి చెందినవారు?" అనే ప్రశ్నతో పాటు "ఎవరు ఏ సమస్యను ఎంత బలంగా శాసనమండలికి తీసుకెళ్లగలరు?" అనే ప్రశ్న కూడా పట్టభద్రుల ముందుంది.

దృష్టి బీజేపీ, బీఆర్ఎస్ వైపు..

ఇప్పుడు దృష్టి బీజేపీ, బీఆర్ఎస్ వైపు మళ్లింది. తెలంగాణ శాసనమండలి అధికారిక జాబితా ప్రకారం మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల స్థానానికి ప్రస్తుతం బీఆర్ఎస్ నుంచి సురభి వాణీదేవి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ రెండు పట్టభద్రుల స్థానాలు 2027 మార్చిలో ఖాళీ కానున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో.. మిగతా పార్టీల అభ్యర్థుల ఎంపికపై ఆసక్తి పెరిగింది. బీజేపీ, బీఆర్ఎస్‌లు సామాజిక ప్రాతినిధ్యాన్ని ఎలా పరిగణిస్తాయి? బీసీ వర్గానికి చెందిన ఆశావహులకు అవకాశం ఇస్తాయా? అన్నది రాబోయే రోజుల్లో స్పష్టమవుతుంది. ఈ నేపథ్యంలో బీసీ సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల హక్కులు, విద్య, ఉపాధి, రిజర్వేషన్లు, కులగణన, మానవ హక్కుల అంశాలపై ప్రజా కార్యకలాపాల్లో ఉన్న దుంద్ర కుమారస్వామి పేరు కూడా ఈ ఎన్నిక సందర్భంలో చర్చకు వస్తోంది. ఆయన ముందుకు రావడం వల్ల బీసీ హక్కులు, పట్టభద్రుల సమస్యలు, సామాజిక న్యాయం, శాసనమండలి పాత్ర అనే అంశాలు ఒకే చర్చలోకి వస్తున్నాయి. అయితే ఈ నియోజకవర్గం మొత్తం పట్టభద్రుల సమాజానికి ప్రాతినిధ్యం వహించాల్సి ఉన్నందున.. బీసీ సమస్యలతో పాటు విద్య, ఉపాధి, నియామకాలు, నిరుద్యోగం, యువత భవిష్యత్తు వంటి అంశాలను సమగ్రంగా ముందుకు తీసుకెళ్లే దృష్టి కూడా అవసరం.

పట్టభద్రులకూ ఒక పరీక్ష

హైదరాబాద్ ఒక వైపు ఐటీ, ఉన్నత విద్య, ప్రైవేటు రంగం, వృత్తి నిపుణుల కేంద్రంగా ఉంటే.. రంగారెడ్డి వేగంగా విస్తరిస్తున్న పట్టణ--పారిశ్రామిక ప్రాంతంగా మారుతోంది. మహబూబ్‌నగర్‌లో విద్య, ఉపాధి, ప్రభుత్వ నియామకాలు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఈ మూడు ప్రాంతాల భిన్న అవసరాలను ఒకే శాసన వేదికపై వినిపించాలంటే అభ్యర్థి దృష్టి కూడా విస్తృతంగా ఉండాలి. అందుకే ఈ ఎన్నికలో సామాజిక ప్రాతినిధ్యంతో పాటు విద్య--ఉపాధి--నియామకాలు--నిరుద్యోగం--నైపుణ్యాభివృద్ధి--యువత భవిష్యత్తు వంటి అంశాలపై స్పష్టమైన చర్చ జరగాల్సి ఉంది. చివరికి ఇది పార్టీలకే కాదు.. పట్టభద్రులకూ ఒక పరీక్ష. అభ్యర్థి ఎవరు, సామాజిక నేపథ్యం ఏమిటి, గతంలో ఏం చేశారు, పట్టభద్రుల సమస్యలపై ఎంత అవగాహన ఉంది, సామాజిక న్యాయంపై ఆయన వైఖరి ఏమిటి, శాసనమండలిలో ఏ అంశాలను ఎంత బలంగా ముందుకు తీసుకెళ్లగలరు అన్నది ఓటర్లు పరిశీలించాల్సి ఉంటుంది. కాంగ్రెస్ తన ఇద్దరు అభ్యర్థులను ప్రకటించింది. ఇక బీజేపీ, బీఆర్ఎస్ నిర్ణయాలు మిగిలాయి. బీసీ ప్రాతినిధ్యం, పట్టభద్రుల సమస్యలు, సామాజిక న్యాయం---ఈ మూడు అంశాల చుట్టూ ఈసారి ఎన్నికల చర్చ ఏ దిశలో సాగుతుందన్నది రాబోయే రోజుల్లో స్పష్టమవుతుంది. ఎమ్మెల్సీ సీటు ఒక్కటే కావచ్చు.. కానీ ఆ సీటు నుంచి వినిపించే స్వరం వేలాది పట్టభద్రుల ఆశలు, ఆందోళనలు, ఆకాంక్షలకు ప్రతిధ్వనిగా మారుతుంది.

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత,

ముందుచూపు లేని విధానాల వల్లే ఎండిన పైర్లు

- సాగు-తాగునీరు, విద్యుత్ సంక్షోభం: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు గర్జన

వెలుతురు, న్యూస్ (వెలుతురు):: బోరుబావుల కింద పంటలు ఎండిపోయి అల్లాడుతున్న రైతులను తక్షణమే ఆదుకోవాలి. పంట నష్టాన్ని అంచనా వేసేందుకు కర్ణాటక తరహాలో కేంద్ర బృందాన్ని రప్పించి పంట నష్టాన్ని అంచనా వేయాలి.. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ పరిహారం చెల్లించాలి."ఎల్-నినో ముప్పు ముందే తెలిసినా ప్రణాళిక లేకుండా వ్యవహరించి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై పీసీ ఘోష్ కమిటీ, ఎన్‌డీఎస్‌ఏ (చీణూూ) నివేదికలను ప్రజల ముందుంచాలి. కేఆర్ఎంబీ (ఖ=వీదీ), అపెక్స్ కౌన్సిల్‌లో తెలంగాణ నీటి వాటాపై రాజీపడకుండా గట్టిగా వాదించాలి. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఏపీకి తెలంగాణ నికర జలాల తరలింపుపై ప్రభుత్వం వాస్తవాలు వెల్లడించాలి. నాగార్జునసాగర్ వెలుతురు సెప్టెంబర్ 30: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, ముందస్తు ప్రణాళిక లేమి, నిర్లక్ష్య వైఖరి కారణంగానే నేడు వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నల్గొండ జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఎండిన పంట పొలాలను, బోర్లపై ఆధారపడి సాగుచేస్తున్న రైతుల దుస్థితిని స్వయంగా పరిశీలించిన అనంతరం నాగార్జునసాగర్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్గొండ జిల్లాలోని కనగల్, నల్గొండ రూరల్ మండలాలతో పాటు చిన్న మాదారం తదితర గ్రామాల్లో వేలాది ఎకరాల ఆయకట్టు పూర్తిగా బోరుబావులపైనే ఆధారపడి సాగవుతోందని రాంచందర్ రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటనల ప్రకారం 12 నుంచి 15 గంటల విద్యుత్ ఇస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అందుతున్నది గరిష్టంగా ఐదు గంటలు మాత్రమేనని రైతులు వాపోతున్నారని తెలిపారు. అది కూడా తీవ్రమైన ట్రిప్పింగ్‌లు, బ్రేక్‌డౌన్లతో సరఫరా అవుతుండటంతో భూగర్భ జలాలు తోడలేక కళ్లముందే పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ లేక ఒకవైపు పొలాలు ఎండుతుంటే, మరోవైపు గ్రామాల్లో ప్రజలు, చిన్నారులు ఫ్యాన్లు తిరగక తీవ్ర ఉక్కపోత, దోమలతో నరకయాతన అనుభవిస్తున్నారని ఫైరయ్యారు. వరంగల్ 'రైతు డిక్లరేషన్' సభలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కంటే మెరుగైన బీమా పథకాన్ని తెస్తామని నమ్మబలికి, అధికారంలోకి వచ్చాక రైతులకు కనీస బీమా రక్షణ లేకుండా మోసం చేశారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 నుంచి ప్రీమియం చెల్లించకుండా ఫసల్ బీమాను పక్కనబెట్టగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తూ రైతుల నోట్లో మట్టికొడుతోందన్నారు. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్-నినో ప్రభావం వల్ల వర్షాభావం, ప్రకృతి వైపరీత్యం సంభవిస్తుందనే సంకేతాలు ముందే తెలిసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని, కర్ణాటక ప్రభుత్వం తరహాలోనే కేంద్ర ప్రభుత్వ సహాయం కోరి కేంద్ర బృందాన్ని రప్పించి పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయించాలని, రైతులకు తక్షణ పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకునే విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అలాగే పంటలు వేయవద్దని రైతులకు చెప్పడం కాకుండా, ప్రత్యామ్నాయ పంటలు, ఆరుతడి పంటలు, కూరగాయలు, వైవిధ్యమైన సాగు పద్ధతులపై ఎఫ్‌పీవోలు, వ్యవసాయ అధికారులతో రైతులకు అవగాహన కల్పించే బాధ్యతను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. హైదరాబాద్ నగరవాసుల తాగునీటి అవసరాలు నాగార్జునసాగర్ నుంచి ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3 ద్వారా తీరుతున్నాయని, నగరంలోనూ, పట్టణాల్లోనూ తీవ్ర తాగునీటి ఎద్దడి రాకుండా ఉండాలంటే ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ రిజర్వాయర్లలో నిల్వ ఉన్న నీటిని వెంటనే కిందికి విడుదల చేయించేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కృష్ణా నదీ జలాల కేటాయింపుల్లో 811 టీఎంసీలలో తెలంగాణ ప్రవాహ ప్రాంతం ఎక్కువగా ఉండి కనీసం 500 టీఎంసీలు రావాల్సి ఉండగా, గత కేసీఆర్ ప్రభుత్వం కేవలం 299 టీఎంసీలకే సంతకం పెట్టి తెలంగాణకు తీరని ద్రోహం చేసిందన్నారు. ఎగువన కర్ణాటక ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం ఉల్లంఘించి ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 5 మీటర్లు పెంచుతుంటే గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రేక్షకపాత్ర వహించాయని మండిపడ్డారు. రాబోయే కేఆర్ఎంబీ (ఖ=వీదీ), అపెక్స్ కౌన్సిల్ సమావేశాల్లో మన న్యాయమైన వాటాపై రాజీలేకుండా బలంగా వాదనలు వినిపించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల విషయంలో సరైన డిజైనింగ్ లేకపోవడం, నాణ్యతా లోపాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (చీణూూ) ఇచ్చిన సూచనల ప్రకారం ఆ మూడు బ్యారేజీలకు ఏ విధంగా మరమ్మతులు చేపట్టాలి, వాటిని తిరిగి ఎలా వినియోగంలోకి తీసుకురావాలనే విషయాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో విద్యుత్ కొరతకు బొగ్గు కొరతే కారణమంటూ కాంగ్రెస్ ప్రభుత్వం నెపం మోపే ప్రయత్నం చేయడం హాస్యాస్పదమని రాంచందర్ రావు కొట్టిపారేశారు. థర్మల్ విద్యుత్‌తో పాటు జెన్‌కో, డిస్కమ్‌ల సమన్వయం, హైడల్, సోలార్ ప్రాజెక్టులు, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే విద్యుత్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవడంలో విఫలమై, బొగ్గు కొరత నెపం మోపి తప్పించుకోవాలని చూడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత, నిర్లక్ష్య వైఖరి వీడి అన్నదాతలను, రాష్ట్ర ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన

నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



- కరీంనగర్ అభివృద్ధికి సీఎం వద్ద మేయర్ ప్రత్యేక చొరవ
- పెండింగ్‌లో ఉన్న రూ.50 కోట్ల సీఎం అష్యూరెన్స్ నిధులు వెంటనే విడుదల చేయాలని వినతి
- విలీన గ్రామాల సమగ్ర అభివృద్ధికి కొత్తగా రూ.300 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 30: కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి నగర ప్రథమ పౌరుని హోదాలో కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారితో కలిసి ముఖ్యమంత్రిని కలిసిన మేయర్, కరీంనగర్ నగర అభివృద్ధి, పెండింగ్ నిధుల విడుదల, కొత్తగా విలీనమైన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై సమగ్రంగా చర్చించి వినతిపత్రం అందజేశారు.

పెండింగ్‌లో ఉన్న రూ. 50 కోట్ల నిధులు వెంటనే విడుదల చేయాలి

కరీంనగర్ నగర అభివృద్ధి కోసం గతంలో సీఎం అష్యూరెన్స్ కింద మంజూరైన నిధుల్లో ఇంకా రూ. 50 కోట్లు విడుదల కావాల్సి ఉందని మేయర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నిధుల విడుదలలో జాప్యం కారణంగా పలు అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఇప్పటికే మంజూరైన మిగిలిన రూ. 50 కోట్లను వెంటనే విడుదల చేసి, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

విలీన గ్రామాల అభివృద్ధికి రూ. 300 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోకి కొత్తగా విలీనమైన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని మేయర్ పేర్కొన్నారు. నగర విస్తరణతో ఆయా ప్రాంతాల్లో ప్రజల అవసరాలు పెరిగాయని, విలీన గ్రామాలను ప్రధాన నగరంతో సమానంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. విలీన గ్రామాల్లో సీసీ రోడ్లు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, స్టార్మ్ వాటర్ డ్రైన్లు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దఎత్తున నిధులు అవసరమని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ పనుల కోసం కొత్తగా రూ. 300 కోట్ల సీఎం అష్యూరెన్స్ నిధులను ప్రత్యేకంగా మంజూరు చేయాలని కోరారు.

నగర విస్తరణకు అనుగుణంగా ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి

కరీంనగర్ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని మేయర్ తెలిపారు. నగరంలోని పాత ప్రాంతాలతో పాటు కొత్తగా విలీనమైన గ్రామాల్లోనూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, "కరీంనగర్ నగర అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం. ఇప్పటికే మంజూరై పెండింగ్‌లో ఉన్న రూ. 50 కోట్ల సీఎం అష్యూరెన్స్ నిధులను వెంటనే విడుదల చేయడంతో పాటు, కొత్తగా విలీనమైన గ్రామాల సమగ్ర అభివృద్ధికి రూ. 300 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరాం. నగరంలోని ప్రతి ప్రాంతానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తాం" అని తెలిపారు. కరీంనగర్ నగర విస్తరణకు అనుగుణంగా అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని, నగరంతో పాటు విలీన గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు మేయర్ వెల్లడించారు.

దళిత-ఆదివాసీల

ఐక్యతతోనే సామాజిక ప్రగతి

- ఎంపీ గడ్డం వంశీకృష్ణ
- ఆర్ఎస్ఎస్, మనుస్మృతి సిద్ధాంతాలపై ఎంపీ విమర్శలు

న్యూఢిల్లీ (వెలుతురు న్యూస్): దళిత, ఆదివాసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలంతా ఐక్యంగా ఉంటేనే సామాజిక ప్రగతి సాధ్యమవుతుందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. దళిత--ఆదివాసీల ఆత్మగౌరవం, హక్కులు, సామాజిక న్యాయం కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో కాంగ్రెస్ ఎస్సీ /ఎస్టీ ఎంపీల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన "దళిత--ఆదివాసీ సెల్ఫ్-రెస్పెక్ట్ మీటింగ్"కు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా దళిత, ఆదివాసీ వర్గాల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం తదితర అంశాలపై చర్చించారు.

విభజించి పాలించే సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఐక్యత

సమావేశంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్, మనుస్మృతి సిద్ధాంతాలు దేశాన్ని విభజించి పాలించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఇలాంటి సిద్ధాంతాలకు వ్యతిరేకంగా దళితులు, ఆదివాసీలు, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు ఐక్యంగా నిలవాలని అన్నారు. సమాజాన్ని కులాలు, వర్గాలుగా విభజించడం వల్ల అణగారిన వర్గాల అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని, అందువల్ల పరస్పర ఐక్యతను బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

జనాభాకు అనుగుణంగా నిధులు కేటాయించాలి

ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ వర్గాల జనాభా, బడ్జెట్ కేటాయింపుల అంశాన్ని కూడా ఎంపీ ప్రస్తావించారు. "దేశంలో ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ వర్గాల జనాభా 30 శాతం ఉన్నప్పుడు, బడ్జెట్ కేటాయింపులు కేవలం 3 శాతం మాత్రమే ఎందుకు?" అని ప్రశ్నించారు. జనాభాలో గణనీయమైన వాటా ఉన్నప్పటికీ తమ వర్గాలకు తగిన స్థాయిలో నిధులు, అవకాశాలు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెనుకబడిన, అణచివేతకు గురైన వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.

అన్యాయంపై పోరాడాలి

దళిత, ఆదివాసీ సమాజాలకు సమాన అవకాశాలు, న్యాయమైన వాటా లభించేలా ప్రజాప్రతినిధులు పోరాడాలని వంశీకృష్ణ అన్నారు. హక్కుల పరిరక్షణతో పాటు ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి కూడా ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. దళిత--ఆదివాసీ వర్గాల ఐక్యతే వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రగతికి బలమని, అణచివేతకు గురవుతున్న వర్గాలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు.

జాగో తెలంగాణ..

భాగో తెలంగాణ.. ఖేలో తెలంగాణ

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 30: తెలంగాణ ప్రజలందరూ ఆరోగ్యక రమైన జీవన విధానాన్ని అలవర్చు కోవాలనే లక్ష్యంతో రాష్ట్ర క్రీడా శాఖ మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలం గాణ సంయుక్త ఆధ్వర్యంలో "జాగో తెలంగాణ -- భాగో తెలంగాణ -- ఖేలో తెలంగాణ" కార్యక్రమానికి శ్రీకా రం చుట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలం దరూ కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో కనీసం 30 నిమిషాల సమయాన్ని నడక, పరుగు, వ్యాయామం లేదా యోగా వంటి శారీరక కార్యకలాపాలకు కేటాయించాలని సూచించారు. విద్యార్థులు, మహిళలు, యువత, ఉద్యోగులు, వ్యాపారులు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజలు తమ దినచర్యలో వ్యాయామాన్ని భాగం చేసుకోవాలని మంత్రి కోరారు. ప్రజల ఆరోగ్యం మెరుగుపడితేనే ఆరోగ్యకరమైన, చురుకైన, శక్తివంతమైన తెలంగాణ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. "జాగో తెలంగాణ --భాగో తెలంగాణ --ఖేలో తెలంగాణ" కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు మంత్రి వాకిటి శ్రీహరి స్వయంగా 9 మంది ప్రముఖులకు ఛాలెంజ్ విసిరారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి, భారత ప్రముఖ మాజీ క్రికెటర్ మహమ్మద్ అజహరుద్దీన్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ శివసేనా రెడ్డి, విసి అండ్ ఎండీ సోని బాలాదేవి, డిజీపీ సీవీ ఆనంద్, బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు, బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్, పారా అథ్లెట్ దీప్తి జీవాంజి, షూటింగ్ క్రీడాకారిణి ఈషా సింగ్ తదితర ప్రముఖులను మంత్రి ఈ ఛాలెంజ్‌లో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. ప్రతి ఒక్కరూ తాము చేస్తున్న వ్యాయామం, నడక, పరుగు, యోగా లేదా ఇతర శారీరక కార్యకలాపాలకు సంబంధించిన 27 సెకండ్ల చిన్న వీడియో (రీల్) రూపొందించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని మంత్రి సూచించారు. అదే సమయంలో మరో 9 మందిని ట్యాగ్ చేసి, వారిని కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు.

తానిపర్తి

చికితారావుకు అభినందనలు



హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 30: మన తెలంగాణ ముద్దు బిడ్డ, ఆర్చరీ క్రీడాకారిణి తానిపర్తి చికితా ఆసియా క్రీడల్లో రెండు స్వర్ణ పతకాలు సాధించడం పట్ల ప్రభుత్వ విప్ డాక్టర్ బల్మూర్ వెంకట్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో మరో సారి చాటడం అభినందనలు తెలిపారు. ఒకే రోజు రెండు స్వర్ణ పతకాలు సాధించడం ద్వారా చికితారావు ప్రపంచ క్రీడా చరిత్రలో తెలంగాణ క్రీడా ప్రతిభకు మరోసారి చాటిందన్నారు. ఆసియా క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి, చికితారావు ప్రతిభ మన దేశానికే గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులోనూ మరిన్ని అంతర్జాతీయ పోటీల్లో విజయాలు సాధించి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి మరింత కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

డ్రాగన్ తో చర్చలు
సఫలీకృతం అయ్యేనా!?

భారత్ తో డ్రాగన్ మళ్లీ కలిసేందుకు సిద్ధమైంది. గత విద్వేషాలకు స్వస్తి పలుకుతూ భారత్ తో సుస్థిర బంధం ఏర్పరుచుకోవడానికి చైనా తహతహ లాడుతోంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్, తదనంతర పరిణామాలతో భారత్ విమానయాన సంస్థలకు పాకిస్తాన్ తన గగనతలాన్ని మూసేసింది. దీంతో పాకిస్తాన్ మీదుగా వెళ్లాల్సిన భారత విమానాలు చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఐరోపా, ఉత్తర అమెరికా వైపు వెళ్లే విమానాలు ఇతర మార్గాల్లో వెళ్తున్నాయి. దీనివల్ల ప్రయాణ సమయం, నిర్వహణ ఖర్చు పెరగడం వల్ల విమానయాన సంస్థలపై ఆర్థిక భారం పడుతోంది. ఈ నేపథ్యంలో భారత్ గత ఏడాది కాలంగా ప్రత్యామ్నాయ మార్గాల్ని అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా చైనాలోని హోటాన్ మీదుగా విమానాలు నడిపేందుకు అనుమతివ్వాలని డ్రాగన్ ను కోరుతోంది.అయితే ఇన్నాళ్లూ భారత్ చేసిన ఈ ప్రతిపాదనపై చైనా స్పందించడం లేదు. కానీ తాజాగా బ్రిక్స్ సదస్సు సందర్భంగా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ భారత్‌లో పర్యటించినప్పుడు.. ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చైనా అధికారులతో భారత అధికారులు చర్చలు జరుపుతున్నారు. భారత విమానయాన సంస్థలకు ప్రత్యామ్నాయ మార్గంగా జిన్‌జియాంగ్ గగనతలాన్ని ఇచ్చేందుకు భారత్.. చైనాతో చర్చలు జరుపుతోందని అధికారులు తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గాలపై విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతోందని వారు స్పష్టం చేశారు.జిన్‌పింగ్ ఢిల్లీ పర్యటనకు ముందు, చైనా సదరన్ ఎయిర్‌లైన్స్, ఆరు సంవత్సరాలుగా నిలిపివేసిన మార్గాన్ని పునరుద్ధరిస్తూ.. సెప్టెంబర్ 21 నుండి గ్వాంగ్‌జౌ–న్యూఢిల్లీ మధ్య ప్రత్యక్ష విమాన సర్వీసులను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. కోవిడ్ మహమ్మారి, భారత్–చైనా సరిహద్దు వెంబడి నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష విమాన సంబంధాలను పునరుద్ధరించే ప్రయత్నంలో ఇదొక భాగం. భారత్–చైనా మధ్య పునఃప్రారంభించిన తొలి భారతీయ విమానయాన సంస్థ ఇండిగో. గత అక్టోబర్‌లో కోల్‌కతా–గ్వాంగ్‌జౌ మధ్య ఇండిగో సర్వీసులను పునఃప్రారంభించింది. నవంబర్‌లో ఢిల్లీ–గ్వాంగ్‌జౌ మధ్య కూడా భారత్–చైనా ప్రత్యక్ష విమాన సర్వీసులను తిరిగి ప్రారంభించింది. ఆ తర్వాత ఎయిర్ ఇండియా ఫిబ్రవరి 1న ఢిల్లీ–షాంఘై సర్వీసులను నడిపింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు చైనా మీదుగా ఇతర దేశాలకు వెళ్లేందుకు భారత్ అనుమతులు కోరుతోంది. మరోవైపు భారత్– చైనా మధ్య సంబంధాలు గతంతో పోలిస్తే నేడు మెరుగ్గా ఉన్నాయని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అభిప్రాయపడ్డారు. సరిహద్దు సమస్యలు పరిష్కారం కావడంతో ఇరు దేశాల సంబంధాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని అన్నారు. సోమవారం న్యూయార్క్‌లో 'ఆసియా సొసైటీ'లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్ ఈ మేరకు స్పందించారు. "గతంతో పోలిస్తే ప్రస్తుతం సంబంధాలు మెరుగ్గా ఉన్నాయా అని నన్ను అడిగితే, 'అవును' అని అంటాను. 2024తో పోలిస్తే అవి మరింత మెరుగ్గా ఉన్నాయి." అన్నారు. 2020లో భారత్– చైనా మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు తలెత్తిన తర్వాత రెండు దేశాల మధ్య సాధారణ సంబంధాలు నిలిచిపోయాయని జైశంకర్ చెప్పారు. వాణిజ్యం కొనసాగినప్పటికీ, అధికారిక రాకపోకలు, వీసా జారీ, విమాన సర్వీసులు మాత్రం ప్రభావితమయ్యాయని వివరించారు. ఈ క్రమంలోనే సరిహద్దు ఉద్రిక్తతలు పరిష్కారం కాగానే, సంబంధాలు మెరుగుపడటం సహజమని అన్నారు. మేము ఒక అత్యంత ప్రాథమిక సూత్రానికి వచ్చాం. సరిహద్దు పరిస్థితే మన సంబంధాల స్థితిని నిర్ణయిస్తుంది. సరిహద్దులో ఉద్రిక్తతలు కొనసాగుతుండగా, సంబంధాలు మాత్రం సాధారణంగా ఉండాలని ఆశించడం సాధ్యం కాదు. సరిహద్దు పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంటున్న కొద్దీ, మన సంబంధాలు కూడా సాధారణ స్థితికి వస్తాయి. సంబంధాలు సాధారణ స్థితికి రావడం వల్ల మన ఇద్దరికీ ప్రయోజనం చేకూరుతుంది. ఒక నిర్దిష్ట సమస్యపై మాత్రమే పూర్తిగా దృష్టి సారించి, తద్వారా నష్టపోయే పరిస్థితిని నేను కోరుకోను. నాకు అనుకూలమైన పరిష్కారం దొరికితే, దానినే ఎంచుకోవడానికి నేను ప్రాధాన్యం ఇస్తానని అన్నారు. మన మధ్య సంబంధాల్లో ప్రతిష్టంభన లేదా క్షీణత అనేది వాస్తవానికి మనలో ఎవరికీ ప్రయోజనం చేకూర్చదు. పైగా దీనివల్ల మూడో పక్షాలే లాభపడతాయి. ఇదే విషయాన్ని భారత్? చాలా కాలంగా చైనాకు చెబుతోంది. అలాగే, 'ఇతరులకు ప్రయోజనం చేకూర్చే సమస్యలో మనం చిక్కుకుపోకూడదు' అనే అత్యంత ప్రాథమిక దౌత్య సూత్రాన్ని కూడా మేము నిలకడగా పాటించాం. ఏ కారణం చేతనో, చైనా పక్షం దీనిని అంగీకరించడానికి కొంత సమయం పట్టింది. అయితే, ఆ సుదీర్ఘ ప్రతిష్టంభన మన ప్రయోజనాలకు ఏమాత్రం ఉపయోగపడలేదని నా అభిప్రాయం. అది వారికి కూడా ఏ విధంగానూ మేలు చేయలేదు. మన సంబంధాల్లో మెరుగుదల అనేది కేవలం చైనాతోనే కాకుండా, ప్రపంచ దేశాలతో మనకున్న సంబంధాల్లోనూ మన స్థానాన్ని బలోపేతం చేస్తుందని నేను భావిస్తున్నాను." అని జైశంకర్? అన్నారు. ఇటీవల కాలంలో ఇరు దేశాల సంబంధాల్లో సానుకూల మార్పులు కనిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే బ్రిక్స్ (సదస్సు కోసం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించడం వంటి పరిణామాలు జరిగాయి.

యువతకు చేరువ దిశగా ఆర్ఎస్ఎస్

విలక్షణమైన సంస్కృతి, సాంప్రదాయాలకు చిరునామాగా భారత్ ఎంతో ప్రత్యేకతను సంతరించుకుంది. కర్మభూమి గా,వేద భూమి గా విభిన్నమైన లక్షణాలను కలిగి ఉన్న అఖండ భారతం మనది. భారతదేశానికి స్వతంత్రం సాధించడానికి ఎందరో మహా పురుషులకు జన్మభూమిగా మారిన పరమ పవిత్రమైన నేల. అలాంటి మహా పురుషులలో డాక్టర్ కేశవ్ బలరాం హెడ్గేవర్ ఒకరు. ఈ మహనీయుడు అటు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొంటూనే స్వాతంత్ర్య సాధించిన అనంతరం భారతదేశాన్ని ఏ విధంగా రక్షించుకోవాలని వినూత్నమైన ఆలోచనలు చేసేవారు. భారతదేశం యొక్క సనాతన ధర్మం,సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవడంలో ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉండాలని ఒక మేధోపరమైన ఆలోచన నుండి జనించింది రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ యస్ యస్). 1925 సెప్టెంబర్ 27న ఆరుగురు సభ్యులతో నాగపూర్ లోని చిన్న మైదానంలో విజయదశమి రోజు సంఘాన్ని స్థాపించారు. దేశ చరిత్రలో భాగమైన ఈ సంస్థ మూలాలు మన తెలుగు నేలలో ఉన్నాయని చాలామందికి తెలియకపోవచ్చు. కేశవ్ బలరాం హెడ్గేవర్ జన్మస్థలం బోధన్ తాలూకలో కందకుర్తి అనే చిన్న గ్రామం. హెడ్గేవర్ వాళ్ళ కుటుంబం తొలినాళ్లలో ఇక్కడే ఉండేవారు. కాలక్రమేణ వీరి కుటుంబం మహారాష్ట్రలోని నాగపూర్ లో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు.

సాంప్రదాయ కుటుంబంలో జన్మించి చిన్నతనం నుండి భారతదేశం దాని యొక్క సనాతన ధర్మం ,హైందవ సాంప్రదాయాలు గురించి తెలుసుకున్నారు. ఉన్నత విద్య పూర్తయిన తర్వాత 35 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ వాళ్ల ఆకృత్యాలను విమర్శిస్తూ వచ్చారు. స్వామి వివేకానంద, అరబిందో లాంటి హిందూ సామాజిక ఆధ్యాత్మిక సంస్కర్తల భావజాలానికి ఆకర్షితులయ్యారు. 1921లో ఒక ఏడాది పాటు జైలు శిక్ష అనుభవించారు. హిందూ మహాసభలో సభ్యుడిగా చేరి చాలా కాలం పాటు అందులో కొనసాగారు. భారతీయులపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించడానికి స్వయంగా సేవ చేయగల ఆలోచనలు కలిగిన వాళ్లను ఏకం చేయడం కోసం ఆర్ఎస్ఎస్ ను బలోపేతం చేయడానికి శ్రీకారం చుట్టారు. దాదాపు 99ఏళ్ల క్రితం ఆర్ఎస్ఎస్ ఆవిర్భంలో మొదటగా భయ్యాజీ థానే, బాపురావ్ దేవారన్, బాలసాహేబ్ దేవారన్, వెంకటప్ప పాట్కీ,అప్పాజీ జోష్ అనే ఆరుగురు సభ్యులుగా ఉన్నారు. నాడు ఆరుగురు సభ్యులతో మొదలైన సంస్థ నేడు సుమారు 50 లక్షలకు పైగా స్వయంసేవకుతో వెలుగొందుతుంది.

భారతదేశ నైతిక ,సాంస్కృతిక , ఆధ్యాత్మిక ,సాంప్రదాయాలను సంరక్షించడమే ఈ సంస్థ ప్రధాన ఆశయం. ఇందులో భాగంగా హైందవాన్ని ఒక మతంగా కాకుండా ఒక జీవన విధానంగా ఈ సంస్థ భావిస్తుంది. భారతదేశ జాతిని, భారత దేశ ప్రజలను భరతమాతగా భావించి వారికి విశేషమైన సేవలు అందించడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (=ూ) ప్రభావం యువతపై సామాజిక, వ్యక్తిత్వ వికాస, సాంస్కృతిక, జాతీయ భావన, సేవా కార్యక్రమాలు వంటి అనేక కోణాల్లో కనిపిస్తుంది. అయితే ఈ ప్రభావాన్ని అర్థం చేసుకోవాలంటే =ూ స్వయంగా చెప్పే లక్ష్యాలతో పాటు, దాని కార్యకలా పాలపై ఉన్న ఇతర విశ్లేషణలను కూడా వేరు చేసి చూడాలి.

యువతపై ప్రధాన ప్రభావాలు

క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం,శిక్షణలో శారీరక వ్యాయా మాలు, ఆటలు, సమూహ కార్యక్రమాలు, సమయపాలన వంటి అంశాలకు ప్రాధాన్యం ఉంటుంది. =ూ ప్రకారం శారీరక శిక్షణ ద్వారా క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందించ డమే లక్ష్యం. నాయకత్వ లక్షణాల అభివృద్ధి శాఖల్లో యువతకు బాధ్యతలు అప్పగించడం, కార్యక్రమాలను నిర్వహించడం, సమూహాలను సమన్వయం చేయడం వంటి అనుభవాలు నాయకత్వ నైపుణ్యాలను పెంచగలవు. 2026లో =ూ నిర్వహించిన శిక్షణా కార్యక్రమాల్లో వేలాది మంది స్వయంసేవకులు పాల్గొన్నట్లు సంస్థ వెల్లడించింది. సామాజిక సేవ పట్ల ఆసక్తివిద్య, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో =ూ అనుబంధ కార్యకర్తలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2026 శిక్షణలో కూడా గ్రామాభివృద్ధి, కుటుంబ అవగాహన, పర్యావరణం, విపత్తు నిర్వహణ వంటి అంశాలు ఉన్నాయి.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహనభారతీయ సంస్కృతి, చరిత్ర, సంప్రదాయాలు, జాతీయ భావనలకు =ూ శాఖలు ప్రాధాన్యం ఇస్తాయి. 2026లో =ూ తన యువత కార్యక్రమాల్లో సంస్కృతి, సామాజిక విలువలపై ప్రత్యక్ష సంభాషణ అవసరమని పేర్కొంది.

యువతలో సంస్థాగత భాగస్వామ్యం పెరుగుతోంది. స్వయంగా వెల్లడించిన 2026 గణాంకాల ప్రకారం, జనవరి,జూలై 2026 మధ్య ఆర్ఎస్ఎస్ ద్వారా 1,23,287 మంది ఆసక్తి వ్యక్తం చేశారు. వారిలో 65% కంటే ఎక్కువ మంది 30 ఏళ్లలోపు, దాదాపు 85% మంది 40 ఏళ్లలోపు ఉన్నారని సంస్థ తెలిపింది. మరో ముఖ్యమైన కోణం ప్రభావం జాతీయత, హిందూ సాంస్కృతిక గుర్తింపు, సామాజిక ఐక్యత వంటి అంశాలపై యువత ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేయగలదు. అదే సమయంలో సిద్ధాంతం మరియు దాని సామాజిక రాజకీయ ప్రభావంపై భారతదేశంలో భిన్నమైన అభిప్రాయాలు కూడా ఉన్నాయి. కాబట్టి ప్రభావం అనేది అందరికీ ఒకే విధంగా ఉండదు. ఒక యువకుడికి అది క్రమశిక్షణ, సేవా భావనగా కనిపించవచ్చు; మరొకరికి అది సిద్ధాంతపరమైన ప్రభావంగా కనిపించ వచ్చు. మొత్తంగా యువతను ప్రధానంగా క్రమశిక్షణ శారీరక దృఢత్వం, సంస్థాగత నైపుణ్యం, సేవా కార్యక్రమాలు సాంస్కృతిక, జాతీయ భావన వైపు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. ప్రస్తుతం కూడా యువత =ూ కార్యకలాపాల్లో గణనీయమైన భాగంగా ఉన్నట్లు సంస్థ గణాంకాలు సూచిస్తున్నాయి. =ూ ప్రభావాన్ని యువతపై సానుకూల అంశాలు మరియు విమర్శలు రెండింటినీ విడిగా పరిశీలించడం ఉపయోగకరం. ఇవి ప్రతి యువకుడికి ఒకే విధంగా వర్తిస్తాయని చెప్పలేం; వ్యక్తిగత అనుభవంక్రమశిక్షణ శాఖలో సమయపాలన, సమూహ వ్యాయామాలు, నియమిత కార్యక్రమాలు యువతలో క్రమశిక్షణను పెంచవచ్చు. పరిశోధనలు కూడా శాఖలోని సమన్వయంతో చేసే శిక్షణను ఈ అంశంతో అనుసంధానించాయి. శారీరక దృఢత్వం ఆటలు, వ్యాయామం, యోగా, డ్రిల్ వంటి కార్యకలాపాలు శారీరక చురుకుదనాన్ని పెంచడానికి ఉపయోగపడవచ్చు. నాయకత్వ లక్షణాలు సమూహ కార్యకలాపాలను నిర్వహిం చడం, బాధ్యతలు తీసుకోవడం, ఇతరులతో కలిసి పనిచేయ డం ద్వారా నాయకత్వ అనుభవం లభించవచ్చు. సేవాభావం సామాజిక సేవ, విపత్తుల సమయంలో సహాయం, విద్యా సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా స్వచ్ఛంద సేవా భావన పెరగవచ్చు. =ూతో అనుబంధ కార్యక్రమాల్లో సేవకు ప్రాధాన్యం ఉందని పరిశోధనలు నమోదు చేశాయి. సామాజిక సంబంధాలు ఒకే ప్రాంతంలోని యువత క్రమం తప్పకుండా కలుసుకోవడం వల్ల స్నేహాలు, పరిచయాలు, సామాజిక నెట్‌వర్క్ ఏర్పడవచ్చు. ఆత్మవిశ్వాసం సమూహం ముందు మాట్లాడటం, కార్యక్రమాల్లో బాధ్యతలు నిర్వహిం చడం, శిక్షణలో పాల్గొనడం ద్వారా కొందరిలో ఆత్మవిశ్వాసం పెరగవచ్చు. జాతీయ చైతన్యం -- భారత చరిత్ర, సంస్కృతి, దేశభక్తి, సామాజిక బాధ్యత వంటి అంశాలకు =ూ కార్యక్రమాల్లో ప్రాధాన్యం ఉంటుంది. స్వయం సేవా దృక్పథం వ్యక్తిగత ప్రయోజనం కంటే సమాజానికి కొంత సమయం కేటాయించాలనే భావన కొందరు యువతలో అభివృద్ధి చెందవచ్చు. సంస్థాగత నైపుణ్యాలు సమావేశాలు, శిబిరాలు, సామాజిక కార్యక్రమాల నిర్వహణ ద్వారా ప్రణాళిక, సమన్వయం, బాధ్యతల పంపిణీ వంటి నైపుణ్యాలు అభివృద్ధి చెందవచ్చు. దీర్ఘకాలిక సామాజిక నెట్‌వర్క్, శిక్షణా శిబిరాలు, శాఖలు, అనుబంధ సంస్థల ద్వారా ఏర్పడే పరిచయాలు విద్య, ఉద్యోగం, సామాజిక కార్యక్రమాల్లో ఉపయోగపడే అవకాశం ఉంటుంది.

-వంశీకృష్ణ గౌడ్ బండి
రంగయ్యపల్లి, రేగొండ జయశంకర్ భూపాలపల్లి జిల్లా
8688063096

సినీ సందర్శకుల
మనసులు తెలిసిన ఆదుర్తి

అక్టోబర్ 1... ఆదుర్తి సుబ్బారావు వర్ధంతి

నాటి సినీ ప్రేక్షకులకు ఎలాంటి సినిమాలు కావాలో సంపూర్ణంగా అవగాహన కలిగిన నిర్మాత, దర్శకులు ఆదుర్తి సుబ్బారావు. నాడు చిత్రం పేరు చివరన మనసులు ఉంటే ఆదుర్తి సినిమానే అని వేరే చెప్పాల్సిన అవసరం ఉండేది కాదని భావించే వారు.ఆదుర్తి సుబ్బారావు తెలుగు సినిమా రంగానికి చేసిన సేవలు ఎన్నో. ఆయన చిత్ర పరిశ్రమకు అందించిన ఆణిముత్యాలు ఎందరో. ఆదుర్తి సుబ్బారావు (డిసెంబరు 16, 1912 – అక్టోబరు 1, 1975)తెలుగు సినిమా దర్శకుడు, రచయిత, నిర్మాతగా, సంపాదకునిగా చిరపరిచితులు.తెలుగు సినిమా రంగంలో లబ్ధ ప్రతిష్టులు అయిన రచయితలు – ముళ్ళపూడి వెంకటరమణ (దాగుడు మూతలు), ఎన్. ఆర్. నంది (కన్నె మనసులు), డా. కొర్రపాటి గంగాధర రావు (ఇద్దరు మిత్రులు), మోదుకూరి జాన్సన్ (మరో ప్రపంచం), సత్యానంద్ (మాయదారి మల్లిగాడు)లను పరిచయం చేసిన ఘనత ఆదుర్తి సుబ్బారావుదే. అలాగే కె. విశ్వనాథ్, వి. మధుసూదన రావు, టి. కృష్ణ (ఖైదీ బాబాయ్ ఫేం), పెండ్యాల నాగాంజనేయులు (బుల్లెమ్మ ఫేం), టి. మాధవరావు (తాళి బొట్టు ఫేం), వై. చంద్ర శేఖర రెడ్డి, ఎం. మల్లిఖర్జున రావు (గూఢాచారి 116 ఫేం), ఎం. నందన కుమార్ (ఇదేనా న్యాయం ఫేం) ఆయన శిష్యరికంలో దర్శకులుగా ఎదిగిన వారే కావడం విశేషం. 1912 సంవత్సరం డిసెంబరు 16న రాజమండ్రిలో తాసీల్దారు సత్తెన్న పంతులు ఇంట జన్మించిన ఆదుర్తి, సినిమాల మీద ఆసక్తితో తండ్రిని ఎదిరించి 1943 లో ముంబాయి లోని సెయింట్ జూనియర్ కాలేజ్ ఆఫ్ ఫొటోగ్రఫీలో చేరి ఫిల్మ్ లాబ్, ప్రోసెసింగ్, ప్రింటింగ్, ఎడిటింగ్ తదితర విభాగాలలో అనుభవం పొందారు. 'వనరాణి', 'మంగళ సూత్రం', 'ఒక రోజు రాజ', 'సర్కస్ రాజు' చిత్రాలకు మాటలు, పాటలు రాసారు. ఆనాడు సంచలనం రేపిన నాట్యాచార్యుడు ఉదయ శంకర్ నాట్యం ప్రధానాశంగా తాను తీస్తున్న 'కల్పన' చిత్రానికి సహాయ దర్శకుడిగా ఆదుర్తిని తీసుకున్నారు. ఆ చిత్ర నిర్మాణం కోసం ఆయన బొంబాయి నుండి మద్రాసుకు చేరారు. ఆ సమయంలోనే మచిలీపట్నానికి చెందిన కామేశ్వరీ బాలతో ఆయనకు వివాహం జరిగింది. అతని సోదరుడు ఆదుర్తి నరసింహమూర్తి ప్రచురించిన 'హారతి' పత్రికకు సంపాదకత్వం వహించారు. అది ఎక్కువకాలం నడవలేదు.

అనవసర ప్రయోగాలతో
విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టవద్దు

-బాహ్య మూల్యాంకన ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి
-బిహెచ్ఎస్ఎస్ డిమాండ్

ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సమ్మేటివ్ అసెస్ మెంట్ (ఎస్ఏ1, ఎస్ఏ2) పరీక్షల సమాధాన పత్రాలను ఇతర బడుల టీచర్లతో మండల కేంద్రాల్లో బాహ్య మూల్యాంకనం చేయించడంపై పునరాలోచించాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) కోరుతున్నది. ఇట్టి విషయంపై విద్యామంత్రి కూడా అయిన ముఖ్యమంత్రి గారికి, విద్యాశాఖ కార్యదర్శి గారికి లేఖలు పంపడం జరిగిందని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) ఒక ప్రకటనలో తెలిపింది. కొత్త విధానము ప్రవేశపెట్టే ముందు స్టేక్ హోల్డర్స్ తో ఎలాంటి సంప్రదింపులు చేయకుండా ఏకపక్షంగా అమలుచేస్తామనడం అర్థరహితమైన చర్య. విద్యా వేత్తలు, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు, బాలల హక్కుల సంఘాలతో సమగ్రంగా చర్చించిన అనంతరమే అమలు చేయాలి. బాహ్య మూల్యాంకనం అనేది ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేస్తున్న సిసిఇ పద్ధతికి పూర్తిగా వ్యతిరేకమైందిగా భావిస్తున్నామని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ అన్నారు. పరీక్షల్లో పారదర్శకత పేరుతో విద్యాశాఖ తీసుకొచ్చిన ఈ విధానం టీచర్ల నిజాయితీని శంకించేలా ఉందని, ఉన్నత పాఠశాలలో మొదటి పర్యవేక్షణాధికారిగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తమ విధులను నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని, పరీక్షలు నిర్వహించిన అనంతరం సమాధాన పత్రాల మూల్యాంకనం తదితర ప్రతి సంఘటన, అంశాలపై వారి పర్యవేక్షణ ఉంటుంది. అప్పటికి ఎక్కడైనా లోపాలు జరిగితే ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేసి సవరించవచ్చు.అందులో భాగంగా సబ్జెక్ట్ నిపుణులైన ఉపాధ్యాయులు, పర్యవేక్షణ అధికారులతో టీమ్స్ ఏర్పాటుచేసి ప్యానెల్ ఇన్స్పెక్షన్ చేయవచ్చు. విద్యార్థులకు భయంలేని అభ్యసన వాతావరణం కల్పించడమే సిసిఇ ముఖ్య ఉద్దేశ్యం. అలాంటప్పుడు ఈ బాహ్య మూల్యాంకన విధానం ఎవరి ప్రయోజనాల కోసం? అని వారు ప్రశ్నించారు. విద్యార్థికి పాఠాలు చెప్పేందుకు, హాజరు వేయడానికి, విద్యార్థుల ప్రగతిని గమనించేందుకు అర్హుడైన టీచర్.. పేపర్ దిద్దడానికి మాత్రం అర్హుడు కాదా? అని వారు ప్రశ్నించారు. తొమ్మిదో తరగతి వరకు నాన్ డిటెన్షన్ విధానం అమల్లో ఉన్నది. శిక్షణలు, ప్రాజెక్టులు, రిపోర్టులు పంపడంతో ఇప్పటికే ఉపాధ్యాయులకు బోధనా సమయం తగ్గిపోతుంది. ఉపాధ్యాయుల బోధనా సమయం అనేది వారికి అప్పగిస్తున్న అనేక బోధనేతర పనులవల్ల తగ్గిపోతుంది. అది విద్యార్థుల విద్యాభ్యాసం పై ప్రభావం చూపుతుంది. దీనివల్ల విద్యార్థులు టీచింగ్ పీరియడ్స్ నష్టపోతా ఉన్నారు. శాస్త్రీయంగా ఆలోచిస్తే సమ్మెటివ్(ఎస్ఏ 1, 2) సమాధానపత్రాలను బోధించిన ఉపాధ్యాయులే మూల్యాంకనం చేయడం వల్ల విద్యార్థులు ఏ విషయాలపట్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో, వెనకబడి ఉన్నారో అవగతమవుతుంది. తద్వారా ఉపాధ్యాయులు తమ బోధనావ్యూహాలను మార్పులు, చేర్పులు చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. రెమెడియల్ తరగతుల నిర్వహణకు దోహదమవుతుంది. గతంలో 7 వ తరగతికి కామన్ బోర్డు పరీక్షలు ఉండేవి. సమాధానపత్రలు జిల్లా కేంద్రంలో స్పాట్ వాల్యుయేషన్ సెంటర్లలో మూల్యాంకనం చేసేవారు. దానివల్ల పెద్దగా లాభం లేదని రద్దుచేశారు. మరి ఇప్పుడు కొత్తగా మండల కేంద్రంలో స్పాట్ వాల్యుయేషన్ పేరుతో నిధులు వృథాగా ఖర్చు చేయడం ఎంతవరకు సబబు. మరి మండల కామన్ బోర్డు ఏమన్నా ఏర్పాటు చేశారా? ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని విద్యాశాఖనూ చూస్తున్న ముఖ్యమంత్రే చెప్తుంటే డైరెక్టర్ గారు బాహ్యముల్యాంకనం పేరున దాదాపు 10 కోట్లకు పైగా నిధులు వృథా చేయడం ఎంతవరకు న్యాయం. కావున బాహ్య మూల్యాంకనం ఆలోచన మానుకోవాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) కోరుతున్నది.



-ఇంజమూరి రఘునందన్,
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
బాలల హక్కుల సంక్షేమ
సంఘం(బిహెచ్ఎస్ఎస్)

"రక్త దానం ఆరోగ్యానికి ప్రయోజనకరం"

అక్టోబర్ 1 జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం అన్ని దానాల కంటే ముఖ్యమైనది రక్తదానం. చావుతో కొట్టు మిట్టాడుతున్న మనిషిని బతికిస్తుంది రక్తం. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవంను ప్రతి సంవత్సరం అక్టోబరు 1 న జరుపు కుంటారు. 1975లో స్వరూప కృష్ణన్, డాక్టర్ జె.జి జోలీల చొరవతో ఈ ఈ కార్యక్రమం ప్రారంభమయింది. ఈ సందర్భంగా రక్తం అంటే ఏమిటి.. రక్తదానం ఎలా చేయాలి.. ఎవరు రక్తదానానికి అర్హులు.. రక్తాన్ని దానం చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలేమిటి అనే విషయాలను తెలుసుకుందాం.. రక్త దానం చేయాలంటే చాలామంది ముందుకు రారు. రక్తం తగ్గితే తమ ఆరోగ్యానికి ప్రమాదమని భయపడు తుంటారు. అయితే దీని పై ప్రతి ఒక్కరికి అవగాహన రావాలి. ఎంత రక్తం బయటికి పోతే అంత స్వచ్ఛమైన రక్తం మళ్లీ తయారవుతోంది.

దీంతో మనిషి మరింత ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. కారల్ ల్యాండ్ స్టీనర్ అనే వైద్య శాస్త్రవేత్త 1900 సంవత్సరంలో రక్తాన్ని తొలిసారిగా వర్గీకరించాడు. తన పరిశోధనల్లో నాలుగు రక్త వర్గాలను కనుగొన్నాడు. అవి --ూ, దీ, ాదీ,ా అనే వర్గాలుగా విభజించాడు. ఆ తర్వాత వీటిని మళ్లీ ప్రతి గ్రూపులోనూ నెగిటివ్, పాజిటివ్ గా వర్గీకరణ చేశారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు. శరీరంలో అత్యంత కీలకమైన ద్రవరూప కణజాలం రక్తమే. మొత్తం శరీర బరువులో ఎనిమిది శాతం బరువు రక్తానిదే. రక్తాన్ని పరిశీలించా లనుకుంటే పరీక్ష నాళికలో వేసిన కొంత సేపటికే అది మూడు పొరలుగా విడిపోతుంది. ఈ మూడింటిలో ఎక్కువ మందం ఉన్న పొర, ఎండుగడ్డి రంగులో, పారదర్శకంగా పైకి తేలుతూ కనిపిస్తుంది. దీనిని "ప్లాస్మా" అంటారు. దీని దిగువన, అతి తక్కువ మందంతో ఉండే తెల్లటి పొర తెల్లరక్త కణాలు. అట్టడుగున దరిదాపు ప్లాస్మా లేయర్ ఉన్నంత మందంగానూ ఎర్రటిపొర ఎర్రరక్త కణాలుగా గుర్తించవచ్చు. రక్తంలో మొత్తం 4000 విభాగాలున్నా అందులో ముఖ్యమైనవి నాలుగు మాత్రమే. ఇవి ఎముక మజ్జలో ఎప్పటికప్పుడు తయారవు తుంటాయి. అయితే దాతలు ఎవరైనా సరే రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడొచ్చు. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో, విపత్కర ఆరోగ్య పరిస్థితుల్లో బాధితుల శరీరంలో రక్తం తగినంతగా లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. ఇలా రక్తదానం చేయడం కేవలం సేవ మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని "గ్రహీత" అని, ఇచ్చే వ్యక్తిని "దాత" అని అంటారు. ా గ్రూప్ రక్తం కలిగిన వారిని "విశ్వదాత" అని,ాదీ. గ్రూపుల రక్తం కలిగినవారిని "విశ్వ గ్రహీత" అని అంటారు. రక్తం రంగు చూడడానికి అంతా ఒకేలా ఎర్రగా కన్పించినా కొంత మంది రక్తం కొన్ని గ్రూపుల వారికే ఉపయోగ పడుతుంది. ఎవరు ఎవరికి రక్తం దానం చేయ వచ్చంటే...ాదీ గ్రూప్ వారుాదీ గ్రూప్ కి,ూ గ్రూప్ వారు ,ాదీ గ్రూపుల వారికి కి, దీ గ్రూప్ వారు దీ, ాదీ గ్రూపుల వారికి కి,ా గ్రూప్ వారుూ,దీ,ాదీ,ా గ్రూప్‌ల వారందరికి దానం చేయొచ్చు. అదే విధంగా ఎవరు ఎవరి నుంచి రక్తం తీసుకోవచ్చంటేాదీ గ్రూప్ వారు అన్ని గ్రూపుల వారి నుంచి. దీ గ్రూప్ వారు దీ,ా గ్రూపుల వారి నుంచి,ూ గ్రూప్ వారుూ,ా గ్రూపుల వారి నుంచి,ా గ్రూప్ వారుా గ్రూప్ నుంచి మాత్రమే రక్తాన్ని తీసుకోవాలి. తగినంత ఆరోగ్యంగా ఉంటూ 16 నుంచి 60 సంవత్సరాల వయసు లోపల ఉన్నవారెవరైనా రక్తదాతలు కావొచ్చు.. 45 కేజీల కంటే అధిక శరీర బరువు కలిగిన వారు, రక్తపోటు, నాడీ రేటు, గుండె కొట్టుకునే స్థితి, సాధారణంగా ఉన్నవారు రక్తాన్ని దానం చేయవచ్చు. ఒక వ్యక్తి ప్రతి 3–4 నెలలకు ఒక్కసారి రక్తాన్ని దానం చేయొచ్చు. 18 ఏళ్లు నిండిన వారు జీవిత కాలంలో 168 సార్లు రక్తదానం చేయొచ్చు. ఈ లెక్కన ప్రతి ఒక్కరూ 672 మంది ప్రాణాలు కాపాడొచ్చు. రక్తాన్ని సేకరించిన తర్వాత 35 నుంచి 45 రోజుల పాటు నిల్వ చేస్తారు. ఈ రక్తాన్ని మూడు రూపాల్లో విభజిస్తారు. రెడ్ సెల్స్, ప్లాస్మా, ప్లేట్లెట్స్ అనే ఈ మూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు. రక్తం అవసరమైన వారికే కాదు. దానిని దానం చేసే దాతలకూ ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. రక్తదాతలకు సాటి మనుషుల ప్రాణాలు కాపాడే అవకాశం లభిస్తుంది. ఇది సాటిలేని సంతృప్తిని ఇస్తుంది. రక్తదానం చేసేవారిలో గుండెకు సంబంధించిన రోగాలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. తరచూ రక్తదానం చేయడం వల్ల శరీరంలో ఉత్పత్తయ్యే ఇనుము శాతం పూర్తి నియంత్రణలో ఉండడమే దీనికి కారణం. రక్తదానం క్యాన్సర్ బారిన పడే అవకాశాల్ని దాదాపుగా తగ్గిస్తుంది. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబంధించిన అనేక రకాలైన రక్త పరీక్షలను పూర్తిగా, ఉచితంగా చేసుకునే అవకాశం దొరుకుతుంది. దీనివల్ల రక్తదానం చేసేవారు తమకు తాము ఆరోగ్య వంతులుగా ఉండడానికి తగిన జాగ్రత్తలు తీసుకునే సదుపాయం ఉంది. రక్తదానం చేయడం వల్ల శరీరంలోని కేలరీలు ఖర్చు అవుతాయి. దీంతో బరువు పెరిగే ప్రమాదం నుంచి సులభంగా తప్పించుకోవచ్చు. కొవ్వు తగ్గుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉండి, శరీరం ఫిట్‌గా ఉంటుంది. ఎర్ర రక్తకణాల్లో చెడు, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి రక్తదానం చాలా ఉపయోగకరం. శరీరంలో ఇనుము స్థాయిని సమతుల్యం చేస్తుంది. రక్తంలో ఎక్కువగా ఐరన్ ఉంటే గుండెకు హాని చేస్తుంది. కార్డియో వాస్కులర్ వ్యాధులను నివారించేందుకు రక్తదానం ఉపకరిస్తుంది. మహిళల్లో వయస్సు పెరిగిన తర్వాత రుతుస్రావం పూర్తిగా నిలిచి పోయినప్పుడు (మెనోపాజ్ సమయంలో) వారి శరీరంలో నిల్వ ఉండే ఐరన్ స్థాయిని సమతుల్యం చేసుకోవ డానికి రక్తదానం చేయడం చాలా మేలు కలిగిస్తుంది. ఏటా మన దేశంలో 4 కోట్ల యూనిట్ల రక్తం అవసర మవుతుంటే, అందుబాటులో ఉన్నది కేవలం 40 లక్షల యూనిట్లు మాత్రమే. మానవ రక్తానికి ఎలాంటి ప్రత్యామ్నాయం లేదు. రక్తదానం చేయడమంటే ఓ ప్రాణాన్ని కాపాడడమే. ప్రతీ రెండు సెకన్లకు దేశంలో ఎక్కడోచోట ఒకరికి రక్తం అవసరమవుతుంది. ప్రతి రోజూ కనీసం 38,000 మంది రక్తదాతల అవసరం ఉంది. అత్యధికంగా కోరుకునే రక్తం "ఒ" గ్రూప్ దేశంలో ఏటా కొత్తగా 10 లక్షల మంది క్యాన్సర్ బాధితులుగా తేలుతున్నారు. కీమోథెరపీ చికిత్స సందర్భంగా తరచూ వారికి రక్తం అవసరం ఉంటుంది. రక్తదాన ప్రక్రియ పావుగంటలో పూర్తవుతుంది. మన శరీరంలో 10 యూనిట్ల రక్తం ఉంటే, సుమారుగా 1 యూనిట్ రక్తాన్ని దానం చేయవచ్చు. దాని వల్ల దాత శరీరానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఆరోగ్య వంతుడైన దాత ప్రతీ 56 రోజులకు ఒకసారి ఎర్ర రక్తకణాలను డొనేట్ చేయవచ్చు. ఆరోగ్యవంతుడైన దాత కనీసం 7 రోజుల విరామంతో సంవత్సరానికి 24 సార్లు ప్లేట్‌లెట్స్ దానం చేయవచ్చు. రక్తం కోసం ప్రతిరోజు ఎంతో మంది ఎదురు చూస్తున్నారు. తలసేమియా లాంటి డేంజర్ వ్యాధి గ్రస్తులకైతే ప్రతి 15 రోజుల కోసారి బ్లడ్ ఎక్కించక పోతే బతకడం కష్టం. కనుక ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి, సాటి మనుషులను బతికించుకుందాం.

-రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

అక్టోబర్ 2న జర్నలిస్టుల ఆందోళన కార్యక్రమం జయప్రదం చేయాలి

టియుడబ్ల్యుజె మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు

మేడ్చల్ వెలుతురు సెప్టెంబర్ 30:
జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 2న నిర్వహించే తలపెట్టిన ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు పిలుపునిచ్చారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం ఉదయం 10 గంటలకు కే బి హెచ్ బి కాలనీ మెయిన్ రోడ్ లోని గాంధీ విగ్రహం వద్ద శాంతియుత ఆందోళన నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజా పాలన మొదలై మూడేళ్లు గడుస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడం ఆందోళనకరమన్నారు. గడిచిన మూడేళ్ల కాలంలో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం చర్యలు తీసుకోకపోవడం అత్యంత విచారకరమని పేర్కొన్నారు. గతంలో ఉన్న హెల్త్ స్కీం లను పునరుద్ధరించాలని టీయూడబ్ల్యూజే మొదటి నుంచి విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. ఉద్యోగులతో సమానంగా ఆరోగ్య భద్రత కల్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రకటనకే పరిమితమైనయని తెలిపారు. జర్నలిస్టు కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం జర్నలిస్టులు ఆందోళన బాట పట్టక తప్పని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. అదేవిధంగా ఇల్లు, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆరోపించారు. వేతన బోర్డు, జర్నలిస్టుల రక్షణ చట్టాలను ఏర్పాటు చేయాలన్న తదితర డిమాండ్లతో ఈ ఆందోళన కార్యక్రమాన్ని చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. జిల్లా పరిధిలోని కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి నియోజకవర్గలకు చెందిన జర్నలిస్టులు ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఆరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగల పరమేష్

మంచాల వెలుతురు సెప్టెంబర్ 30:
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఆరుట్ల యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుడిగల పరమేష్ మాట్లాడుతూత్వరలో జరుగనున్న మహబూబ్ నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అర్హులైన ప్రతీ పట్టభద్రుడు తమ ఓటును నమోదు చేసుకో వాలని పట్టభద్రుల సమస్యలను పరిష్కరించే నాయకుడిని ఎన్నుకోవడంలో ప్రతి ఒక్కరి భాగ స్వామ్యం అవసరం అని అన్నారు ఓటరు నమోదు కోసం 2023 లో డిగ్రీ పూర్తి చేసిన వారు ఓ టరు ఐడి ఆధార్ కార్డు డిగ్రీ లేదా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ పాస్ పోర్ట్ సైజు ఫోటో మరియు ఫో న్ నంబర్ తో ఎమ్మార్వో ఆఫీసులో ఫారం 18 ద్వారా నమోదు చేసుకోవాలని అన్నారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసేవారు. **ceotelangana.nic.in** వెబ్ సైట్ ద్వారా నవంబర్ 06వ తేదీ వ రకు చేసుకోవచ్చని తెలిపారు.

రక్తదానం చేయండి.. ప్రాణాలను కాపాడండి!

కూకట్ పల్లి రాందేవ్‌రావ్ హాస్పిటల్ లో నేడు రక్తదాన శిబిరం...

కూకట్ పల్లి సెప్టెంబర్ 30 వెలుతురు :
జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు కూకట్‌పల్లిలోని రామ్‌దేవ్‌రావు హాస్పిటల్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వీకేఆర్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు హాస్పిటల్ 4వ అంతస్తులోని వీకేఆర్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్‌లో ఈ శిబిరం కొనసాగనుంది. రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. సమాజ సేవలో భాగంగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన కార్యక్రమంలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. రక్తదానం చేయాలనుకునే వారు ముందుగా భోజనం చేసి, తగినంత నీటిని తీసుకోవాలని సూచించారు. తమ ఆరోగ్య పరిస్థితి, ప్రస్తుతం వినియోగిస్తున్న మందుల వివరాలను వైద్య బృందానికి తెలియజేయాలని తెలిపారు. దాతల ఆరోగ్య పరిస్థితి, రక్తదానానికి ఉన్న అర్హతలను వైద్య బృందం పరిశీలించిన అనంతరం మాత్రమే రక్తదానం చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అనారోగ్యంతో ఉన్న వారు రక్తదానం చేయకుండా ఉండాలని, రక్తదానం అనంతరం కొంత సమయం విశ్రాంతి తీసుకోవడంతో పాటు తగినంత ద్రవ పదార్థాలను తీసుకోవాలని వైద్యులు సూచించారు. రక్తదానం చేయండి.. ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం చేయండి" అని నిర్వాహకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

వృద్ధాప్య, ఒంటరి, వితంతు మహిళలకు ఆసరాగా కూకట్‌పల్లి వినాయక భక్త బృందం..

కూకట్ పల్లి సెప్టెంబర్ 30 వెలుతురు:
గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు సామాజిక సేవకు ప్రాధాన్యతనిస్తూ కూకట్‌పల్లి వినాయక భక్త బృందం సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగా వృద్ధాప్యంలో ఉన్న, ఒంటరిగా జీవిస్తున్న, వితంతు మహిళలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిటీ చైర్మన్ నాయిని సూర్యప్రకాష్ రావు ఆధ్వర్యంలో 2026 గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది ఉత్సవాల సందర్భంగా చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ ఏడాది కూడా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలకు సహాయం అందించేందుకు కమిటీ సభ్యులు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా అర్హులైన 200 మంది మహిళలకు ప్రతి మూడు నెలలకు రూ.1,000 చొప్పున, ఏడాదికి నాలుగు విడతలుగా పెన్షన్ అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సమాజంలోని అవసరమైన వర్గాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. కమిటీ చైర్మన్ నాయిని సూర్యప్రకాష్ రావు మాట్లాడుతూ.. వృద్ధాప్యంలో ఉన్నవారు, ఒంటరిగా జీవిస్తున్న మహిళలు, వితంతువులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో పెన్షన్ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి మూడు నెలలకు రూ.1,000 చొప్పున అందించడం ద్వారా వారికి కొంతమేర ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. గణేష్ ఉత్సవాలు కేవలం భక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా సేవా భావాన్ని పెంపొందించే వేదికగా నిలవాలన్నదే తమ లక్ష్యమని ఆయన అన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి వినాయక భక్త బృందం కమిటీ సభ్యులు హర్షణ పల్లి సూర్యారావు, చౌదరి సూర్యారావు, జి. పాపారావు, వెంకటస్వామి, నిర్వాహకులు రవి, దేవయ్యతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరిట రోడ్ల ధ్వంసం

- పైప్‌లైన్ తవ్వేసి.. మరమ్మతులు మరిచే..
- శంకర్పల్లి సింగపూర్ వార్డులో అధ్వాన్నంగా మారిన సిమెంట్ రోడ్డు
- వాటర్ కనెక్షన్ కోసం తవ్వి వదిలేసిన అధికారులు, కాంట్రాక్టర్
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు, స్థానికులు

శంకర్పల్లి, వెలుతురు సెప్టెంబర్ 30 :
అభివృద్ధి పనుల పేరిట అధికారులు, కాంట్రాక్టర్లు వేసిన రోడ్లను ధ్వంసం చేస్తూ, వాటిని తిరిగి బాగు చేయడం పూర్తిగా విస్మరిస్తున్నారు. శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగపూర్ వార్డులో ఓవర్ హెడ్ ట్యాంకు నీటి కనెక్షన్ కోసమని కొన్ని నెలల క్రితం సిమెంట్ రోడ్డును మధ్యలోకి తవ్వారు. పైప్‌లైన్ వేసే పనైతే పూర్తయింది కానీ, తవ్విన రోడ్డును యథావిధిగా పునరుద్ధరించడం మాత్రం మర్చిపోయారు.
రోడ్డు మధ్యలో గుంతలు తీసి, కేవలం మట్టి, కంకరతో నామ మాత్రంగా పూడ్చి వదిలేశారు. దీంతో ఆ ప్రాంతమంతా గుంతలమయంగా మారి, రాళ్లు పైకి తేలి ప్రమాదకరంగా తయారైంది.

ప్రజల ఆగ్రహం -- నిత్యం ఇబ్బందులు
"అభివృద్ధి పేరిట ఉన్న రోడ్లను ధ్వంసం చేయడం ఏంటి?" అని స్థానిక ప్రజలు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు. కాలనీ గుండా వెళ్లే టూవీలర్లు, ఇతర వాహనాలు ఈ కంకర రాళ్లపై జారిపడి నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఈ దారి గుండా వెళ్లాలంటే స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పైపులు వేయడానికి రోడ్డు తవ్వినప్పుడు, పని పూర్తయిన వెంటనే దానికి సిమెంట్ ప్యాచ్ వర్క్ చేసి బాగు చేయాల్సిన బాధ్యత అధికారులపై లేదా సంబంధిత కాంట్రాక్టర్‌పై ఉంది. కానీ ఇక్కడ ఆ నియమాలను పూర్తిగా గాలికొదిలేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి, తవ్విన రోడ్డుకు వెంటనే శాశ్వత మరమ్మతులు చేపట్టి, తమ ఇబ్బందులను తొలగించాలని స్థానికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

మంచాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సర్వసభ సమావేశం

- సహకార సంఘంలో రైతులు తీసుకున్న దీర్ఘకాలిక రుణాలు చెల్లించి కొత్త రుణాలు పొందాలి
- వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి

మంచాల వెలుతురు సెప్టెంబర్ 30:
మంచాల మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ వెదిరె హ న్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు సందర్భంగా సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు గతంలో తీసుకున్న దీర్ఘకాలిక రుణాలు వెం టనే చెల్లించి కొత్త రుణాలు తీసుకోవాలి సరైన సమయంలో రుణాలు చెల్లించాలి అని అన్నారు స్వయం ఉపాధి ద్వారా తీసుకున్న బకాయి రుణాలు వన్ టైం సెటిల్మెంట్ చేసుకుని రుణాలు చెల్లించాలి అన్నారు నోముల గ్రామంలో ఉన్న సహకార సంఘం భవనంలో భూసార పరీక్ష కేం ద్రాన్ని ఏర్పాటు చేస్తాం ఆరుట్ల

గ్రామంలోని సహకార సంఘం స్థలంలో నిర్మించిన కూరగాయల మార్కెట్ పూర్తయినందున రైతులకు సీరియల్ ప్రకారం దుకాణాలు కేటాయిస్తాం రైతులకుఎ లాంటి ఇబ్బందులు కలగకుండా అన్నిసౌకర్యాలు కల్పిస్తాం అని అన్నా రు రైతులు సహకార సంఘం ద్వారా తీసుకున్న రుణాలు సరైన సమయంలో చెల్లించి కొత్త రుణాలు పొందాలి సహ కార సంఘం బలోపేతం కోసం ప్రతి ఒక్కరైతు సహకరించాలి అనిఅన్నారు ఈకార్యక్రమంలో సహకార సంఘం పాలకవర్గం సభ్యులు యాదయ్య అరుణమ్మ వింజమూరు రామచంద్రారెడ్డి జెనిగే వెంకటేష్ యాదవ్ పంది రమేష్ పి మణెమ్మ సహకార సంఘం ముఖ్యకార్య నిర్వహణ అధికారి అచ్చన రమేష్ కార్యదర్శి ఎం శ్రీనివాస్ క్యాషియర్ కొంద్రు సంతోష్ క్లర్కు రావుల లిం గం సెల్స్ మెన్ పి శ్రీకాంత్ అటెండర్ కే బుగ్గ రాములు వి సద్గుణ రైతులు తదితరులు పాల్గొ న్నారు

షేక్ లియకత్ అలీకి ఘన సన్మానం

రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 30:
రంగారెడ్డి జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో క్లీనర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ షేక్ లియకత్ అలీ 33 సంవత్సరాల సుదీర్ఘ సేవలను పూర్తి చేసుకొని బుధవారం, 30-09-2026న పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించి, శ్రీ షేక్ లియకత్ అలీని కార్యాలయ అధికారి మరియు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా సిబ్బంది అభినందించారు. దీర్ఘకాలం పాటు కార్యాలయంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, తన సేవలతో సహచరుల మన్ననలు పొందిన శ్రీ షేక్ లియకత్ అలీకి అధికారులు, సిబ్బంది పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి బాలేశ్వరి, ఏవీఎస్ ప్రసాద్, టైపిస్టు అనిత, ఆఫీస్ సబార్డినేట్ ఫకీర్ చంద్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ నైపుణ్య పోటీల్లో భారత సత్తా.. మెహరున్నిస్సాకు సిల్వర్ మెడల్..

ఘనంగా బాలానగర్‌లో మెహరున్నిస్సాకు సన్మానం

కూకట్ పల్లి సెప్టెంబర్ 30 వెలుతురు:
వరల్డ్‌స్కిల్స్ షాంఘై--2026లో భారత్ తరఫున పాల్గొని సిల్వర్ మెడల్ సాధించిన బాలానగర్‌కు చెందిన మెహరున్నిస్సా బేగంను బాలానగర్ ప్రాంత నాయకులు, మేధావులు ఘనంగా సన్మానించారు. బాలానగర్ నివాసి మహమ్మద్ జావిద్ కుమార్తె అయిన మెహరున్నిస్సా అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుకుని దేశానికి, తెలంగాణకు, బాలానగర్ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారని సన్మానించిన నాయకులు కొనియాడారు. సెప్టెంబర్ 22 నుంచి 27 వరకు షాంఘైలో జరిగిన 48వ వరల్డ్‌స్కిల్స్ పోటీల్లో సుమారు 1,400 మంది యువ నైపుణ్య పోటీదారులు దాదాపు 70 దేశాలు, ప్రాంతాల నుంచి 64 నైపుణ్య విభాగాల్లో పోటీపడ్డారు. ఇందులో లాజిస్టిక్స్ డ ఫ్రైట్ ఫార్వార్డింగ్ విభాగంలో మెహరున్నిస్సా భారత్‌కు ప్రాతినిధ్యం వహించి సిల్వర్ మెడల్ సాధించారు. అంతర్జాతీయ సరుకు రవాణా, ఎయిర్--సీ కార్గో, ఫ్రైట్ ఫార్వర్డింగ్, దిగుమతి--ఎగుమతి డాక్యుమెంటేషన్, కస్టమ్స్ విధానాలు, రూట్ ప్లానింగ్, ఫ్రైట్ వ్యయాల లెక్కింపు, ఇన్కోటెర్మ్స్, కస్టమర్ హ్యాండ్లింగ్, మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్ట్, ప్రాక్టికల్ ప్రాబ్లమ్ సాల్వింగ్ వంటి అంశాల్లో ఆమె తన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మెహరున్నిస్సా సాధించిన విజయం యువతకు, ముఖ్యంగా బాలికలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. పట్టుదల, కృషి, ప్రతిభ ఉంటే పేదరికం విజయానికి అడ్డంకి కాదని ఆమె నిరూపించారని పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికపై దేశానికి పేరు తీసుకువచ్చిన మెహరున్నిస్సా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే, పరిమిత ఆర్థిక పరిస్థితుల్లోనూ పిల్లలను ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేసిన మెహరున్నిస్సా తండ్రి మహమ్మద్ జావిద్‌ను అభినందించారు. కుటుంబ పరిస్థితులను అధిగమించి పిల్లలను ఉన్నత స్థాయికి తీసుకువచ్చిన తల్లిదండ్రుల కృషి అభినందనీయమని అన్నారు. మెహరున్నిస్సా బేగంను సీనియర్ అడ్వకేట్ ఎల్.ఎస్. రావు, సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, ఏఐఎంఐఎం నాయకులు మహంకాళి శంకర్, కాంగ్రెస్ బాలానగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు మధు గౌడ్, సమంత్ గౌడ్, అక్రం, గోవర్ధన్ రెడ్డి, దివాకర్ తదితరులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్ఐఆర్‌లో భాగంగా ఇంటింటికి వెళ్లి ధృవపత్రాలను స్వీకరించి వెంటనే ఆన్‌లైన్ అప్ లోడింగ్ చేయాలి

- అందులో ఏలాంటి తప్పులు జరుగకుండా పటిష్టంగా, వేగవంతంగా నిర్వహించాలి
- తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా వెలుతురు సెప్టెంబర్ 30:
బుధవారం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ధృవపత్రాల ఆప్ లోడింగ్ ప్రక్రియలో భాగంగా కూకట్ పల్లి మండలంలోని ప్రగతి నగర్ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న **SIR** ప్రక్రియను జిల్లా కలెక్టర్ మను చౌదరి తో కలిసి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటును నిర్దారించే ప్రక్రియ, ఎన్నికల సంఘం నిర్దారించిన దృవీకరిణ పత్రాల సమర్పణ, క్షేత్రస్థాయి సహాయం, రికార్డుల పరిశీలన మరియు ధృవీకరణ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. బిఎల్‌ఓలు తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి ధృవీకరణలు స్వీకరించాలని, వారితో పాటు సూపర్ వైజర్ కూడా వెళ్లి పరిశీలించాలని సూచించారు. ధృవీకరణ పత్రాలను వెంటనే ఆప్ లోడ్ చేయాలని బిఎల్‌ఒలను ఆదేశించారు. బిఎల్‌ఓలు ఏవిధంగా ఆన్ లైన్ అప్లోడ్ చేస్తున్నారనే ప్రక్రియను సిఈఓ స్వయంగా పరిశీలి ంచారు. ఏయే ధృవీకరణలు ఎక్కువగా ఇస్తున్నారని బిఎల్‌ఒలను అడుగగా ఎస్ఎస్సి మెమో, పాస్ పోర్టు ఎక్కువగా ఇస్తున్నారని బిఎల్‌ఓ సమాధానమిచ్చారు. జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిబంధనల మేరకు పకడ్బందీగా, పారదర్శకంగా వేగవంతంగా నిర్వహి ంచాలని సంబంధిత ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలను, సూపర్వైసర్లను, బిఎల్‌ఒలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశించారు. అర్హత కలిగిన ఓటర్ల వివరాలు క్రమపద్ధతిలో నమోదు అయ్యేలా, సంబంధిత పత్రాల పరిశీలన లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు తగినంత సిబ్బందిని నియమించి, రోజువారీ లక్ష్యాలు, ప్రామాణిక విధానాలు, సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పనులను కొనసాగించాలని సూచించారు. హియరింగ్ నిర్వహణ, దరఖాస్తుల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం తదితర అంశాలను సమీక్షించి, ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జోనల్ కమీషనర్ మయాంక్ సింగ్, కూకట్ పల్లి తహసీల్దార్ అశోక్, డిప్యూటి కమీషనర్, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, సూపర్ వైజర్లు , బిఎల్‌ఒలు తదితరులు పాల్గొన్నారు.

వాతావరణానికి అనుగుణంగా పంటలు ఎంపిక చేసుకోవాలి

- వ్యవసాయంలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడం ద్వారా నీటి వనరులను ఆదా చేయడంతో పాటు భూసారాన్ని కాపాడవచ్చు
- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎమ్. కోదండ రెడ్డి

మేడ్చల్ జిల్లా వెలుతురు సెప్టెంబర్ 30:
వాతావరణానికి అనుగుణంగా పంటలు ఎంపిక చేసుకొని, వ్యవసాయంలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడం ద్వారా నీటి వనరులను ఆదా చేయడంతో పాటు భూసారాన్ని కాపాడవచ్చని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎమ్. కోదండ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కిసాన్ మేళా కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ మెంబర్ భవానీ రెడ్డి లతో కలసి హాజరై జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం దృష్ట్యారైతులు పంట మార్పిడి చేసుకోవాలని తెలిపారు. అందులో భాగంగా ఉద్యాన పంటలు సాగు చేసుకోవాలన్నారు. ఉద్యాన పంపటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు ఇస్తున్నాయని కూడా ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రకృతి వ్యవసాయం, జీవ ఎరువులు, జీవ పురుగుమందులు, వివిధ ప్రభుత్వ వ్యవసాయ పథకాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. జిల్లా లో అందిస్తున్న వివిధ రకాల సబ్సిడీ పథకాల గురించి రైతులకి తెలియజేశారు. జిల్లా స్థాయి కిసాన్ మేళా ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికత, వ్యవసాయ ఉత్పత్తులు ప్రభుత్వ కార్యక్రమాలపై ఉపయోగకరమైన సమాచారం అందించబడింది. మిల్లెట్, పండ్లు, కూరగాయలు వైపు మొగ్గుచూపాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాల లో గ్రీన్ ఎరువు విత్తనం, ఫెర్టిలైజర్ బుకింగ్ అప్లికేషన్, రైతు భరోసా, రైతు భీమా, సాయిల్ హెల్త్ కార్డ్ఉతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిని వ్యవసాయ స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఆర్టిఏ కమిటీ సభ్యులు జైపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ లు జాము రవి, శ్రీదేవి, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్న డిసిసిబి చైర్మన్ కుంభ శ్రీనివాస్ రెడ్డి

మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 30:
మునుగోడు మండలంలోని పలివెల గ్రామానికి చెందిన గోసుకొండ ముత్తయ్య గత ఆరు నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందారు విషయం తెలుసుకున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసీసీ బి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు తన వంతు సహాయంగా 10.000 రూపాయలు ఆర్థిక సహాయం పంపించి మానవత్వం చాటుకున్నారు అట్టి డబ్బులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆనగంటి కృష్ణ గోసుకొండ ముత్తయ్య పార్ధివ దేహాని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను మనోధైర్యం కల్పించారు కుంభం శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞత తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకుపల్లి వెంకటయ్య మాజీ సర్పంచి చెరుకు పద్మ జనార్ధన్ ఉప సర్పంచ్ చెరుకు సునీత సైదులు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోసుకొండ కృష్ణయ్య వార్డు మెంబర్లు బత్తుల ప్రవీణ్ గోసుకొండ మల్లేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోసుకొండ శంకర్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బాసరాజు యాదగిరి మాజీ ఉపసర్పంచి జాల వెంకన్న కొండూరు మల్లికార్జున్ బాసరాజు యాదయ్య బాసరాజు సత్తయ్య గోసుకొండ వెంకులు వరికుప్పల బోడయ్య గోసుకొండ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

రైలు ప్రమాదంలో గొర్లలను కోల్పోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగ శ్రీను డిమాండ్.

మోత్కూర్, సెప్టెంబర్ 30,వెలుతురు న్యూస్

బీబీనగర్ మండల పరిధిలో రైలు ప్రమాదంలో సుమారు 500 గొర్రెలను కోల్పోయి జీవనోపాధి కోల్పోయిన గొర్రెల కాపరి బాలమోని కిష్టయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగ శ్రీను డిమాండ్ చేశారు. బుధవారం మోత్కూరులో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రైలు ప్రమాదంలో మృతి చెందిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. పోచంపల్లి మండలం జూలూరు గ్రామానికి చెందిన బాలమోని కిష్టయ్య గొర్రెల మేత కోసం బీబీనగర్ ప్రాంతానికి వలస వెళ్లారని తెలిపారు. మంగళవారం రాత్రి గొర్రెల మందను కుక్కలు బెదిరించడంతో అవి బెదిరి రైలు పట్టాల పైకి వెళ్లగా అదే సమయానికి దక్షిణ ఎక్స్ ప్రెస్ రైలు రావడంతో సుమారు 500 గొర్రెలు మృతి చెందాయని పేర్కొన్నారు. గొర్రెలే జీవనాధారంగా ఉన్న కిష్టయ్యకు మొత్తం పశుసంపదను కోల్పోవడంతో సుమారు రూ.50 లక్షల మేర నష్టం వాటిల్లిందని, దీంతో ఆయన కుటుంబం జీవనోపాధిని కోల్పోయిందని తెలిపారు. ప్రమాదాలు, ప్రకృతి విపత్తుల సమయంలో గొర్రెలు, గొర్రెల కాపరులు నష్టపోయినప్పుడు ప్రజాప్రతినిధులు తాత్కాలికంగా అందించే ఉపశమన చర్యలకే పరిమితం కాకుండా వృత్తిదారుల సంక్షేమానికి చట్టసభల్లో సమగ్రంగా చర్చించి ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని శ్రీను డిమాండ్ చేశారు. రైలు ప్రమాదంలో గొర్రెలను కోల్పోయిన బాలమోని కిష్టయ్య కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించడంతో పాటు అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

అప్పుల బాధతో అమ్మమ్మను హత్య చేసిన మనవడు

చౌటుప్పల్: అప్పుల బాధతో.. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఓ యువకుడు డబ్బు కోసం వరుసకు అమ్మమ్మ అయిన వృద్ధురాలిని హత్య చేసి, ఆమె ఒంటిపై ఉన్న బంగారు, వెండి ఆభరణాలను అపహరించిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట్‌లో చోటుచేసుకుంది. చౌటుప్పల్ పోలీసులు సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టి బుధవారం నిందితుడిని అరెస్టు చేశారు. తూప్రాన్‌పేట్ గ్రామానికి చెందిన మంటిపల్లి యాదమ్మ (70) ఈ నెల 27న తన ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. మృతురాలి మేనల్లుడు మంటిపల్లి దర్శన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చౌటుప్పల్ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నిర్వహించిన శవపరీక్షలో మృతదేహంపై గాయాలు ఉన్నట్లు గుర్తించారు. శవపరీక్ష ప్రాథమిక వివరాల ఆధారంగా ఆమె హత్యకు గురైనట్లు పోలీసులు అనుమానించారు. దీంతో పోలీసులు సాంకేతిక ఆధారాలు, ఫోన్ సంభాషణల వివరాలు, ఇతర ఆధారాలను వివిధ కోణాల్లో పరిశీలించారు. ఈ క్రమంలో మృతురాలి బంధువు మంటిపల్లి రాజు (31)పై అనుమానం వచ్చింది. బుధవారం ఉదయం అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా.. అప్పులు, నెలవారీ వాయిదాలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానని, డబ్బు కోసం యాదమ్మను హత్య చేసి ఆమె వద్ద ఉన్న బంగారు, వెండి ఆభరణాలను తీసుకెళ్లినట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.

నిందితుడి వద్ద నుంచి మూడు తులాల పొడవాటి బంగారు గొలుసు, ఒకటిన్నర తులాల బంగారు గొలుసు, ఐదు గ్రాముల బంగారు చెవి దుద్దులు, నాలుగు గ్రాముల రెండు బంగారు మాటీలు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు 90 తులాల వెండి కాలి కడియాలు, 40 తులాల వెండి సలాం కడియాలు, 29 తులాల వెండి కాలి గొలుసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఉపయోగించిన వివో కంపెనీ ఆకాశ నీలం రంగు సెల్‌ఫోన్, నలుపు-నీలం రంగు ప్యాషన్ ప్లస్ ద్విచక్ర వాహనం (నంబరు టీజీ 30 బీ 4845)ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు మంటిపల్లి రాజును అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు జైలుకు తరలించారు. ఈ కేసును చౌటుప్పల్ డీఎస్పీ పి. మధుసూదన్ ఆధ్వర్యంలో సీఐ జి. మన్మథకుమార్, ఎస్ఐలు పి. రవీందర్, సతీష్, సిబ్బంది నర్సిరెడ్డి, సందీప్, భారద్వాజ్, ప్రవీణ్ దర్యాప్తు చేసి ఛేదించారు.

చౌటుప్పల ముున్సిపాలిటీ వలిగొండ క్రాస్ రోడ్ వద్ద ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం

చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 30:
తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ.అనుముల రేవంత్ రెడ్డి ఇటీవల శ్రీరాముడు పరమశివుడి గురించి చేసిన వ్యాఖ్యలకు నిరసిస్తూ బిజెపి నాయకులు కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ శ్రీరాముడిని ధనికులకు, శివుడిని పేదలకు, ప్రతీకగా పేర్కొంటూ చేసిన వాక్యాలు హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు ఈ వ్యాఖ్యలపై బిజెపి నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు
అలాగే భారత ప్రధానమంత్రి శ్రీ. నరేంద్ర మోడీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై కూడా నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రజల విశ్వాసాలను దేశ ప్రధానిని గౌరవించే విధంగా ప్రజాప్రతినిధులు బాధ్యతయుతమైన భాషను ఉపయోగించాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హిందూ దేవతలను రాజకీయాలకు ఉపయోగించకుండా అన్ని మతాల దేవతలను సమానంగా గౌరవించాలని డిమాండ్ చేశారు. శ్రీరాముడు శివుడు

కోట్లాదిమంది హిందువుల ఆరాధ్య దైవాలని వారి గురించి విభజనకు దారి తీసే విధంగా వాక్యాలు చేయడం సరికాదని అన్నారు. హిందూ దేవతలను అవమానించే వ్యాఖ్యలు సహించం - రాముడైనా శివుడైనా మా ఆరాధ్య దైవాలే ఈ నేపథ్యంలో వలిగొండ క్రాస్ రోడ్ దగ్గర బిజెపి నాయకులు, కార్యకర్తలు గుమ్మడికాయకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతిరూపాన్ని ఏర్పాటు చేసి పగలగొట్టడం జరిగింది అదేవిధంగా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల భిక్షం గౌడ్ మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య యాదవ్ రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ సీనియర్ నాయకులు రమణగోని శంకరయ్య ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చినుకుని మల్లేశం కౌన్సిలర్లు బుద్ద సురేష్ పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య సర్పంచులు తంగళ్ళ వెంకటేశం నందగిరి వెంకటేశం గౌడ్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి బత్తుల జంగయ్య గౌడ్ కాయతి రమేష్ గౌడ్ దిండు భాస్కర్ కట్ట కృష్ణ ఉడుగు వెంకటేశం గౌడ్ బాతరాజు ధనుంజయ ఆనగంటి విష్ణుకాంత్ అమృతం దశరథ బడుగు కృష్ణ యాస అశోక్ రెడ్డి పబ్బతి శేఖర్ లగ్గొని పాండు కానుగు కొండల్ తేలుకుంట్ల శ్రీధర్ బూత్ అధ్యక్షులు కార్యదర్శులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 30:
చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలో "స్వచ్ఛత హీ సేవా" కార్యక్రమంలో భాగంగా చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన పారిశుధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షల నిర్వహణ శిబిరం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య భద్రతతో పాటు ఆర్థిక భద్రత కల్పించేందుకు ఉద్దేశించిన పీఎంజేజేవై (రావీజీజీడ్) మరియు పీఎంఎస్‌బీవై (రామీద్) వంటి ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం పట్టణ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న స్వచ్ఛ ఆటో డ్రైవర్లను, స్వచ్ఛ ఆటో సారథులను, వేస్ట్ పిక్కర్లను మరియు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లను రాజు కిట్లు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పావని మాట్లాడుతూ.. "మన పట్టణాన్ని స్వచ్ఛంగా, ఆరోగ్యకరంగా ఉంచడంలో నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికులు, వేస్ట్ పిక్కర్లు, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు మరియు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ల పాత్ర అత్యంత విలువైంది. మీరు అందిస్తున్న సేవలు సమాజానికి ఎంతో

ఆదర్శనీయం. విధి నిర్వహణలో మీ ఆరోగ్య భద్రత మాకు అత్యంత ప్రాధాన్యం. అందుకే ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా PPE safety కిట్లను ధరించి సురక్షితంగా పనిచేయాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆరోగ్య పరీక్షలు మరియు బీమా సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరుతున్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్, కౌన్సిలర్ హను మహమ్మద్, నాయకులు బత్తుల దాసు, దేప రాజు మరియు డాక్టర్ జయంత్ కుమార్, డాక్టర్ సౌజన్య, జనూ కృష్ణ కుమార్, ఎజు సాయి రెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, =ూ అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, కార్యాలయ సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బిజెపి మెరుపు ధర్నా,ఉద్రిక్తత

- బిజెపి పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆందోళన
- గుట్ట మున్సిపాలిటీలో అవకతవకలు అవినీతి జరుగుతుందంటూ బిజెపి ఆరోపణ, మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయింపు
- పోలీసుల రంగ ప్రవేశం.. ఆందోళనకారులను అదుపులోకి తీసుకొని తరలింపు

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 30 (వెలుతురు)
యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున అవకతవకలు, అవినీతి జరుగుతుందని ఆరోపిస్తూ యాదగిరిగుట్ట పట్టణ బిజెపి అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆధ్వర్యంలో బిజెపి కి చెందిన ఇద్దరు కౌన్సిలర్లతో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలతో బుధవారం యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయం ముందు మెరుపు ధర్నాకు దిగారు. దీంతో అక్కడ ఒకింత ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున అవకతవకలు, అవినీతి జరుగుతుందని ఆరోపించారు. శానిటేషన్ విషయంలో అవినీతి పెద్ద ఎత్తున జరుగుతుందని అన్నారు. కుక్కలు ,కోతుల నియంత్రణ కోసం వాటిని పట్టుకున్నట్లు ఫోటోలు లెక్కలు చూపిస్తారు కానీ వాస్తవంగా వాటి నియంత్రణ సరిగ్గా జరగడంలేదని ఆరోపించారు. తక్కువ ఖర్చు చేసి దొడ్డిదారిన

ఎక్కువ బిల్లులు పెట్టుకొని స్వాహా చేస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. ఇందుకుగాను చైర్మన్ కు మున్సిపల్ కమిషనర్ దొడ్డి దారిన సహకరిస్తున్నారని విమర్శించారు. పట్టణంలో ఇంటి నెంబర్లు, టెండర్ల నిర్వహణ ఇతర పనుల నిర్వహణలో పూర్తిగా అవినీతి జరుగుతుందని ఆరోపించారు. దీనిపై వెంటనే పెద్ద ఎత్తున విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. గణతంత్ర దినోత్సవం నిర్వహణ వినాయక నవరాత్రుల నిర్వహణకు జరిగిన ఖర్చు ఒకటైతే ఎక్కువ మొత్తంలో బిల్లులు పెట్టుకొని స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్ నిబంధనలకు విరుద్ధంగా చైర్మన్ కు అనుకూలంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్కు కమిషనర్ వ్యతిరేకంగా బిజెపి నాయకులు నినాదాలు చేస్తూ ధర్నాను కొనసాగించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి యాదగిరిగుట్ట టౌన్ సిఐ భాస్కరరావు ఆధ్వర్యంలో ఎస్సై యాదయ్య తదితరుల పోలీసు బృందం అక్కడికి చేరుకొని ఆందోళనకారులను సముదాయించే ప్రయత్నం చేశారు. వారు వినకపోవడంతో బలవంతంగా ఆందోళనకారులను అక్కడి నుండి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కొద్దిసేపటి తర్వాత వారిని వదిలివేశారు. ధర్నాలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్, నాయకులు కాదూరి అచ్చయ్య, బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బోడ రాధా , కౌన్సిలర్ కర్రె మాధవి ప్రవీణ్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు భువనగిరి శ్యామ్, బెలిదే అశోక్, పట్టణ ప్రధాన కార్యదర్శులు నరేష్, సురేష్, ఉపాధ్యక్షులు చిత్తర్ల కృష్ణ, ఆలేటి కర్ణ, అవుల సత్యం, మంజుల సీనియర్ నాయకులు లెంకల పల్లి శ్రీనువాస్, వాసు దేవరెడ్డి, బోడ బుచ్చి బాబు, శ్రీశైలం, అజయ్,దేవ, వినోద్, వంశీ, శ్రీనాథ్, నవీన్, శ్యాం, ప్రవీణ్, నవీన్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణల్లో వాస్తవం లేదు ... నిరూపణకు బిజెపి సిద్ధమా ?

- మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ సవాల్
- తమపై బిజెపి నేతలు చేసిన అవినీతి ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చైర్పర్సన్ కాంగ్రెస్ కౌన్సిలర్ల ప్రకటన

యాదగిరిగుట్ట సెప్టెంబర్ 30 వెలుతురు
యాదగిరిగుట్ట బీజేపీ పట్టణాధ్యక్షుడు కర్రె ప్రవీణ్ మున్సిపాలిటీ ఎదుట ధర్నా నిర్వహించి తమపై చేసిన అవినీతి ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవాలని యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ స్పష్టం చేశారు. తమపై అవినీతి ఆరోపణలు చేస్తూ బిజెపి నేతలు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడాన్ని ఆమె ఖండించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మరిగే రమ్య రామచందర్ కౌన్సిలర్ బూడిద మధులతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. ఎజెండాకు, తీర్మానానికి మధ్య తేడా కూడా తెలియకుండా అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. సమావేశం జరగకముందే ఆరోపణలు చేయడం సరికాదని, ఎజెండాలోని అంశాలను ఆమోదించడమా లేదా తిరస్కరించడమా అనేది కౌన్సిల్ నిర్ణయిస్తుందని తెలిపారు. ఒక మహిళా చైర్‌పర్సన్ అని చూడకుండా, కమిషనర్‌ను మరియు

తనను నోటికొచ్చినట్లు మాట్లాడటం సంస్కారం కాదని మండిపడ్డారు.వార్డుల్లో లైట్లు ఇవ్వలేదనడం అబద్ధమని, ఇతర కౌన్సిలర్లను అడిగినా ఈ విషయం తెలుస్తుందని అన్నారు. ఆరో వార్డులోనే రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులు పెద్దఎత్తున జరిగాయని గుర్తుచేశారు. గత మూడు సమావేశాల్లో పాల్గొన్నప్పుడు ఈ అంశాలు ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. అవినీతి జరిగినట్లు ఆధారాలు ఉంటే 10 రోజుల్లోగా తన ముందుకు తీసుకురావాలని, తనే విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటానని సవాల్ విసిరారు. దేవస్థానం నుండి 30 శాతం గ్రాంట్ ఆగిపోయిన విషయంపై గతంలోనే అసెంబ్లీలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడారని, పాలకవర్గమంతా కలిసి ఈవోకి వినతిపత్రం కూడా సమర్పించామని స్పష్టం చేశారు. పాతగుట్ట రోడ్డు పనులు విద్యుత్ స్తంభాల (పోల్స్) తొలగింపు, రీ-పోలింగ్ కారణంగానే ఆగాయని, ఈ అంశాన్ని కూడా తాజా ఎజెండాలో చేర్చామని తెలిపారు. ఇతర మున్సిపాలిటీలతో పోలిస్తే యాదగిరిగుట్టలో ఇప్పటికే సుమారు 25 కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రగతి ప్రణాళిక'లో భాగంగా శానిటేషన్, క్యాచ్ ది రెయిన్, ఇంకుడు గుంతలు మరియు వినాయక నిమజ్జన ఏర్పాట్లను మున్సిపాలిటీ సమర్థవంతంగా చేపట్టిందని వెల్లడించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక, రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, అభివృద్ధిపై పోటీ పడాలే తప్ప వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బరిగే రమ్య రామచందర్, కౌన్సిలర్ బూడిద మధు తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఫోటోగ్రఫీ అవార్డుకు దుడక అంబదాస్ ఎంపిక

గుండాల, సెప్టెంబర్ 30 (వెలుతురు):
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగా గ్రామానికి చెందిన దుడక అంబదాస్‌కు 2026 సంవత్సరానికి గాను భారత్ కల పురస్కార్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మక ఉత్తమ ఫోటోగ్రఫీ అవార్డు లభించింది. ఫోటోగ్రఫీ రంగంలో ఆయన అందిస్తున్న సేవలు, ప్రతిభను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన అంబదాస్ తన ఫోటోగ్రఫీ ప్రతిభతో ప్రకృతి, గ్రామీణ జీవనం, సామాజిక అంశాలను కెమెరాలో చక్కగా చిత్రీకరిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. తనకు లభించిన ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ ఫోటోగ్రఫీ రంగంలో మరింతగా రాణించేందుకు కృషి చేస్తానని అంబదాస్ తెలిపారు.మరిపడిగా గ్రామానికి చెందిన వ్యక్తికి ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడం పట్ల గ్రామ సర్పంచ్ గూడెపు కుమార్ మరియు గ్రామస్థులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అంబదాస్‌ను పలువురు అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

అంగన్వాడి టీచర్లను సన్మానించిన బిజెపి నాయకులు

సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా అంగన్వాడి సేవ మిలన్

వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 30 :
మెదక్ జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేటలో అంగన్వాడీ టీచర్లను బుధవారం సంగారెడ్డి జిల్లా ఓబీసీ అధ్యక్షులు కోణం విట్టల్. మండల బిజెపి అధ్యక్షులు శ్రావణ్ కుమార్‌లు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం పురస్కరించుకొని సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో పేద మధ్యతరగతి కుటుంబాలకు. గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్నారులకు కేంద్ర ప్రభుత్వం ముందు వచ్చిన పాలు గుడ్లు పౌష్టిక ఆహారం అందించడంతోపాటు వారి ఆరోగ్య సమస్యలను గుర్తించి వారి యొక్క ఆలనా పాలన చూడడంలో అంగన్వాడీ టీచర్లు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వారు అందిస్తున్న సేవలకు గాను సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లను శాలువాలతో సన్మానించడంతో పాటు మిఠాయిలు అందజేశారు.. ఈ కార్యక్రమంలో బిజేవైఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ . నాయకులు రామరాజు సాయిలు పటేల్ భూషణం అనిల్ కుమార్ వెంకయ్య బోలా శంకర్ ఆంజనేయులు భూషణం నారాయణ తదితరులు పాల్గొన్నారు..

ఐఎన్‌టీయూసీ జాతీయ ఉపాధ్యక్షుడిగా మ్యాతారి ప్రవీణ్

- కార్మిక విభాగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తా: మ్యాతారి ప్రవీణ్...
- నియామక పత్రం అందించిన జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30:
ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (INTUC)ను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో జాతీయ స్థాయిలో ట్రేడ్ యూనియన్‌లో పలు పదవులను భర్తీ చేశారు. ఇందులో భాగంగా జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మ్యాతారి ప్రవీణ్‌ను ఐఎన్టీయూసీ జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి ప్రవీణ్‌కు నియామక పత్రాన్ని అందజేసి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక విభాగమైన ఐఎన్టీయూసీని మరింత బలోపేతం చేయడంతో పాటు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమితులైన మ్యాతారి ప్రవీణ్ మాట్లాడుతూ.. జహీరాబాద్ ప్రాంతానికి చెందిన తనపై నమ్మకం ఉంచి జాతీయ స్థాయిలో కీలక బాధ్యతను అప్పగించిన ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి, న్యాయ సలహాదారు జంబూల నర్సింహారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను ఎంతో గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. అన్ని వర్గాల కార్మికుల కోసం పనిచేస్తూ, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ప్రవీణ్ తెలిపారు. కార్మికులతో కలిసి ఐఎన్టీయూసీ యూనియన్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు శ్రమిస్తానని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ట్రేడ్ యూనియన్‌ను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రవీణ్ వెల్లడించారు. కార్మికులను సంఘటితం చేసి, ఐఎన్టీయూసీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని తెలిపారు.

బిజెపి ఓబీసీ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం సందర్శన

- వృద్ధులకు మధ్యాహ్న భోజనం.. పండ్లు పంపిణీ
- వృద్ధులకు శాలువాలతో సన్మానం
- సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షులు కోణం విట్టల్

వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 30 :
మెదక్ జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17వ తేదీ వరకు నెల రోజులపాటు నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షులు కోణం విట్టల్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. గుమ్మడిదల మండలం అన్నారం గ్రామంలో ఉన్న సేవా ఆశ్రమంలో వృద్ధులకు మధ్యాహ్న భోజనం అందించడంతోపాటు.. పండ్లను పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులను అందరిని ఓబిసి బిజెపి ఆధ్వర్యంలో నాయకులు శాలువాలతో సన్మానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిని ఆశీర్వదించాలని వృద్ధులను కోరారు. మోడీ నాయకత్వంలో భారత దేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి.. బిజెపి జిల్లా ఇన్చార్జి రమన్ సింగ్. బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోణం విట్టల్ .. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి. బిజెపి నాయకులు యన్ అశోక్ కుమార్ సగనాకర్ శ్రీనివాస్ మల్లేశం . తదితరులు పాల్గొన్నారు...

అక్టోబర్ 1 నుంచి ఎస్ఏ-I పరీక్షలు

- విద్యార్థులు సమయపాలనతో పరీక్షలకు హాజరుకావాలి...
- కోహిర్ ఎంఈఓ మహమ్మద్ జాకీర్ హుస్సేన్...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30:
తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన సమ్మేటివ్ అసెస్‌మెంట్-I (ఎస్ఏ-I) పరీక్షలు అక్టోబర్ 1 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కోహీర్ మండల విద్యాధికారి మహమ్మద్ జాకీర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్షలకు ముందుగానే సన్నద్ధమై, అన్ని సబ్జెక్టులను క్రమబద్ధంగా పునశ్చరణ చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు పరీక్షలకు అవసరమైన సామగ్రిని వెంట తెచ్చుకోవడంతో పాటు, నిర్ణీత సమయానికి ముందుగానే పాఠశాలలకు చేరుకోవాలని ఎంఈఓ సూచించారు. చివరి నిమిషంలో చదువుకోవడం మానుకుని, ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావాలని, ప్రశ్నలను జాగ్రత్తగా చదివి

అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహిస్తూ చదువుకునేందుకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని, ప్రతి పరీక్షకు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు తగిన మార్గదర్శకత్వం అందించి, పరీక్షలను క్రమశిక్షణతో సజావుగా నిర్వహించాలని ఎంఈఓ మహమ్మద్ జాకీర్ హుస్సేన్ సూచించారు.

అక్టోబర్ 10 నుంచి దసరా సెలవులు:
ఎస్ఏ-I పరీక్షలు ముగిసిన అనంతరం అక్టోబర్ 10 నుంచి 22వ తేదీ వరకు 13 రోజుల పాటు దసరా సెలవులు ఉంటాయని తెలిపారు. సెలవు రోజులను విశ్రాంతితో పాటు పఠనం, విజ్ఞానాన్ని పెంపొందించే కార్యక్రమాలకు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులకు ఎంఈఓ సూచించారు.

బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ అవగాహన సదస్సు

- చేనేత కార్మికుల సమస్యల కోసం బిజెపి నేతల పర్యటన

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 30:
భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం రోజున జమ్మికుంట పట్టణంలో శంకర్ నందన గార్డెన్ లో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారులతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. అదేవిధంగా, స్థానిక శతరంజి చేనేత (నేతన్నల) కార్మికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఆ ప్రాంతంలో పర్యటించి వారితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు . ఆయా కార్యక్రమాలకు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్, కరీంనగర్ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి లు హాజరై , దిశా నిర్దేశం చేశారు.

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అవగాహన
కేంద్ర ప్రభుత్వం సంప్రదాయ కుల వృత్తులవారి అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన 'పీఎం విశ్వకర్మ' పథకం ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం, ఆధునిక శిక్షణ , రాయితీ రుణాల వివరాలను లబ్ధిదారులకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

చేనేత కార్మికుల సమస్యల పరిశీలన
జమ్మికుంటలో ప్రసిద్ధి చెందిన శతరంజి చేనేత కార్మికుల (నేతన్నల) పని ప్రదేశాలను సందర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నేతన్నలు ఎదుర్కొంటున్న ముడి సరుకు కొరత,

గిట్టుబాటు ధరల సమస్య మరియు జీవన ప్రమాణాల మెరుగుదలపై సుదీర్ఘంగా చర్చించారు. కార్మికులకు కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందేలా కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కరీంనగర్ జోనల్ ఇంచార్జ్ కందికట్ల సత్యనారాయణ , రాష్ట్ర కార్యదర్శి ఆడిచర్ల రాజు, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మాజీ జిల్లా కొత్త చైర్మన్ కనుమల్ల విజయ- గణపతి, కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, తూర్పాటి చందన- శంకర్, గుర్రం కావ్య -పరశురాములు, సర్పంచ్ కే విడ కుమార్ స్వామి, ఓబీసీ మోర్చా నాయకులు రాచకొండ కొమురయ్య, టంగుటూరి రాజ్ కుమార్, కదర్ల రతన్ కుమార్, గర్దాస్ సతీష్, సంపెల్లి సంపత్ రావు, ఇంగిలి ప్రభాకర్, నరాల రాజశేఖర్, కైలాసకోటి గణేష్, ఆడవాల శ్రీధర్, పొన్నగంటి రవికుమార్, దయ్యాల ప్రభాకర్, సిరియాల విజయ్, ఆకుల పోచయ్య, కడెం సతీష్, గుర్రం సంతోష్, నాగపురి విక్రం, కడిపికొండ వీరారెడ్డి, పొనగంటి సతీష్ మరియు ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ...
భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ సూచన మేరకు, ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కరీంనగర్ లోని వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధాశ్రమంలోపండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం , రాష్ట్ర కార్యదర్శి ఓబిసి మోర్చా రాజు అడిచెర్ల పాల్గొని వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, పుప్పల రఘు, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచకొండ కొమురయ్య, గర్దాస్ సతీష్, కదర్ల రతన్ కుమార్, రమేష్, రవి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల కోసం అక్టోబర్ 2న గాంధీ జయంతి నాడు నిరసన !

- ఆరు డిమాండ్లపై తక్షణ జోక్యం అవసరం
- కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని డిమాండ్
- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి

సంగారెడ్డి వెలుతురు సెప్టెంబర్ 30:
జర్నలిస్టుల హక్కులను సాధించడానికి ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) పిలుపుమేరకు అక్టోబర్ 2న గాంధీ జయంతి నాడు జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో నిరసన కార్యక్రమం చేపట్టినట్లు టియుడబ్ల్యూజే సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ అనిల్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా విభాగం అధ్యక్షుడు ఆసిఫ్, ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, చిన్న మధ్య తరహా పత్రికల సంఘం అధ్యక్షుడు సిద్దిక్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చవాన్ తెలిపారు. డిమాండ్స్ డే లో భాగంగా జాతిపిత గాంధీజీ విగ్రహం వద్ద ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి చెప్పారు. ఇటీవల బెంగళూరు లో నిర్వహించిన ఐజేయు కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించడంపై సమావేశం ఖండించిందని అన్నారు. పెద్ద ఎత్తున నిరసన తెలిపాలని నిర్ణయించిందన్నారు. బెంగళూరు సమావేశంలో చేసిన తీర్మానం మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గాంధీ జయంతి నాడు ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైసల్ తో పాటు జిల్లాలోని జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొంటారని యాదగిరి అన్నారు. నిరసన అనంతరం జిల్లా కలెక్టర్ కు, స్థానిక ప్రజాప్రతినిధులకు వినతి పత్రం సమర్పిస్తామని చెప్పారు. ప్రధాన డిమాండ్లు ఈ కింది విధంగా ఉన్నాయని వివరించారు.ముఖ్యంగా నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి.మీడియా సిబ్బందికి రక్షణ కల్పించాలి.అందుకు ప్రత్యేక చట్టం తేవాలి. రద్దు చేయబడిన చట్టాల స్థానంలో చట్టబద్ధంగా హక్కులు పునరుద్ధరించాలి. నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో ఇళ్లస్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలి. జర్నలిస్టుల భద్రతా కోసం చట్టం తేవాలి అని యాదగిరి డిమాండ్ చేశారు. మీడియా నిపుణులు ఎదుర్కొంటున్న కీలకమైన నిర్మాణాత్మక చట్టపరమైన సమస్యలపై తక్షణం కేంద్రం జోక్యం కోరుతున్నామన్నారు. గౌరవనీయ రాష్ట్రపతి ఈ విషయంలో స్పందించాల్సిందిగా తమ సంఘం కోరుతుందన్నారు. పత్రికా స్వేచ్ఛను,మీడియా కార్మికుల సామాజిక-ఆర్థిక భద్రతను పరిరక్షించడానికి కీలకమైన ఆరు ముఖ్యమైన డిమాండ్లను కేంద్రం వెంటనే పరిష్కరించాలని యాదగిరి డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళు, ఇళ్లస్థలాలు ఇవ్వాలి. ఉద్యోగులకు ఇస్తున్న విధంగా హెల్త్ కార్డులు ఇచ్చి,క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలని టీయూడబ్ల్యూజే కోరుతోందని యాదగిరి పేర్కొన్నారు.

పోరండ్ల ఉపసర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 30:
కరీంనగర్ జిల్లా తిమ్మపూర్ మండలం పోరండ్ల ఉపసర్పంచ్ నీలం ఓదెలు గారి తండ్రి నీలం రాజమల్లు గారు ఇటీవల అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న కరీంనగర్ జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఆకుబత్తిని విజయ్ కుమార్ పోరండ్ల గ్రామానికి వెళ్లి రాజమల్లు గారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింతం రాజేశం, ఉపసర్పంచ్‌లు లింగంపల్లి కృష్ణ రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న కేశవపట్నం ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయ్ కుమార్

కేశవపట్నం వెలుతురు సెప్టెంబర్ 30:
కేశవపట్నం మండలం ఏరడపల్లి గ్రామానికి చెందిన ఊరటి రాజు తన సెల్‌ఫోన్‌ను తాడికల్ గ్రామంలో పోగొట్టుకున్నాడు. ఆ సెల్‌ఫోన్ కేశవపట్నం ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయ్ కుమార్‌కు దొరకడంతో, దానిని భద్రంగా కేశవపట్నం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి పోలీసులకు అప్పగించారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ మరియు ఏరడపల్లి సర్పంచ్ కొయ్యాడ అశోక్ సమక్షంలో సెల్‌ఫోన్‌ను దాని యజమాని ఊరటి రాజుకు అందజేశారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను నిజాయితీగా పోలీసులకు అప్పగించి, తిరిగి యజమానికి చేరేలా చేసిన ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయ్ కుమార్‌ను ఏఎస్ఐ, సర్పంచ్ అశోక్ మరియు స్థానికులు అభినందించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఇతరులకు చెందిన వస్తువులు దొరికినప్పుడు వాటిని

యజమానులకు తిరిగి అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు.

ఆకట్టుకున్న జిల్లా స్థాయి మాక్ పార్లమెంట్

మెదక్ టౌన్ వెలుతురు సెప్టెంబర్ 30:
మెదక్ జిల్లాలోని 31 పీఎం శ్రీ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన విద్యార్థులతో మెదక్ కలెక్టరేట్‌లో మాక్ పార్లమెంట్ నిర్వహించారు... ఈ మాక్ పార్లమెంట్‌లో విద్యార్థులే రాష్ట్ర పతి గా, ఉప రాష్ట్ర పతి గా పార్లమెంట్ వ్యవహారాల మంత్రి గా, స్పీకర్‌గా,సెక్రటరీ జనరల్ గా, కేంద్ర మంత్రులుగా, అధికారపక్షం, ప్రతిపక్ష సభ్యులుగా, అధికారులు, మార్షల్స్‌గా పాత్రలు పోషించారు. విద్యార్థి స్పీకర్ సభా కార్యక్రమాలను నిర్వహించగా.. ఎంపీలుగా వ్యవహరించిన విద్యార్థులు వివిధ ప్రజా సమస్యలను లేవనెత్తుతూ ప్రశ్నలు సంధించారు. ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులుగా ఉన్న విద్యార్థులు సమాధానాలు ఇవ్వడంతో అచ్చం పార్లమెంట్‌ను తలపించేలా సభా కార్యక్రమాలు నడిపించడంతో అక్కడ ఉన్న అందరినీ ఆకట్టుకుంది..సభలో ప్రతిపక్షాలు లేవనెత్తిన పలు సమస్యలకు అధికారపక్షం తరఫున మంత్రులు సమాధానాలు ఇచ్చారు.కొన్ని సమాధానాలపై సంతృప్తి చెందని ప్రతిపక్ష సభ్యులు నిరసన వ్యక్తం చేస్తూ సభ నుండి బయటకు వెళ్లి ధర్నా చెప్పట్టడం మరింత ఆసక్తికరంగా మారింది. దీంతో మెదక్ కలెక్టరేట్‌లో నిర్వహించిన మాక్ పార్లమెంట్ అచ్చం అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాలను తలపించేలా సాగింది... విద్యార్థుల చురుకైన హావభావాలు, వాదనలు, ప్రశ్నలు, సమాధానాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి...ఈ కార్యక్రమం

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, మాట్లాడే నైపుణ్యం, తార్కిక ఆలోచన, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, ప్రజాస్వామ్య స్ఫూర్తి పెంపొందించేందుకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. మాక్ పార్లమెంట్ ద్వారా విద్యార్థులకు పార్లమెంట్ నిర్వహణ తీరు, స్పీకర్ బాధ్యతలు, అధికారపక్షం--ప్రతిపక్షాల పాత్ర, ప్రశ్నోత్తరాల సమయం, ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకురావడం వంటి అంశాలపై ప్రత్యక్ష అవగాహన కలిగిందని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ రావు, మెదక్ జిల్లా విద్యాధికారి రాజు, అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శనమూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, కరుణాకర్, శ్రీనివాస్, సాంఘిక శాస్త్ర పోరం సభ్యులు నర్సింలు , దేవి సింగ్, ప్రసాద్ రెడ్డి , చల్లా లక్ష్మణ్, ప్రభాకర్, లింగం, సంగీత,భూలి బాయి,స్వరూప రాణి పాల్గొన్నారు

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర అభ్యంతరం

- శ్రీరాముడు, పరమశివుడిని రాజకీయాలకు అనుసంధానం చేయొద్దు...
- ముఖ్యమంత్రి తన వ్యాఖ్యలపై స్పష్టత ఇవ్వాలని మల్లేష్ గంగ్వార్ డిమాండ్...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30:
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో శ్రీరాముడు, పరమశివుడి గురించి చేసిన వ్యాఖ్యలపై సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల బీజేపీ నాయకులు తీవ్ర అభ్యంతరం

వ్యక్తం చేశారు. ఈ మేరకు న్యాల్కల్ మండలంలోని హద్నూర్ గ్రామంలో బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ న్యాల్కల్ మండల అధ్యక్షుడు మల్లేష్ గంగ్వార్ మాట్లాడుతూ.. శ్రీరాముడు, పరమశివుడు కోట్లాది మంది భారతీయుల ఆరాధ్య దైవాలని అన్నారు. వారి భక్తిని పేదలు, ధనికులు, ఉత్తర--దక్షిణ ప్రాంతాలు లేదా వర్గాల ఆధారంగా విభజించడం సరికాదని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విధానాలపై విమర్శలు చేయాలనుకుంటే అభివృద్ధి, పరిపాలన, ఆర్థిక విధానాలు, ప్రజా సమస్యలపై రాజకీయంగా విమర్శించవచ్చని అన్నారు. అయితే మతపరమైన అంశాలను రాజకీయ విమర్శలకు అనుసంధానం చేయడం వల్ల అనవసరమైన వివాదాలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి చేసే వ్యాఖ్యలకు ప్రత్యేకమైన బాధ్యత ఉంటుందని మల్లేష్ గంగ్వార్ పేర్కొన్నారు. అన్ని మతాల విశ్వాసాలను, ప్రజల ఆరాధ్య దైవాలను గౌరవిస్తూ రాజకీయ చర్చ కొనసాగించాలని కోరారు దేవతలను రాజకీయ విభజనలకు ఉపయోగించకుండా ప్రజల మధ్య ఐక్యతను పెంచే విధంగా నాయకులు మాట్లాడాలని సూచించారు.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలపై స్పష్టత ఇవ్వడంతో పాటు భక్తుల మనోభావాలను గౌరవించే విధంగా వ్యవహరించాలని మల్లేష్ గంగ్వార్ డిమాండ్ చేశారు.

గాంధీ భవన్‌లో తమిళనాడు పీసీసీ అధ్యక్షులు మాణిక్యం ఠాగూర్‌తో మర్యాదపూర్వక భేటీ

- తెలంగాణ, తమిళనాడు కాంగ్రెస్ శ్రేణుల సమన్వయంతో పార్టీ మరింత బలోపేతం
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొప్పుల ప్రవీణ్ కుమార్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30:
తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాణిక్యం ఠాగూర్ గారు హైదరాబాద్‌కు విచ్చేసిన సందర్భంగా ఈరోజు గాంధీ భవన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను తెలంగాణ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ భేటీలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ గారు, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ గారు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు పాల్గొన్నారు.

కొప్పుల ప్రవీణ్ కుమార్ ముఖ్య వ్యాఖ్యలు

'కాంగ్రెస్ పార్టీ ఒక రాష్ట్రానికే పరిమితమైన పార్టీ కాదు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న ప్రజల పార్టీ."

"తెలంగాణ--తమిళనాడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలి. పరస్పర అనుభవాలను పంచుకుంటూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలి."

"మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, ప్రజాస్వామ్య మార్గాలు నేటికీ దేశానికి మార్గదర్శకాలు. గాంధీ భవన్ మనకు ప్రజాసేవ పట్ల బాధ్యతను గుర్తు చేస్తుంది."

"కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక. బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడాలి."

"తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోంది." ఈ సందర్భంగా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యలపై సమన్వయంతో పనిచేయడం, పార్టీ కార్యకర్తల మధ్య సంబంధాలను మరింత పటిష్టం చేయడం వంటి అంశాలపై నాయకులు చర్చించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో బీసీలకు కాంగ్రెస్ అన్యాయం

- సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆగ్రహం

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30:

తెలంగాణలో త్వరలో జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థుల ఎంపికపై బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి సామ రామ్మోహన్ రెడ్డి, నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ప్రకటించడం బీసీలను అవమాన పరచడమేనని ఈ రెండు పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఒక్క బీసీ కూడా మీకు కనపడలేదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని లింగంగౌడ్ ప్రశ్నించారు.సగానికి పైగా పట్టభద్రుల ఓటర్లు బీసీలకు చెందినవారే. కానీ అభ్యర్థుల ఎంపికలో మాత్రం బీసీలకు అవకాశం ఎందుకు ఇవ్వలేదు?" అని ఆయన ప్రశ్నించారు.

సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తామని చెప్పే కాంగ్రెస్ పార్టీ, రెండు కీలకమైన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక్క బీసీ అభ్యర్థికి కూడా అవకాశం ఇవ్వకపోవడం విచారకరమన్నారు. రెండు ఎమ్మెల్సీ స్థానాలనూ ఒకే సామాజిక వర్గానికి కేటాయించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఏ సామాజిక న్యాయాన్ని పాటిస్తోందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా టికెట్ల కేటాయింపులో,నామినేటెడ్ పదవుల్లో, చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని, ప్రకటించిన అభ్యర్థులను పున: పరిశీలించి బీసీలకు అవకాశం కల్పించాలని జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు.

పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి 10 రోజుల గడువు

కొందుర్గ్ వెలుతురు సెప్టెంబర్ 30:
కొందుర్గ్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డి సందర్శించి, తహసీల్దార్ మరియు సిబ్బందితో వివిధ రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భూ భారతి పెండెన్సీ, రీ-సర్వే పనుల పురోగతి, మండలంలో పెండింగ్‌లో ఉన్న వివిధ ధ్రువీకరణ పత్రాల దరఖాస్తులు, కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్ దరఖాస్తుల స్థితిగతులు, ఎఫ్-లైన్ పిటిషన్ల పరిష్కారంపై సమీక్షించారు.పెండింగ్‌లో ఉన్న ప్రతి దరఖాస్తును పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్ మరియు సిబ్బందిని ఆదేశించారు. సమీక్షించిన అన్ని అంశాల్లో ఉన్న పెండెన్సీలను 10 రోజుల్లోగా పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ప్రతి అంశంపై తీసుకున్న చర్యలు, సాధించిన పురోగతిపై సమగ్ర కంప్లయన్స్ నివేదికను సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ కేసుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి, ప్రజలకు నిర్ణీత సమయంలో సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

పదవీ విరమణ పొందిన నలుగురు పోలీస్ అధికారులకు ఘనంగా వీడ్కోలు

సైబరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 30:
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 2026 సెప్టెంబర్ 30వ తేదీన గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్కార్యాలయంలోని ఆడిటోరియంలో పదవీ విరమణ పొందిన నలుగురు పోలీస్ అధికారులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్డా. ఎం. రమేష్, అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ, పదవీ విరమణ పొందిన అధికారులు తమ సుదీర్ఘ సేవా కాలంలో ప్రజలకు, పోలీస్ శాఖకు అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా సేవ, నేర నియంత్రణతో పాటు శాఖ అభివృద్ధికి వారు చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. వారి సేవాభావానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని, తమ అనుభవాన్ని సమాజ శ్రేయస్సు కోసం వినియోగించాలని ఆకాంక్షించారు.

పదవీ విరమణ పొందిన అధికారులు:
1.ఎ. ముత్యంరెడ్డి -- డీసీపీ, క్రైమ్స్‌డఈఓడబ్ల్యూ
2.ఎ. దామోదర్ -- ఎస్ఐ-181, స్పెషల్ బ్రాంచ్
3.పి. బాలరాజ్ -- ఎస్ఐ-1615, మాదాపూర్ పోలీస్ స్టేషన్
4.పి. ఆంజనేయులు -- ఏఆర్ఎస్ఐ-1917, కార్ హెడ్‌క్వార్టర్స్, సైబరాబాద్

ఈ సందర్భంగా డీసీపీ శ్రీఎ. ముత్యంరెడ్డి గారికిఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తరఫున అవార్డు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు పలువురు పోలీస్ అధికారులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ (అడ్మిన్) శ్రీమతి టి. అన్నపూర్ణ, డీసీపీ కుత్బుల్లాపూర్ శ్రీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్, డీసీపీ కూకట్‌పల్లి శ్రీమతి రితిరాజ్, ఐపీఎస్, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ శ్రీ వై.వి.ఎస్. సుధీంద్ర, మహిళా మరియు శిశు భద్రత విభాగం డీసీపీ శ్రీమతిసృజన కర్ణం,సైబర్ క్రైమ్ డీసీపీ శ్రీమతికె. పుష్ప, డీసీపీ (కార్ హెడ్‌క్వార్టర్స్) ఏడీసీపీ శ్రీషమీర్, సీఏఓ (అకౌంట్స్) శ్రీవెంకట్ రెడ్డి,ఏఓ (అడ్మిన్) శ్రీమతివై.వి.ఎస్. జ్యోతిర్మణి, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐహిమాకర్, కో-ఆపరేటివ్ సొసైటీ ఇన్‌చార్జి ఎస్ఐ శ్రీజి. మల్లేశంతదితరులు పాల్గొని విరమణ పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇతర డీసీపీలు, ఏసీపీలు, పోలీస్ అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

పాఠశాలల పర్యవేక్షణలో రాజీ లేదు- అదనపు కలెక్టర్ కిరణ్మయి

- విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి
- ఎస్ఆర్ఎస్ హాజరు తప్పనిసరి.. నిర్లక్ష్యంపై చర్యలు
- యూడీఐఎస్ఈ + డ్రాప్‌బాక్స్‌లో నమోదు పెండింగ్ ఉండకూడదు
- 2, 5, 8 తరగతుల విద్యార్థులకు పీఏఆర్ ఏకేహెచ్ పై ప్రత్యేక శిక్షణ

రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 30:
రంగారెడ్డి జిల్లాలో పాఠశాలల నిర్వహణ, విద్యా ప్రమాణాల మెరుగుదల, ఉపాధ్యాయులు--విద్యార్థుల హాజరు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడంతో పాటు పాఠశాలల్లో బోధనా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. సమగ్ర శిక్ష, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో డీఈవో వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అకడమిక్ ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ బృందాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల నిర్వహణ, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల నమోదు, పాఠశాలల సందర్శనలు, అభ్యసన ఫలితాలు తదితర అంశాలపై అదనపు కలెక్టర్ కిరణ్మయి సమీక్షించారు.

ఎస్ ఆర్ ఎస్ హాజరుపై కఠిన చర్యలు:
ప్రతి ఉపాధ్యాయుడు ప్రతిరోజూ తప్పనిసరిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ఎస్ ఆర్ ఎస్ ద్వారా హాజరు నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ కిరణ్మయి ఆదేశించారు. ముందస్తు అనుమతి లేకుండా లేదా సరైన కారణం లేకుండా ఎస్ ఆర్ ఎస్ హాజరు నమోదు చేయని ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, సముచిత వివరణ లేని సందర్భాల్లో నిబంధనల ప్రకారం వేతన కోత వంటి చర్యలు చేపట్టాలని డీఈవోను

ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

యూడీఐఎస్ఈం నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి:
యూడీఐఎస్ఈం పోర్టల్‌లోని డ్రాప్‌బాక్స్‌లో ఉన్న విద్యార్థుల వివరాలను సంబంధిత పాఠశాలల్లోకి తక్షణమే ఇంపోర్ట్ చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్మయి సూచించారు. డ్రాప్‌బాక్స్‌లో ఏ ఒక్క విద్యార్థి వివరాలు కూడా పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు. మండలాలు, కాంప్లెక్స్‌ల వారీగా విద్యార్థుల నమోదు, హాజరు ప్రగతిని నిరంతరం సమీక్షించి, వెనుకబడిన పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

పాఠశాలల పర్యవేక్షణలో నాణ్యతకు ప్రాధాన్యత:
కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, అకడమిక్ ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ బృందాలు నిర్దేశిత లక్ష్యాల మేరకు పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించాలని అదనపు కలెక్టర్ కిరణ్మయి ఆదేశించారు. పాఠశాల సందర్శనల్లో లోపాలను గుర్తించడం మాత్రమే కాకుండా, ఉపాధ్యాయులకు అకడమిక్ మార్గదర్శకత్వం అందిస్తూ బోధనా సామర్థ్యాలను మెరుగుపరచాలని సూచించారు.

వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకంగా రెమిడియల్ టీచింగ్ అందించాలని ఆదేశించారు.

2, 5, 8 తరగతులపై ప్రత్యేక దృష్టి:
రాబోయే పీఏఆర్ ఏకేహెచ్, ఇతర ప్రామాణిక అసెస్‌మెంట్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని 2, 5, 8 తరగతుల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్మయి సూచించారు. ప్రతి విద్యార్థి తరగతి వారీగా నిర్దేశించిన అభ్యసన సామర్థ్యాలను సాధించేలా పాఠశాల స్థాయిలో స్పష్టమైన కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు.

అసెస్‌మెంట్ ఫలితాల ఆధారంగా బోధన మెరుగుపరచాలి:
జిల్లాలో నిర్వహించిన ఎస్ ఎల్ ఎస్ కాంపిటెన్సీ అసెస్‌మెంట్ ఫలితాలను విశ్లేషించిన సందర్భంగా విద్యార్థులు గణిత సామర్థ్యాల్లో మెరుగైన ప్రగతి కనబరుస్తున్నట్లు అధికారులు వివరించారు. భాషా సామర్థ్యాల్లోనూ సమగ్ర అభివృద్ధి సాధించేలా ప్రత్యేక బోధనా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ కిరణ్మయి సూచించారు. క్షేత్రస్థాయిలో పాఠశాలలను సందర్శిస్తూ ఉపాధ్యాయులకు నిరంతరం అకడమిక్ సహకారం అందిస్తున్న అకడమిక్ ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ బృందాల పనితీరును ఆమె అభినందించారు.

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని అదనపు కలెక్టర్ కిరణ్మయి అన్నారు. విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అకడమిక్ బృందాలు సమన్వయంతో పనిచేస్తూ విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచాలని సూచించారు. సమష్టి బాధ్యతతో పనిచేసి రంగారెడ్డి జిల్లాను విద్యా రంగంలో మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

యాచారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

- నిధుల బాధ్యత నాదిఅభివృద్ధి సంక్షేమం ప్రజలకు చేర్చే బాధ్యత మీది
- కార్యాలయాలకే పరిమితం కావొద్దు అంకితభావంతో పని చేయాలి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

యాచారం వెలుతురు సెప్టెంబర్ 30:
యాచారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో అన్నిశాఖల అధికారులతో ప్రజా ప్ర తినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అధ్వానస్థితిలో ఉన్న యాచారాన్ని అద్భుతంగా తీర్చిదిద్దటమే ల క్ష్యం ప్రజాప్రతినిధులు అధికారుల భాగస్వామ్యంతోనే సాధ్యమన్న ఎమ్మెల్యే హైదరాబాద్ నగ రాన్ని తలదన్నేలా యాచారం మండలాన్ని తీర్చిదిద్దుతామనిఅధ్వానస్థితిలో ఉన్న మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అధికారులు. ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని అన్నా రు సమావేశం అనంతరం చేపట్టిన కార్యక్రమాలు పథకాల అమలు తీరును ఆయన అడిగి తె లుసుకున్నారు పలువురు అధికారులు సమావేశానికి హాజరుకాకపోవటంతో అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే నిర్లక్ష్యధోరణి వీడకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు

పాలనలో జవాబు దారీ తనం అవసరంఅధికారులు కార్యాలయాలకే పరిమితం కావొద్దని మల్‌రెడ్డి తెలిపారు ప నుల కోసం వచ్చే ప్రజలను చుట్టూ తిప్పుకోకుండా జవాబుదారీతనంతో పనిచేయాలని చెప్పారు ఇందిరమ్మ ఇళ్లు ఇతర పథకాల అమలులోనూ రాజకీయాలకతీతంగా పేదలను గుర్తించి అ ర్హులైన వారందరికీ అందించాలన్నారు అభివృద్ధికి అవసరమయ్యే నిధుల బాధ్యత తనదని చె ప్పిన ఎమ్మెల్యే అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రజలకు చేర్చేబాధ్యత అధికారులపై నే ఉంటుందని తెలిపారు భూములు కోల్పోయిన రైతులందరికీ న్యా యం చేస్తాం

విషపూరిత ఫార్మా ఏర్పాటుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ నాయకులు పరిహారం విషయంలోనూ రైతులకు అన్యాయం చేశారని మల్‌రెడ్డి రంగారెడ్డి మండిపడ్డారు గతంలోఎకరానికిరూ 8లక్షలిస్తే తాము పరిహారంతో పాటు కోటిన్నర విలువైన స్థలం బాధితులకిచ్చి ఆదుకుంటున్నట్లు తెలిపారు అసై న్డ్ రైతులు కబ్జాలోఉన్న వారందరికీ న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు సమావేశంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గురునాథ్‌రెడ్డి ప్రజాప్రతినిధులు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు

'సుప్రీం' తీర్పు వచ్చేవరకు భూమిని పరిరక్షించాలి

ప్రభుత్వానికి జిపిఏ హక్కుదారుడు

భరతకవి అశోక్ విజ్ఞప్తి

మేడ్చల్ జిల్లా వెలుతురు సెప్టెంబర్ 30:
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్పల్లిలో 1873లోనే పబ్లిక్ లీజ్ అగ్రిమెంట్ పట్టా పొందిన సర్వే నం.806, 1007 నుంచి 1075కి చెందిన 2,131 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పరిరక్షించాలని ఆ భూమి జిపిఎ హక్కుదారుడు భరతకవి అశోక్ వేడుకొన్నారు. బుధవారం హైదరాబాద్ బషీరాబాగ్ ప్రెస్ క్లబ్లో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఆ భూమి కబ్జాదారుల కబంధహస్తాల్లో కూరుకుపోయిందన్నారు. సుప్రీంకోర్టులో సదరు భూమిపై కేసు పెండింగ్లో ఉన్నా పలు సంస్థలు, వివిధ రంగాల ప్రైవేట్ వ్యక్తులు కన్నేసి, అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. మొత్తం భూమిలోని 695 ఎకరాల్లో ఇష్టానుసారంగా అక్రమ భవనాలను కూల్చేయాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కబ్జాదారుల నుంచి భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా సిఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జోక్యం చేసుకొని, సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో భూ హక్కుదారులు సయ్యద్ అబ్దుల్లా, మీర్ హైదర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నందిగామ మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

నందిగామ వెలుతురు సెప్టెంబర్ 30:
నందిగామ మండల కేంద్రంలోని లిఅంగన్‌వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ౄఆజ)లిలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె. కిరణ్మయి బుధవారం సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు.

ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, హాజరు, ప్రీ-స్కూల్ విద్య, కేంద్రం నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం, మెరుగైన విద్యా వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం **MPPS** పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు, బోధనా విధానం, మౌలిక వసతులు, విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ౄఆజలో వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, రోగులకు అందుతున్న సేవలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు సకాలంలో, సమర్థవంతంగా అందేలా అధికారులు, సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు.

క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి సూచించారు.

చిన్న పొదుపు పథకాలపై

వడ్డీ రేట్లు యథాతథం



ఎలాంటి మార్పు లేదని ప్రకటించిన కేంద్ర ఆర్థిక శాఖ

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30(వెలుతురు) : చిన్న మొత్తాల పొదుపు పథకాలపై పెట్టుబడి పెట్టే వారికి కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. 2026-27 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి (అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31, 2026 వరకు) వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీంతో గత త్రైమాసికంలో అమలైన వడ్డీ రేట్లే మరో మూడు నెలల పాటు కొనసాగనున్నాయి. ఈ నిర్ణయంతో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)పై వడ్డీ రేటు 7.1 శాతం వద్ద స్థిరంగా ఉండనుంది. ఇక సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్‌సీఎస్ఎస్), సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) పథకాలపై అత్యధికంగా 8.2 శాతం వడ్డీ లభించనుంది. అదేవిధంగా, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్ఎస్‌సీ)పై 7.7 శాతం, కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ)పై 7.5 శాతం వడ్డీ రేటు కొనసాగుతాయి. వీటితో పాటు పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లపై కూడా పాత వడ్డీ రేట్లే వర్తించనున్నాయి. ప్రభుత్వ సెక్యూరిటీల రాబడులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి త్రైమాసికానికోసారి ఈ వడ్డీ రేట్లను సమీక్షిస్తుంది. అయితే, దీనిపై తుది నిర్ణయం తీసుకునే అధికారం ప్రభుత్వం వద్దే ఉంటుంది. గతేడాది డిసెంబర్‌లో కొన్ని పథకాలపై వడ్డీ రేట్లను స్వల్పంగా సవరించినప్పటికీ, అప్పటి నుంచి మెజారిటీ పథకాలపై రేట్లను స్థిరంగానే కొనసాగిస్తున్నారు. ఎటువంటి రిస్క్ లేకుండా స్థిరమైన, ప్రభుత్వ హామీ కలిగిన రాబడిని ఆశించే పెట్టుబడిదారుల నుంచి ఈ చిన్న మొత్తాల పొదుపు పథకాలకు విశేష ఆదరణ లభిస్తోంది.

ఇంటర్నెట్ లేకుండానే

మొబైల్‌లో లైవ్ టీవీ!

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30(వెలుతురు): మొబైల్ ఫోన్‌లో లైవ్ టీవీ ఛానల్స్ చూడటానికి ఇకపై ఇంటర్నెట్ డేటా లేదా వైఫై అవసరం లేదు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం 'డైరెక్ట్-టు-మొబైల్' అనే సరికొత్త టెక్నాలజీని వాణిజ్యపరంగా అందుబాటులోకి తెచ్చేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఈ టెక్నాలజీ ద్వారా సిమ్ కార్డు, డేటా కనెక్షన్ లేకపోయినా నేరుగా మొబైల్‌లోనే టీవీ ప్రసారాలను వీక్షించవచ్చు. బ్రాడ్‌కాస్టింగ్, బ్రాడ్‌బ్యాండ్ కలయికతో పనిచేసే సాంకేతికత. దీని ద్వారా ఎలాంటి ఇంటర్నెట్ కనెక్షన్ లేకుండానే లైవ్ టీవీ, వీడియోలు, ఇతర మల్టీమీడియా కంటెంట్‌ను నేరుగా మొబైల్స్‌కు ప్రసారం చేయవచ్చు. ముఖ్యంగా ఇంటర్నెట్ సిగ్నల్స్ బలహీనంగా ఉండే గిరిజన, అటవీ, కొండ ప్రాంతాలు, మారుమూల గ్రామాల్లోని ప్రజలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రసార భారతి, ఐఐటీ కాన్పూర్, తేజస్ నెట్‌వర్క్స్ (గతంలో సాంఖ్య ల్యాబ్స్) సంయుక్తంగా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేశాయి. ఇప్పటికే దేశవ్యాప్తంగా 19కి పైగా నగరాల్లో ట్రయల్స్ విజయవంతంగా పూర్తయ్యాయి. వాణిజ్యపరమైన అమలు కోసం అక్టోబర్‌లో రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ జారీ చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. 470-582 స్పెక్ట్రమ్ బ్యాండ్‌లో ఈ ప్రసారాలు జరుగుతాయని, దీనివల్ల సెల్యులార్ నెట్‌వర్క్‌లకు ఎలాంటి అంతరాయం ఉండదని పరిశోధకులు స్పష్టం చేశారు. అయితే, ఈ టెక్నాలజీ విస్తృత వినియోగానికి కొన్ని సవాళ్లు ఉన్నాయి. 'డైరెక్ట్-టు-మొబైల్' ప్రసారాలను స్వీకరించేందుకు ఫోన్లలో 3.0 ప్రమాణాలకు అనుగుణమైన హార్డ్‌వేర్ ఉండాలి. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న చాలా స్మార్ట్‌ఫోన్లు దీనికి సపోర్ట్ చేయవు. మరోవైపు, ఈ టెక్నాలజీ వల్ల తమ డేటా ఆదాయానికి గండి పడుతుందని టెలికాం కంపెనీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

భారత్‌లోని ప్రతి ముస్లిం

పూర్వీకులు రాముడు, కృష్ణుడే

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30(వెలుతురు): యోగా గురు బాబా రాందేవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలోని ముస్లింలందరూ మతం మారినవారేనని, శ్రీరాముడు, శ్రీకృష్ణులను తమ పూర్వీకులుగా గుర్తించాలని వ్యాఖ్యానించారు. బుధవారం మథురలో ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో ఏ రాజకీయ పార్టీ కూడా ముస్లింలకు స్వతంత్ర రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఆశించడం లేదని, వారిని కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయంటూ మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై రాందేవ్ స్పందించారు. "మన ప్రాచీన రుషులు, శ్రీరామకృష్ణులు తమ పూర్వీకులేనని ముస్లిం సోదరులందరూ గుర్తించాలి. తమ మూలాలతో అనుసంధానమైతే వారు ఎన్నటికీ బలహీనంగా భావించరు" అని రాందేవ్ పేర్కొన్నారు. హిందూ-ముస్లింలు ఐక్యంగా ఉంటేనే దేశం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. ఇదే తరహా వ్యాఖ్యలను గతంలో బీజేపీ మైనారిటీ మోర్చా జాతీయ అధ్యక్షుడు జమాల్ సిద్ధిఖీ, ఉత్తరప్రదేశ్ మంత్రి ఆనంద్ స్వరూప్ శుక్లా కూడా చేసిన సందర్భాలు ఉన్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన 'శివుడు పేదల దేవుడు, రాముడు ధనికుల దేవుడు' అనే వ్యాఖ్యలపై కూడా రాందేవ్ స్పందించారు. సనాతన ధర్మంలో కులం, వర్గం పేరుతో కొందరు విభేదాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. రాముడు, కృష్ణుడు, శివుడు, హనుమంతుడు అందరూ ఒక్కటేనని, దేవుడి పేరుతో గందరగోళం సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు.

ఐసీఐసీఐ బ్యాంకు సేవల్లో

సాంకేతిక అంతరాయం

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30(వెలుతురు): ప్రముఖ ప్రైవేటు రంగ దిగ్గజం ఐసీఐసీఐ బ్యాంక్ సేవల్లో సాంకేతిక అంతరాయం ఏర్పడింది. దీనివల్ల బ్యాంకు ఖాతాదారులు, ప్రధానంగా మొబైల్ యాప్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని కస్టమర్లు ఈ సమస్యపై సోషల్ మీడియా వేదికగా తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం నుంచి ఈ సాంకేతిక సమస్య తలెత్తినట్లు సమాచారం. మొబైల్ యాప్‌లోకి లాగిన్ అవ్వడానికి ప్రయత్నిస్తే, 'కస్టమర్ కేర్‌ను సంప్రదించండి' అనే సందేశం కనిపిస్తోందని పలువురు యూజర్లు పేర్కొంటున్నారు. మొబైల్ బ్యాంకింగ్, లాగిన్ వంటి కీలక సేవలు నిలిచిపోవడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. సాంకేతిక సమస్యలను పర్యవేక్షించే డౌన్‌డిటెక్టర్ సైతం ఐసీఐసీఐ బ్యాంకు సేవలపై ఫిర్యాదులు భారీగా పెరిగాయని ధ్రువీకరించింది. అయితే, పెద్ద సంఖ్యలో ఖాతాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, ఈ అంతరాయంపై ఐసీఐసీఐ బ్యాంక్ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. సమస్యకు గల కారణాలు, సేవలు ఎప్పుడు పునరుద్ధరిస్తారనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతానికి ఈ సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రత్యామ్నాయ బ్యాంకింగ్ మార్గాలను ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

జగన్, మమత, పవార్ కాంగ్రెస్‌లోకి తిరిగి రావాలి

-కాంగ్రెస్‌ను వీడిన వారంతా వెనక్కి రావాలి
-రేవంత్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవు
ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యలు

హైదరాబాద్, సెప్టెంబర్ 30(వెలుతురు): వైసీపీ అధినేత జగన్ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరే అవకాశాలున్నాయంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేపుతున్నాయి. జగన్, మమతా బెనర్జీ, శరద్ పవార్ వంటి కాంగ్రెస్ పార్టీ మాజీ నేతలు తిరిగి సొంత గూటికి రావాలని ఆయన పిలుపునిచ్చారు. వారంతా పార్టీలోకి వస్తే అందరికంటే తానే ఎక్కువ సంతోషిస్తానని అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్ 2026లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డితో కలిసి పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకున్న భట్టి... జగన్‌తో నేరుగా పనిచేయకపోయినా, పాత నేతలంతా తిరిగి వస్తే దేశాన్ని, పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేసినవారవుతారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నేతలను కులం కోణంలో చూడకూడదని, తామిద్దరం ఐక్యంగా, సమష్టి నిర్ణయాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నామని వివరించారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వంపై భట్టి తీవ్ర విమర్శలు చేశారు. తాము చెల్లించే ప్రతి రూపాయి పన్నుకు బదులుగా తెలంగాణకు కేవలం 43 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోందని మండిపడ్డారు. ఇదే సమయంలో, ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయని, ఇది బీజేపీకి లబ్ధి చేకూర్చేలా ఉందని ఆరోపిస్తూ... చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలను ఆయన సమర్థించుకున్నారు. ఇవి ఉచితాలు కావని, పేదలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చి, వారి కొనుగోలు శక్తిని పెంచడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే చర్యలని స్పష్టం చేశారు.

రష్యా సైన్యంలో చేరొద్దు..

అది చాలా ప్రమాదకరం

భారతీయులకు కేంద్రం తీవ్ర హెచ్చరిక

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30(వెలుతురు):: రష్యా సైన్యంలో చేరడం అత్యంత ప్రమాదకరమని, అటువంటి నిర్ణయాలు తీసుకోవద్దని భారత ప్రభుత్వం తన పౌరులను మరోసారి గట్టిగా హెచ్చరించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో, ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రాణాలను పణంగా పెట్టవద్దని సూచించింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. గత రెండేళ్లుగా హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ, కొందరు భారతీయులు రష్యా సైన్యంలో చేరుతున్నట్లు నివేదికలు అందుతున్నాయని విదేశాంగ శాఖ పేర్కొంది. అధిక ఆదాయం వస్తుందన్న ఆశతో కొందరు స్వచ్ఛందంగా రష్యా సైన్యంలో చేరి, ఆ తర్వాత సమస్యలు ఎదురైనప్పుడు భారత ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తున్నారని వివరించింది. ఇది తీవ్ర ఆందోళన కలిగించే ధోరణి అని, ఇలాంటి చర్యలను ప్రభుత్వం ఏమాత్రం ప్రోత్సహించబోదని స్పష్టం చేసింది. తాత్కాలిక ఆర్థిక ప్రయోజనాల కోసం కొందరు భారతీయులు తమ భారత పౌరసత్వాన్ని వదులుకుని, రష్యా పాస్‌పోర్ట్ పొంది మరీ అక్కడి సైన్యంలో చేరుతున్న ఉదంతాలు తమ దృష్టికి వచ్చాయని విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి చర్యల వల్ల తలెత్తే ప్రాణాపాయ పరిస్థితులను పౌరులు గమనించాలని హితవు పలికింది. అనధికారిక ఏజెంట్లు, కొన్ని సంస్థలు సైతం అక్రమంగా రిక్రూట్‌మెంట్లు చేస్తున్నాయని, ఇటువంటి ఉద్యోగ ఆఫర్ల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని పౌరులకు విజ్ఞప్తి చేసింది. రష్యా సైన్యంలో ఉన్న భారతీయుల భద్రతతో పాటు, వారిని త్వరగా స్వదేశానికి రప్పించేందుకు రష్యా ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. ఇప్పటివరకు 139 మంది భారతీయులను సురక్షితంగా వెనక్కి రప్పించామని, మిగిలిన సుమారు రెండు డజన్ల మందిని కూడా రప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని విదేశాంగ శాఖ వెల్లడించింది.

శంషాబాద్‌లో విమానానికి

తప్పిన పెను ప్రమాదం

హైదరాబాద్, సెప్టెంబర్ 30(వెలుతురు): శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం తృటిలో పెను ప్రమాదం తప్పింది. విజయవాడకు బయలుదేరిన ఓ విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో, టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పైలట్ దానిని అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఈ హఠాత్పరిణామంతో విమానంలోని ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే.. 591 ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం 45 మంది ప్రయాణికులతో శంషాబాద్ నుంచి విజయవాడకు బయలుదేరింది. విమానం గగనతలానికి ఎగిరిన కొద్దిసేపటికే సాంకేతిక సమస్య తలెత్తినట్లు పైలట్ గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన ఆయన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) అధికారులకు సమాచారం అందించారు. వారి అనుమతితో విమానాన్ని తిరిగి శంషాబాద్ విమానాశ్రయానికి మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు. విమానం క్షేమంగా ల్యాండ్ అవ్వడంతో అటు ప్రయాణికులు, ఇటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నారని, ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదని విమానాశ్రయ వర్గాలు ధ్రువీకరించాయి. అనంతరం సాంకేతిక బృందం విమానాన్ని తనిఖీ చేసి మరమ్మతులు ప్రారంభించింది. ప్రయాణికులను ప్రత్యామ్నాయ విమానంలో విజయవాడకు పంపేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎయిర్‌లైన్స్ యాజమాన్యం వెల్లడించింది.

కేసీఆర్ కట్టినవాటికి రేవంత్ రిబ్బన్లు కట్

హైదరాబాద్, సెప్టెంబర్ 30(వెలుతురు): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ఒక 'రిబ్బన్ కటింగ్ సీఎం' అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్మించిన కట్టడాలకే రేవంత్ రెడ్డి రిబ్బన్లు కత్తిరిస్తున్నారని ఆరోపించారు. "కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని చెప్పిన రేవంత్, ఇప్పుడు ఆయన కట్టిన వాటినే ప్రారంభిస్తున్నారు. కరీంనగర్ కలెక్టరేట్ కేసీఆర్ ఆనవాళ్లు కాదా?" అని కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. సిరిసిల్లలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన సభకు ప్రజల నుంచి స్పందన లేదని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆయన ఓ సవాల్ విసిరారు. సిరిసిల్లలో ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన అభివృద్ధిలో కనీసం 10 శాతం అయినా తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో చేసి చూపించాలని అన్నారు. ముఖ్యమంత్రి సొంత గ్రామంలోనే కరెంట్ సరఫరా సరిగా లేదని ఎద్దేవా చేశారు. "తెలంగాణలో కాంగ్రెస్ తల్లిని నిలబెట్టారు. రెండేళ్లలో మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారు. అప్పుడు కాంగ్రెస్ తల్లిని ప్యాక్ చేసి గాంధీ భవన్‌కు పంపుతాం" అని కౌశిక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

రాజధాని నిర్మాణానికి నిధులు రాకుండా

అడ్డుకునేందుకు ప్రపంచబ్యాంకుకు లేఖ

విజయవాడ, సెప్టెంబర్ 30 (వెలుతురు): రాజధాని నిర్మాణానికి నిధులు రాకుండా అడ్డుకునేందుకు ప్రపంచబ్యాంకుకు లేఖలు రాశారు. చెరుకు తోటలు తగలబెట్టారు. నానా విన్యాసాలు చేశారు. మూడు రాజధానులని, అమరావతి శ్మశానమని వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధత వచ్చిన రోజే మావిగన్ అంటూ కొత్త ఆటలు మొదలు పెట్టారు అంటూ వైఎస్ఆర్ పార్టీ తీరుపై విరుచుకుపడ్డారు ముఖ్యమంత్రి చంద్రబాబు. విజయవాడలోని సింగ్ నగర్‌లో మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో నిర్వహించిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. లబ్ధిదారు మహిళలకు వేదికపై పట్టాలు అందించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఇంక ఏమన్నారంటే... పేవరికి ఇష్టం ఉన్నా లేకపోయినా అమరావతి అత్యుత్తమ రాజధాని నగరంగా తయారవుతుంది. విజయవాడకు, అమరావతికి అందం తెచ్చిపెట్టేది నీళ్లే. ఇది బ్లూ సిటీ, 50 శాతం పచ్చదనంతో కళకళలాడేలా నగర నిర్మాణం జరుగుతోంది. రాజధాని అమరావతిలో వినియోగించే విద్యుత్ అంతా గ్రీన్ ఎనర్జీనే. నెట్ జీరోగా నగరాన్ని తీర్చిదిద్దుతున్నాం విజయవాడ, గుంటూరులో భూములకు విలువ పెరిగింది. ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్ల ద్వారా కనెక్టివిటీ పెరుగుతుంది. బుల్లెట్ ట్రైన్ సహా, 4 లేన్ రైల్వే లైన్ వస్తుంది. అమరావతి-విజయవాడ-గుంటూరు ఒకే నగరంగా తయారవుతాయి. మన విజయవాడ ప్రపంచంలోని వెయ్యి నగరాల్లో చోటు సంపాదించింది. నాణ్యమైన జీవన ప్రమాణాలు, మానవ వనరులు, పర్యావరణం లాంటి అంశాల్లో విజయవాడ, గుంటూరు, నెల్లూరు, విశాఖ చోటు సంపాదించాయి. విజయవాడ నగరంలో కాలుష్యం లేకుండా వాటర్ స్ప్రేయింగ్ చేయిస్తున్నాం. విజయవాడ ఎయిర్ పోర్టులో కొత్త టెర్మినల్ తో అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నాం. మన పక్కనే ఉన్న మచిలీపట్నంలో గోవాషిప్ యార్డు షిప్ బిల్డింగ్ సెంటర్ నిర్మిస్తోంది. రూ. 8 వేల కోట్ల పెట్టుబడులతో ఈ నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు చేస్తుంది. ప్రకాశం బ్యారేజి ఎగువన దిగువన వైకుంఠపురం, చోడవరం దగ్గర బ్యారేజీలను నిర్మించి నీటిని నిల్వచేస్తాం. అమరావతికి కనెక్టివిటీ పెరిగేలా వెస్ట్ బైపాస్ తో పాటు మరో బ్రిడ్జి కూడా నిర్మాణం చేస్తాం. రూ. 50 వేల కోట్లతో పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలు మొదలు పెట్టాం. గ్రామీణ ప్రాంతాల్లో రూ. 11 వేల కోట్లతో పనులు ప్రారంభించాం. ఒక్క కియా ప్రాజెక్టు అనంతపురంలో, వెలిగొండ మార్కాపురంలో, భోగాపురం విజయనగరంలో మార్పులు తీసుకువస్తున్నాయి. అమరావతి ఈ ప్రాంతంలో భూముల రేట్లు పెరిగాయి. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్, రైల్ నెట్వర్క్‌లు పూర్తౌ అవకాశాలను అందిపుచ్చుకోవాలి. 2019-24 మధ్య కాలంలో విభజన కంటే ఎక్కువగా రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. ఇప్పుడు ఆ కష్టనష్టాలను అధిగమించి వికాసం వైపు మనం ముందడుగు వేస్తున్నాం ప్రతీ అడుగు స్వర్ణాంధ్ర సాధన దిశగా వేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఇక ఎవరి వల్లా రాష్ట్రం నష్ట పోకూడదనే కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపటమే లక్ష్యంగా మేం పనిచేస్తున్నాం. మంచి చేసే ప్రభుత్వాన్ని గుర్తించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజా బలమే శ్రీరామ రక్షగా 2024లో మేం అధికారంలోకి వచ్చాం. గొడ్డలి పార్టీని చిత్తుగా ఓడించి శాశ్వతంగా సమాధి చేయాలని కోరుతున్నా ప్రభుత్వం చేసిన మంచి గురించి ప్రజలు సామాజిక మాధ్యమాల్లో పంచుకోవాలి. పేటిఎం బ్యాచ్‌ల రీల్స్‌తో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. లబ్దిపొందిన వారంతా అనుభవాలు పంచుకుంటే సోషల్ మీడియా బద్దలవుతుంది. గతంలో సీఈ ఓ సీఎం అని పిలిచినా నాకు కలగని ఆనందం వాటర్ మాన్ అంటూ చేసిన వ్యాఖ్యతో కలిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, ఎంపీ శివనాథ్, ఉమ్మడి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళలకు మళ్లీ

చదువుకునే అవకాశం

-ఆగిపోయిన చదువును కొనసాగించండి
-ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయండి : మంత్రి సీతక్క

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 30: మహిళలు ఏ కారణంతోనైనా తమ చదువును మధ్యలో ఆపేసి ఉంటే, మళ్లీ చదువుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మహిళలను కేవలం ఆర్థికంగా మాత్రమే కాకుండా విద్య, నైపుణ్య రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. తన జీవితమే ఇందుకు ఉదాహరణ అని, వివిధ కారణాలతో నిలిచిపోయిన తన చదువును తిరిగి కొనసాగించకపోయి ఉంటే నేడు ఈ స్థాయిలో ఉండే అవకాశం ఉండేది కాదని ఆమె అన్నారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ద్వారా ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఇంటి దగ్గర నుంచే 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యను కొనసాగించే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. కుటుంబ బాధ్యతలు, పనులు చూసుకుంటూనే మహిళలు చదువును కొనసాగించవచ్చని చెప్పారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క కోరారు. 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమం ద్వారా లక్షలాది మంది మహిళలు చదవడం, రాయడం, లెక్కలు చేయడం నేర్చుకున్నారని, వారిలో అనేక మంది ఉల్లాస్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. అక్షరాస్యత సాధించిన మహిళలకు ఇకపై 10వ తరగతి పరీక్షలు రాసే అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. "మహిళలు చదువుకుంటే వారికి మరిన్ని ఆర్థిక అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. విద్య మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. అందుకే అక్కచెల్లెమ్మలంతా 10వ తరగతి పరీక్షలు రాసేందుకు ముందుకు రావాలి" అని మంత్రి పిలుపునిచ్చారు. దగ్గరలోని మీ సేవా కేంద్రాలు, టాస్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం ప్రతి మండలం నుంచి కనీసం 100 మంది మహిళలు 10వ తరగతి పరీక్షలు రాసేలా ప్రోత్సహించాలని అధికారులను, ప్రజాప్రతినిధులను మంత్రి కోరారు. "చదువుకు వయసుతో సంబంధం లేదు. 14 ఏళ్లైనా, 40 ఏళ్లైనా చదువును కొనసాగించవచ్చు. చదువుకోవాలనే ఆసక్తి ఉన్న ప్రతి మహిళకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఒక్క అడుగు ముందుకు వేస్తే చాలు.. ఆగిపోయిన చదువును మళ్లీ కొనసాగించవచ్చు. మీ కోసం వచ్చిన ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని చదువును పూర్తి చేసుకోండి. మీ చదువు మీకు మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది" అని మంత్రి సీతక్క అన్నారు. ఆగిపోయిన చదువును మళ్లీ ప్రారంభించి, విద్యతో కొత్త అవకాశాలకు బాటలు వేసుకోవాలని మహిళలకు మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

గ్రీన్ ఎనర్జీ కోసం
కేంద్రం కొత్త పథకం

దేశంలో పర్యావరణ హితమైన హరిత ఇంధన (గ్రీన్ ఎనర్జీ) రంగాన్ని మరింత వేగంగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించే ఉద్దేశంతో 'పీఎం ధార' పథకానికి కేంద్రం అధికారికంగా ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణను కాపాడుతూ, ఇంధన అవసరాలను తీర్చడంలో ఈ పథకం ఒక మైలురాయిగా నిలవనుంది.

నిర్దేశిత లక్ష్యాలు: 2030, 2035 నాటికి భారీ గ్రీన్ ఎనర్జీ సామర్థ్యం
ఈ మెగా ప్రాజెక్టు ద్వారా భవిష్యత్తు ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుంది. ఇందులో భాగంగా రాబోయే కాలంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని భారీగా పెంచనున్నారు. 2030 నాటికి దేశంలో ఏకంగా 500 గిగావాట్ల క్లీన్ ఎనర్జీని సాధించాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఆ తర్వాత 2035 నాటికి ఈ సామర్థ్యాన్ని మరింత పెంచి ఏకంగా 900 గిగావాట్లకు చేర్చాలని కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది.

రూ. 1.86 లక్షల కోట్లతో మెగా ప్రాజెక్ట్: కేంద్ర ప్రభుత్వ భారీ వాటా
ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును అత్యంత భారీ బడ్జెట్‌తో కేంద్రం చేపట్టనుంది. దీని కోసం మొత్తం రూ. 1,86,405 కోట్లతో ఈ మెగా ప్రాజెక్టును అమలు చేయనున్నారు. ఈ మొత్తం బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వ వాటా కింద రూ. 54,082 కోట్లను కేటాయించడం జరిగింది. ఈ నిధులతో దేశవ్యాప్తంగా క్లీన్ ఎనర్జీ మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి చెందనున్నాయి.

రైతున్నలకు కేంద్రం
భారీ బంపర్ గిఫ్ట్..
సింహభాగం డబ్బులు ఈ రాష్ట్రానికే

వ్యవసాయ రంగంలో ప్రతి అన్నదాత కష్టానికి తగిన ప్రతిఫలం దక్కాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం మరో చారిత్రక నిర్ణయం తీసుకుంది. మార్కెట్‌లో ధరలు పడిపోయి రైతులు నష్టపోకుండా ఉండేందుకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కీలక ముందడుగు వేశారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2026-27 కోసం దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పప్పుధాన్యాలు, నూనెగింజలను కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి భారీ మొత్తాన్ని ఆమోదించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రైతుల సంక్షేమం, వారి ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఉత్తరప్రదేశ్‌కు సింహభాగం.. ప్రకటించిన నిధుల్లో అత్యధికంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి పెద్దపీట వేశారు. యూపీలో దాదాపు రూ. 3,992.57 కోట్ల విలువైన వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా రూ. 3,937.70 కోట్ల విలువైన 4,66,000 మెట్రిక్ టన్నుల కందులు, అలాగే రూ. 54.87 కోట్ల విలువైన 6,250 మెట్రిక్ టన్నుల పెసర్లను నేరుగా ఎంఎస్‌పీ ధరకు సేకరించనున్నారు. ఈ నిర్ణయం వల్ల యూపీలోని వేలాది మంది రైతులకు మార్కెట్ ధరల నుంచి రక్షణ లభించనుంది. ాశ్రీంశీ =ఖుస కేంద్ర మంత్రితో సీఎం రేవంత్ భేటీ! ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు స్పెషల్ టీం కర్ణాటక, తెలంగాణ రైతులకు కూడా భారీ ఊరట కేవలం ఉత్తరప్రదేశ్‌కే కాకుండా కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కోట్లాది రూపాయల కొనుగోళ్లకు ఆమోదం తెలిపారు. కర్ణాటకలో రూ. 1,107 కోట్ల విలువైన పంటల కొనుగోలుకు పీఎస్ఎస్ (ూూ) కింద అప్రూవల్ లభించింది. ఇందులో సోయాబీన్, పెసర్లు, పొద్దుతిరుగుడు పంటలు ఉన్నాయి. ఇక తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి రూ. 448.42 కోట్ల విలువైన కొనుగోళ్లకు కేంద్రం అనుమతిచ్చింది. ఇందులో సుమారు 62,000 మెట్రిక్ టన్నుల సోయాబీన్, 10,766 మెట్రిక్ టన్నుల పెసర్లు మద్దతు ధరకు సేకరించనున్నారు. 37 వేల కోట్లతో కేంద్రం కొత్త పథకం, రైతన్నలకు భారీ గుడ్ న్యూస్ దేశాన్ని స్వయంసమృద్ధి వైపు నడిపించే దిశగా అడుగులు ఈ సందర్భంగా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. పప్పుధాన్యాలు, నూనెగింజల ఉత్పత్తిలో భారత్‌ను ఆత్మనిర్భర్ సాధించేలా చేయడమే లక్ష్యంగా ఈ కొనుగోళ్లు దోహదపడతాయని తెలిపారు. మార్కెట్‌లో కృత్రిమ కొరతలు రాకుండా, దళారీ వ్యవస్థకు తావులేకుండా పారదర్శకమైన విధానంలో ఈ కొనుగోళ్లు జరుగుతాయని భరోసా ఇచ్చారు. కొనుగోలు చేసిన పంటలకు సంబంధించిన డబ్బులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకే జమ చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోదీ కీలక చర్చలు

-వాణిజ్యం, రక్షణ, ఇంధన రంగాలపై ఫోన్లో విస్తృత సమీక్ష!

భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం అత్యంత ప్రాధాన్యత కలిగిన ఫోన్ సంభాషణ జరిగింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న తాజా పరిణామాల నేపథ్యంలో ఇరు దేశాల అగ్రనేతలు ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృతంగా సమీక్షించారు. అధ్యక్షుడు ట్రంప్‌తో ఫలప్రదమైన చర్చలు జరిగాయని ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా అధికారికంగా వెల్లడించారు. భారత్, అమెరికా మధ్య పరస్పర వాణిజ్యం, రక్షణ బలోపేతం, స్వచ్ఛ ఇంధన వనరులు, కీలక అధునాతన సాంకేతిక రంగాలలో సహకారాన్ని మరింత విస్తరించడంపై ఇద్దరు నేతలు దృష్టి సారించారు. ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు నడిపించేందుకు పరస్పర సమన్వయంతో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. అంతర్జాతీయ వాణిజ్య చర్చలు, ప్రాంతీయ భద్రతా వ్యవహారాలు కొనసాగుతున్న తరుణంలో ఈ ఫోన్ కాల్ చర్చ జరగడం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆసక్తి రేకెత్తించింది. ద్వైపాక్షిక సంబంధాల్లో కీలకమైన భద్రతా ఒప్పందాల అమలుపై నేతలిద్దరూ సమాలోచనలు జరిపారు. సైనిక రంగంలో పరస్పర భాగస్వామ్యాన్ని పెంపొందించడం, ఇరు దేశాల రక్షణ పరిశ్రమల అనుసంధానాన్ని వేగవంతం చేయడంపై చర్చించారు. రక్షణ రంగంతో పాటు అత్యాధునిక సాంకేతికతల బదిలీ, కృత్రిమ మేధ, పరిశోధనలలో సంయుక్తంగా అడుగులు వేయడంపై ఏకాభిప్రాయం వ్యక్తమైంది. ఇంధన రంగంలో దేశ భద్రతను పటిష్టం చేసుకుంటూనే వాణిజ్య విస్తరణకు ఉన్న అవకాశాలను ఇరు దేశాలు సమీక్షించాయి. ప్రపంచ చమురు మార్కెట్ ఒడిదుడుకులు, సహజ వనరుల సరఫరాలో స్థిరత్వాన్ని సాధించేందుకు పరస్పర సహకారం కొనసాగించాలని ఇరు పక్షాలు నిర్ణయించుకున్నాయి. ఆర్థిక ప్రయోజనాలే లక్ష్యంగా వాణిజ్య సుంకాలు, మార్కెట్ భాగస్వామ్యంపై ఉన్న సవాళ్లను సామరస్యంగా పరిష్కరించుకోవాలని భావించారు. సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని (కాంప్రిహెన్సివ్ గ్లోబల్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్) నూతన శిఖరాలకు చేర్చేందుకు నిరంతర సంప్రదింపులు కొనసాగించాలని ఇరువురు నేతలు నిర్ణయించారు. ప్రపంచ శాంతి, ప్రాంతీయ సుస్థిరత కోసం ఇరు దేశాల బలమైన మైత్రి ఎంతో కీలకమని నేతలు అభిప్రాయపడ్డారు. గ్లోబల్ సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ, పారిశ్రామిక స్థాయిలలో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

అక్టోబర్ 2 నుంచి 'సేవ్ డెమొక్రసీ మార్చ్'

ఇండియా కూటమి కీలక నిర్ణయం
దేశంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలపై, అలాగే ఎన్నికల సంఘం (ఙజ×) అనుసరిస్తున్న ఏకపక్ష ధోరణిపై ప్రతిపక్ష 'ఇండియా' కూటమి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆ కూటమి నిర్ణయించింది.

'సేవ్ డెమొక్రసీ మార్చ్' షెడ్యూల్ మరియు కార్యాచరణ
ప్రభుత్వ మరియు ఎన్నికల సంఘం వైఖరిని నిరసిస్తూ అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 8 వరకు దేశవ్యాప్తంగా 'సేవ్ డెమొక్రసీ మార్చ్' (ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్ర) నిర్వహించనున్నారు. ఈ ఉద్యమంలో భాగంగా అక్టోబర్ 6వ తేదీన ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ) కార్యాలయాన్ని ముట్టడించేందుకు ఇండియా కూటమి శ్రేణులు సిద్ధమవుతున్నాయి. అలాగే, నవంబర్ 1వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలో ఒక భారీ బహిరంగ సభను నిర్వహించి తమ నిరసన గళాన్ని మరింత ఉధృతం చేయనున్నారు.

మల్లికార్జున ఖర్గే ప్రధాన డిమాండ్లు

ఈ ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తూ ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వం మరియు ఎన్నికల సంఘంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రస్తుత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఙువీ) స్థానంలో మళ్లీ పాత పద్ధతి అయిన బ్యాలెట్ పేపర్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా, సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే పదవి నుండి తొలగించాలని, ఈవీఎంల దుర్వినియోగంపై సమగ్రమైన ఉన్నత స్థాయి విచారణ జరపాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు.

సీఈసీని తొలగించాల్సిందే
-ఇండి కూటమి తీర్మానం..!

ప్రత్యేక ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల సంఘంలో నెలకొన్న విభేదాలు, సీఈసీ జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు, వీటిపై ఇండియన్ ఎక్స్ ప్రెస్ కథనం తర్వాత తప్పు అంగీకరిస్తున్నట్లుగా ఈసీ తీసుకుంటున్న నిర్ణయాలపై ఇవాళ ఢిల్లీలో సమావేశమైన విపక్ష ఇండియా కూటమి సుదీర్ఘంగా చర్చించింది. అనంతరం సీఈసీ జ్ఞానేష్ కుమార్ ను తొల గించాల్సిందేనంటూ ఇండియా కూటమి ఓ తీర్మానం చేసింది. ఈ భేటీకి దూరం గా ఉన్న విపక్ష పార్టీలు డీఎంకే, ఆప్ కూడా ఈ డిమాండ్ కు మద్దతిచ్చాయి. సీఈసీతో పాటు టార్గెట్ అవుతున్న సుప్రీం..! ఇద్దరు జడ్జీల వ్యాఖ్యలతో..! ఎస్ఐఆర్ ప్రక్రియలో చోటుచేసుకున్న అక్రమాలపై చర్చించడంతో పాటు ఈసీకి వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉమ్మడి ఆందోళన కోసం కీలకమైన కార్యాచరణ ప్రణాళి కను ఖరారు చేసేందుకు ఇవాళ ఇండియా కూటమి పార్టీలు సమావేశమయ్యాయి. ఇందులో సీఈసీని తొలగించేందుకు లోక్‌సభ, రాజ్యసభలలో తీర్మానాన్ని ప్రవేశ ెట్టడానికి ఒక ముసాయిదా నోటీసు సిద్ధం చేశారు. చర్చల సమయంలో వివిధ పార్టీల నాయకులు తమ అభిప్రాయాలు చెప్పారు. ఈసీ, సీఈసీ కుమార్తె కేసుల్లో సుప్రీం జడ్జి తీర్పులు- ఈసీ లాయర్‌గా కొడుకు..! కాంగ్రెస్ ఛీఫ్ మల్లికార్జున్ ఖర్గే, విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు జైరాం రమేష్, కేసీ వేణు గోపాల్, అలాగే టీఎంసీ నేతలు మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీ, ఎస్పీ, సీపీఐ, సీపీఎం, ఎన్సీపీ (ఎస్పీ), శివసేన (యూబీటీ) పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు.

సర్‌లో ఓట్లు ఎలా తీసేశారంటే ? ఫారం 7 అస్త్రం..!

దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియలో ఓట్లను భారీ ఎత్తున తొలగిస్తున్నారు. ఇలా ఇప్పటివరకూ తొలగించిన ఓట్ల సంఖ్య 13 కోట్లకు పైమాటే అని నివేదికలు చెప్తున్నాయి. ఈ ఓట్ల తొలగింపుపై విపక్షాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా కోర్టులు సైతం జోక్యానికి నిరాకరిస్తున్న సందర్భాలు బెంగాల్ వంటి రాష్ట్రాల్లో చూశాం. ఈ నేపథ్యంలో తాజాగా బయటపడ్డ ఈసీ విభేదాల తర్వాత ఎస్ఐఆర్ విషయంలో జరిగిన అక్రమాలను ఇండియన్ ఎక్స్ ప్రెస్ ఒక్కొక్కటిగా బయటపెడుతోంది. ఇదే క్రమంలో అక్రమ ఓట్ల తొలగింపులు ఎలా జరిగాయన్నది తాజాగా వెల్లడించింది. 13 కోట్ల మంది ఔట్- విపక్షాలు ఎన్నికలు బహిష్కరించాలి- మాజీ హోం కార్యదర్శి లేఖ..! ఫామ్ 7తో ఓట్ల తొలగింపులు మాజీ కేంద్ర హోంశాఖ కార్యదర్శి, మాజీ కేంద్రమంత్రి కూడా అయిన ఆర్కే సింగ్ ఇండియన్ ఎక్స్ ప్రెస్ బయటపెట్టిన విషయాల్ని ఎక్స్ లో ట్వీట్ చేశారు. ప్రక్రియలో నిజమైన ఓటర్ల పేర్లను తొలగించడానికి జరుగుతున్న కుట్రలకు సంబంధించిన మరో విషయాన్ని 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' వెల్లడించిందంటూ ఆయన ట్వీట్ చేశారు. ఒక రాజకీయ పార్టీ (సాక్ష్యాధారాలు బీజేపీ వైపు సూచిస్తున్నాయి) నియోజకవర్గాల్లో కొంతమంది వ్యక్తులను నియమించిందని, ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసిన లేదా భవిష్యత్తులో వేయగల ఓటర్ల నమోదుపై అభ్యంతరాలు దాఖలు చేయడమే వారి పని అని ఈ పరిశోధనలో తేలిందన్నారు. ఒక వ్యక్తి రోజుకు 100 నుండి 200 వరకు 'ఫారం-7' దరఖాస్తులను దాఖలు చేస్తూ, వివిధ అవాస్తవ కారణాలతో (ప్రధానంగా వారు దరఖాస్తులో పేర్కొన్న చిరునామాలో నివసించడం లేదని లేదా వారు చనిపోయారని చెబుతూ) ఓటర్ల నమోదును వ్యతిరేకిస్తుంటారని తెలిపారు. ఢిల్లీ నుంచే ఈసీ ఓట్ల చోరీ ? రాష్ట్రాల్లో ఏమీ లేదా ? సుప్రీం ఆర్డర్ బేఖాతర్- మరో బిగ్ బాంబ్..! ఓటరుకు తెలియకుండానే.. ప్రతి ఫారం-7పై అభ్యంతరం తెలిపే వ్యక్తి సంతకం చేయాలి; కాబట్టి, అతను తన సొంత పేరుతో లేదా వివిధ కల్పిత పేర్లతో ఆ 100 ఫారమ్‌లపై సంతకం చేస్తాడన్నారు. వాస్తవానికి ఆ ఆరోపణలు అబద్ధమైనప్పటికీ, తాను చెబుతున్నది నిజమేనని అతను ధృవీకరణ పత్రం ఇస్తాడన్నారు. వాస్తవానికి అభ్యంతరం తెలిపే వ్యక్తి ప్రతి దరఖాస్తును స్వయంగా సమర్పించాల్సి ఉన్నప్పటికీ, అతను ఆ అభ్యంతరాలను గంపగుత్తగా ఎన్నికల నమోదు అధికారికి పంపుతాడన్నారు. తన పేరు నమోదుపై అభ్యంతరం వ్యక్తమైందన్న విషయం సంబంధిత ఓటరుకు తెలియదన్నారు. ఈఆర్వో అతనికి నోటీసు జారీ చేసినప్పటికీ, దాన్ని ఓటరుకు చేరవేసేందుకు తగిన శ్రద్ధ తీసుకోకపోవడం వల్ల అది అతనికి అందదని తెలిపారు. ఓటరు హాజరు కాకపోవడంతో, అతని పేరు ఓటర్ల జాబితా నుండి తొలగిస్తారన్నారు. ప్రజాస్వామ్యం బతకాలంటే..! కాబట్టి ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలని కోరుకునే సామాజిక కార్యకర్తలు రెండు పనులు చేయాలని ఆయన సూచించారు. 1. ఏం జరుగుతుందో ఓటర్లకు తెలియజేయాలని, ప్రతి సామాజిక కార్యకర్త, ప్రతి రాజకీయ పార్టీ ఈ పని చేయాలని కోరారు. అభ్యంతరాలు దాఖలైన సందర్భాల్లో ఈఆర్వోలు నోటీసులను జారీ చేసి, సంబంధిత వ్యక్తులకు అందజేశారో లేదో వారు తప్పక తనిఖీ చేయాలన్నారు. 2. అభ్యంతరం తెలిపే వ్యక్తులు దాఖలు చేసిన ఫారం-7లోని అనేక ధృవీకరణలు అవాస్తవమని తేలుతుందన్నారు. ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 31, బీఎన్ఎస్ లోని సెక్షన్లు 171, 227, 228, 229, 233, 234, 236 , 237 ప్రకారం ఇది నేరమన్నారు. ఎన్నికల నమోదు అధికారి విచారణ లేకుండా ఒక పేరును తొలగించినా, లేదా ధృవీకరణ లేకుండా తప్పుడు ప్రకటనను అంగీకరించినా, అతను ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 32, బీఎన్ఎస్ లోని సెక్షన్లు 49, 233, 237 కింద విచారణకు బాధ్యుడవుతాడన్నారు. దీనివల్ల ప్రభావితమైన ఓటర్లు, అభ్యంతరం తెలిపిన వారిపైనా, ఈఆర్ఓలపైనా క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఈ విషయంలో సామాజిక, రాజకీయ కార్యకర్తలు వారికి సహాయపడాలన్నారు. ఓటర్లు క్రిమినల్ కేసులు నమోదు చేయడం ప్రారంభించిన తర్వాత ఈ ఓటు దొంగతనం ఆగిపోతుందని ఆర్కే సింగ్ తెలిపారు.

ప్రధాని మోడీ డిగ్రీపై తేల్చేసిన గుజరాత్ హైకోర్టు..!

భారత ప్రధాని నరేంద్ర మోడీ ఏం చదివారో తెలుసుకునేందుకు గత దశాబ్దకాలంగా దేశంలో చాలా మంది ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో పలువురు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు కూడా చేస్తున్నారు. గతంలో ఓసారి కేంద్ర సమాచార ప్రధాన కమిషనర్ ప్రధాని మోడీ డిగ్రీ వివరాలు ఇవ్వాలంటూ అధికారులకు ఆదేశాలు కూడా ఇచ్చారు. కానీ ఆ ఆదేశాలు కూడా పని చేయలేదు. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ విద్యార్హతల వ్యవహారంపై గుజరాత్ హైకోర్టు ఇవాళ షాకింగ్ తీర్పు ఇచ్చిం ది. భారత ప్రధాన మంత్రి ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధి అయినందున, రాజ్యాంగ బద్ధమైన పదవికి ఆయన ఎన్నిక కావడంలో ఆయన విద్యా అర్హతలకు ఎటువంటి సంబంధం లేనందున, ఆయన విద్యా పట్టాలను బహిర్గతం చేయడంలో ఎటువంటి ప్రజా ప్రయోజనం లేదని గుజరాత్ హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సునీతా అగర్వాల్, జస్టిస్ డి.ఎన్.రే ధర్మాసనం.. వెలువరిం చిన తీర్పులో.. పిటిషనర్ కోరిన విద్యా డిగ్రీకి సంబంధించిన వ్యక్తిగత సమాచారం దేశ ప్రధాన మంత్రికి చెందినది అయినంత మాత్రాన, ఆ సమాచారం చట్టంలోని సెక్షన్ 8(1)(ఇ), (జె) కింద ఉన్న మినహాయింపులకు మినహాయింపు అయిన ప్రజా ప్రయోజనం లేదా విస్తృత ప్రజా ప్రయోజనం పరిధిలోకి దానంతట అదే వస్తుందని అర్థం కాదని స్పష్టం చేసింది.

దీపావళి టపాసులపై
సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు- !

నో బ్యాన్.. కానీ 24 గంటలూ..!

ఈ ఏడాది దీపావళి సందర్భంగా దేశవ్యాప్తంగా బాణాసంచా నిషేధం, అనుమతులు ఇచ్చే విషయంలో సుప్రీంకోర్టు ఇవాళ కీలక వ్యాఖ్యలు చేసింది. బాణసంచాపై పూర్తిగా నిషేధం విధిస్తే అది ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుందని, అలాగే నిరంతరాయంగా బాణసంచా కాల్చడానికి కూడా అనుమతించబోమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. బాణసంచాను ఏ సమయాల్లో కాల్చవచ్చో నిర్దేశించడం ద్వారా ఒక మధ్యేమార్గాన్ని కనుగొనాల్సిన అవసరం ఉందని జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ పీబీ వరాలేలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. ాశ్రీంశీ =ఖుస జజుజ ని తొలగించాల్సిందే-ఇండీ కూటమి తీర్మానం..! డీఎంకే, ఆప్ ట్విస్టులు ..! బాణాసంచా వాడకంపై నిషేధం విషయంలో దాఖలైన పిటిషన్లపై స్పందించిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. తాము ఈ విషయాన్ని చాలా స్పష్టంగా చెబుతున్నామని, తాము సంపూర్ణ నిషేధానికి అంగీకరించబోమని, అలాగే రోజుకు 24 గంటల పాటు బాణసంచా కాల్చడానికి కూడా అనుమతించబోమని స్పష్టం చేసింది. సంపూర్ణ నిషేధం ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుందని, ఇక రోజంతా వాటిని అనుమతించడం వల్ల వృద్ధులు, రోగులు, పిల్లలతో సహా ప్రతి జీవిపైనా తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపింది. మనం ఒక నిర్దిష్ట సమయాన్ని ఇవ్వగలిగే పరిష్కారాన్ని కనుగొనాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. =వశీఎవఅవస ఖీశీశ్రీ శీబ సీఈసీతో పాటు టార్గెట్ అవుతున్న సుప్రీం..! ఇద్దరు జడ్జీల వ్యాఖ్యలతో..! బాణాసంచాపై నిషేధంపై విచారణ సందర్భంగా.. అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి ఒక నోట్‌ను సమర్పించారు. సీఎస్ఐఆర్-ఎన్ఈఈఆర్ సిఫార్సు చేసిన నిర్దిష్ట తదుపరి తరం జాయిన్డ్ గ్రీన్ క్రాకర్స్ విషయంలో పరిమితమైన, షరతులతో కూడిన సడలింపును పరిగణించవచ్చని ధర్మాసనానికి తెలిపారు. ఈ బాణసంచా వర్తించే శబ్దం, ఉద్గారాలు, భద్రతా అవసరాలకు అనుగుణంగా ఉండాలి, కొన్ని షరతులకు లోబడి ఉండాలని పేర్కొన్నారు. ఈ నిర్దిష్ట బాణసంచాను సరైన లైసెన్స్ ఉన్న తయారీదారులు మాత్రమే తయారు చేస్తే, నిర్దేశించిన 125, 145 డెసిబల్స్ శబ్ద పరిమితికి లోబడి ఉంటే, నిషేధిత రసాయనాలను కలిగి ఉండకపోతే అనుమతించవచ్చని ఆ నోట్‌లో తెలిపారు. దీంతో బాణసంచాలో బేరియం వాడకానికి సంబంధించిన అంశాన్ని అక్టోబర్ 15న పరిశీలిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. గతేడాది దీపావళికి ముందు సంప్రదాయాలను పర్యావరణ, ఆరోగ్య సమస్యలతో సమతుల్యం చేసే లక్ష్యంతో కొన్ని షరతులతో, ఢిల్లీ , జాతీయ రాజధాని ప్రాంతంలో గ్రీన్ బాణసంచా అమ్మకం, వాడకానికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. అలాగే దీపావళికి ముందు రోజు, పండుగ రోజున నిర్దిష్ట గంటలకు మాత్రమే గ్రీన్ క్రాకర్ల వాడకం పరిమితం చేస్తామని కోర్టు స్పష్టం చేసింది.

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం..

రబీ పంటలకు మద్దతు ధర పెంపు

వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది రైతన్నలకు శుభవార్త చెబుతూ.. రాబోయే రబీ మార్కెటింగ్ సీజన్ (2027-28) కోసం ఆరు రకాల ప్రధాన రబీ పంటల కనీస మద్దతు ధరను పెంచుతూ కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన భేటీ అయిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది. అన్నదాతల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కేలా, వారి ఆదాయాన్ని మరింత పెంచేలా ఈ పెంపుదల ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఏ పంటకు ఎంత పెరిగింది? పెంచిన మద్దతు ధరల వివరాలను పరిశీలిస్తే.. కుసుమల (ఘుటటశ్రీశీషవతీ) పంటకు క్వింటాల్‌కు అత్యధికంగా రూ. 675 చొప్పున భారీగా పెంచారు. ఆ తర్వాత స్థానంలో ఆవాలు, రేప్‌సీడ్ ధరను క్వింటాల్‌కు రూ. 413 పెంచగా, మసూర్ (కంది/పప్పుధాన్యాలు) ధరకు రూ. 390, బార్లీకి రూ. 136, శెనగలకు రూ. 83 మేర మద్దతు ధరను పెంచారు. ఇక దేశంలో ప్రధాన ఆహార ధాన్యమైన గోధుమల మద్దతు ధరను క్వింటాల్‌కు రూ. 25 పెంచి రూ. 2,610కి చేర్చారు. తాజా పెంపుతో గోధుమ మద్దతు ధర రూ. 2,610కి, బార్లీ రూ. 2,286కి, శనగలు రూ. 5,958కి, మసూర్ రూ. 7,390కి, ఆవాలు రూ. 6,613కి, కుసుమలు రూ. 7,215 చొప్పున క్వింటాల్‌కు ఖరారయ్యాయి. ాశ్రీంశీ =ఖుస తెలంగాణ టాప్:

₹ ప్రతి క్వింటాల్

పంట	కనీస మద్దతు ధర RMS 2027-28	MSP లో పెరుగుదల (సంపూర్ణ)
గోధుమ	₹2,610	+₹25
బార్లీ	₹2,286	+₹136
శనగ	₹5,958	+₹83
మసూర్ (లెంటిల్)	₹7,390	+₹390
రేప్‌సీడ్ & ఆవాలు	₹6,613	+₹413
కుసుమ	₹7,215	+₹675

కేక పుట్టిస్తున్న లెక్కలు! ఉత్పత్తి వ్యయం కంటే ఎక్కువే లాభం.. పంటల మార్పిడికి ప్రోత్సాహం ఉత్పత్తి వ్యయం ఆధారంగానే ఈ మద్దతు ధరలను నిర్ణయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. దేశవ్యాప్తంగా సగటు ఉత్పత్తి వ్యయంతో పోలిస్తే గోధుమలకు 106 శాతం, ఆవాలకు 96 శాతం, మసూర్‌కు 92 శాతం, శనగలకు 59 శాతం, బార్లీకి 58 శాతం, కుసుమలకు 50 శాతం చొప్పున అదనపు లాభం రైతులకు దక్కేలా ఎంఎస్‌పీని ఫిక్స్ చేశారు. ముఖ్యంగా పప్పుధాన్యాలు, నూనెగింజల ఉత్పత్తిని పెంచేందుకు రైతులను ప్రోత్సహించడమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం తెలిపింది. గడిచిన పదేళ్ల కాలంలో రైతుల ఖాతాలకు రబీ పంటల కొనుగోళ్ల ద్వారా భారీ మొత్తంలో నిధులు జమ చేసినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. =వశీఎవఅవస ఖీశీశ్రీశీబ రైతున్నలకు కేంద్రం భారీ బంపర్ గిఫ్ట్.. సింహభాగం డబ్బులు ఈ రాష్ట్రానికే రూ. 2.79 లక్షల కోట్లతో ఇతర కీలక ప్రాజెక్టులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఈ సమావేశంలో కేవలం రబీ పంటల మద్దతు ధరలే కాకుండా, దేశాభివృద్ధికి సంబంధించిన ఇతర కీలక ప్రాజెక్టులకు కూడా కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. క్లీన్ ఎనర్జీ మౌలిక సదుపాయాలను మరింత విస్తరించేందుకు ఉద్దేశించిన 'పీఎం ధారా' (ౌవీ ఇనూ=ూ) కార్యక్రమానికి రూ. 1,86,405 కోట్లను కేటాయించారు. అలాగే, దేశ రాజధాని ఢిల్లీలో రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి, ట్రాఫిక్‌ను మరింత సమర్థవంతంగా నియంత్రించడానికి రూ. 1,790 కోట్లతో ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. ఈ మూడు కీలక నిర్ణయాల ద్వారా మొత్తం రూ. 2,79,157 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

ఈసీ పనితీరుకు నిరసనగా 2న 'జైల్ భరో'

సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దిప్కే ప్రకటన

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30(వెలుతురు): కేంద్ర ఎన్నికల సంఘం పనితీరు, అది తీసుకున్న నిర్ణయాలపై దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ విలువలను దెబ్బతీసేలా ఈసీ వ్యవహరిస్తోందంటూ విపక్షాలు, మండిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజిత్ దిప్కే కీలక ప్రకటన చేశారు. ఈసీ పనితీరుకు నిరసనగా అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున ముంబయిలోని చారిత్రక శివాజీ పార్క్ వేదికగా 'జైల్ భరో ఆందోళన్' నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ఆందోళనలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బుధవారం ముంబయిలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) దుర్వినియోగంపై ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ చేసిన వ్యాఖ్యలను దీప్కే సమర్థించారు. దేశంలో ఎన్నికల సంఘం ఏకపక్షంగా వ్యవహరిస్తోందని దిప్కే పేర్కొన్నారు. ఈసీ నియంతృత్వ పోకడలు ఆందోళనకరంగా మారాయన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు, ఈసీ పనితీరుపై కొన్ని సంవత్సరాలుగా అనుమానాలు వ్యక్తమవుతున్నా సరైన పరిష్కార మార్గం చూపడంలో ఈసీ విఫలమైందని విమర్శించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఇప్పటికే సీజేపీ అల్టిమేటం జారీ చేసింది. ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, జనవరి 2025 నాటి ఓటర్ల జాబితాను యథావిధిగా పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. అంతేకాకుండా, 2023లో ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించి తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్లను సాధించేందుకు సీజేపీ మరో ఉద్యోమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే జైల్ భరో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, గాంధీ జయంతి రోజున ఈ నిరసన కార్యక్రమం నిర్వహించేందుకు ముంబై పోలీసులు అనుమతి నిరాకరించారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోయినా 'జైల్ భరో ఆందోళన్' చేపట్టి తీరుతామని దిప్కే తేల్చిచెప్పారు. పౌరుల గొంతును అణచివేయాలని చూస్తే ప్రజాగ్రహాన్ని చూడాల్సి వస్తుందని దీప్కే హెచ్చరించారు. ఇదిలా ఉండగా, ఎన్నికల సంఘం ఏకపక్ష విధానాలకు వ్యతిరేకంగా అక్టోబర్ 4న ముంబయిలో భారీ కవాతను నిర్వహించనున్నట్లు మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధినేత రాజ్ ఠాక్రే, శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే వెల్లడించారు. బైకల్లాలోని రిచర్డ్సన్ క్రుడాస్ వద్ద ఉదయం ప్రారంభమై, బీఎంసీ ప్రధాన కార్యాలయం వరకు కొనసాగుతుందని వెల్లడించారు. ఈవీఎం, ఎన్నికల కమిషన్ పనితీరుపై తమ పార్టీ చాలా సంవత్సరాలుగా ప్రశ్నలు లేవనెత్తుతోందని, అయితే ఇంతవరకు ఎలాంటి పరిష్కారం లభించలేదని ఇరువురు నేతలు ప్రకటించారు. ఈ నిరసన ప్రదర్శనలో ఎలాంటి పార్టీ జెండాలను వాడకుండా త్రివర్ణ పతాకాన్ని మాత్రమే చేతబూని పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటం ఏ ఒక్క పార్టీకో పరిమితమైనది కాదని, దేశ ప్రజల హక్కులను కాపాడుకోవడంసానికోసం ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా కదలిరావాలని రాజ్ ఠాక్రే పిలుపునిచ్చారు. ఇదే సమయంలో అభిజిత్ దిప్కే తలపెట్టిన 'జైల్ భరో' ఉద్యమానికి తమ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కాగా, ఎస్?ఐఆర్? ప్రక్రియ గురించి కొద్దిరోజుల క్రితం సీజేపీ కీలక హెచ్చరిక జారీ చేసింది. సీఈసీ జ్ఞానేశ్? కుమార్? రాజీనామా చేయకుంటే జంతర్? మంతర్? వద్ద మరోసారి నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపింది. త్వరలో జరగనున్న అన్ని అసెంబ్లీ ఎన్నికలను నిలిపివేయాలని డిమాండ్? చేసింది. 'సర్'ను నిలిపివేసి 2025 ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది. సర్‌కు సంబంధించిన ఫైళ్లన్నింటినీ సుప్రీంకోర్టు నియమించిన కమిటీ ఆధీనంలో ఉంచాలని కోరింది.

అక్టోబర్ 2 నుంచి 'సేవ్ డెమోక్రసీ' మార్చ్

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30(వెలుతురు): ఓటరు జాబితా సవరణలో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళనలకు ఇండియా కూటమి సిద్ధమైంది. ఈ మేరకు దిల్లీలో నిర్వహించిన సమావేశంలో ఉద్యమ కార్యాచరణను ఖరారు చేసింది. యువత, ఎన్జీవోలను కలుపుకుని అక్టోబర్ 2 నుంచి 8 వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్రలు చేపట్టనున్నారు. అలాగే జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేయనున్నారు. అక్టోబర్ 6న విపక్ష ఎంపీలంతా ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ర్యాలీగా చేపట్టనున్నారు. అక్టోబర్ రెండో వారంలో ప్రతిపక్ష నేతలంతా రాష్ట్రపతిని కలిసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినతిపత్రం సమర్పించనున్నారు. దేశవ్యాప్తంగా 5 భారీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. వాటి తేదీలు, ప్రదేశాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. గతంలో నోట్ బందీ చేసిన ప్రధాని మోదీ, ఇప్పుడు 'ఓట్ బందీ' ద్వారా ప్రజల ఓటు హక్కును కాలరాస్తున్నారని ఆరోపించారు. ప్రధాని, హోంమంత్రి ఈ ఓట్ల దొంగతనం వెనుక ఉండి ఎన్నికల సంఘాన్ని పావుగా వాడుకుంటున్నారని ఖర్గే ఆరోపించారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ ఈవీఎంలకు స్వస్తి పలికి బ్యాలెట్ పేపర్లను వాడాలని డిమాండ్ చేశారు. అలాగే సర్ కు ముందున్న ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సంస్థలను బలహీనపరుస్తున్నారని, ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రభావానికి లోనవుతోందని ఖర్గే ఆరోపించారు. అక్రమ మార్గాల ద్వారా ఎన్నికల్లో గెలుస్తున్నారని, ప్రతిపక్ష పార్టీల ప్రజాస్వామ్య పనితీరుకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. అక్టోబర్ 2 నుంచి 8 వరకు ఇండియా బ్లాక్ కార్యకర్తలు జిల్లా కలెక్టర్? కార్యాలయాల వద్ద నిరసనలు చేపడతారు. అక్టోబర్ 6న ప్రతిపక్ష ఎంపీలందరూ కలిసి ఎన్నికల సంఘం వద్దకు పాదయాత్ర చేస్తారు. ప్రతిపక్ష నాయకులు భారత రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరనున్నారు. అక్టోబర్ రెండోవారంలో మేము వారికి ఒక వినతిపత్రాన్ని సమర్పించనున్నాం. ప్రభుత్వం సృష్టిస్తున్న రాజ్యాంగపరమైన అడ్డంకులను, మాకున్న ఇబ్బందులను రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్తాం. ప్రజలను ఇబ్బంది పెడుతూ వ్యవస?థలను నాశనం చేస్తూ వారి సొంత నిర్ణయాలతో నేడు ఈ దొంగల ప్రభుత్వాన్ని నడుపుతున్నారని రాష్ట్రపతికి తెలియజేయాలనుకుంటున్నాం. ఈ విషయంలో మేం ఎంతవరకు విజయం సాధిస్తామనేది తర్వాత చూస్తాం. అక్టోబర్– నవంబర్ నెలల్లో ఐదు ప్రధాన ర్యాలీలు నిర్వహిస్తాం. ఇందుకు సంబంధించిన వేదికలు, తేదీలు త్వరలో ఖరారు చేస్తాం.

ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేలా..

గ్రామాల్లో ఉపాధి పనులు వేగవంతం చేయాలి

- నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- వర్క్‌ఫ్రమ్ హోమ్ కాదు.. వర్క్ ఫ్రమ్ విలేజ్.. వర్క్‌ఫర్ విలేజ్
- రాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా 12 వేలకు పైగా సర్పంచులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి సీతక్క

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 30: ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో గ్రామీణ ప్రజలకు నిరంతరం ఉపాధి కల్పించడంతో పాటు, నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క సర్పంచులు, సీఈవోలు, డీఆర్డీఓలు, మండల, జిల్లా అధికారులను, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆదేశించారు. విబి జి రామ్ జీ పథకం అమలుపై బుధవారం రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు, అధికారులతో రాష్ట్ర సచివాలయం నుంచి మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి 12 వేలకు పైగా సర్పంచులు హాజరయ్యారు. ఎలినో పరిస్థితుల కారణంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, దీనివల్ల గ్రామీణ కూలీల ఆదాయం, వ్యవసాయం, భూగర్భజలాలు, పశు గ్రాసంపై ప్రభావం పడే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అందుకే విబి జి రామ్ జీ పనులను కేవలం ఉపాధి కల్పించే కార్యక్రమంగా కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు రక్షణ కల్పించేలా, నీటి వనరులను పెంపొందించేలా అమలు చేయాలని సూచించారు.

"వర్క్ ఫ్రమ్ హోమ్ కాదు.. వర్క్ ఫ్రమ్ విలేజ్.. వర్క్ ఫర్ విలేజ్"

సర్పంచులు గ్రామాల్లో అందుబాటులో ఉంటూ ప్రజల అవసరాలను గుర్తించి పనులను వేగవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. "ప్రతి గ్రామ పంచాయతీలో సర్పంచ్ కథానాయకుడిగా వ్యవహరించాలి. మన ఊరు--మనమే బాగు చేసుకోవాలన్న స్ఫూర్తితో పనిచేయాలి" అని అన్నారు. ఉపాధి హామీ నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిధులను వినియోగించకపోతే భవిష్యత్‌లో నిధుల కేటాయింపుపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని సర్పంచులను మంత్రి హెచ్చరించారు. ఎన్ని పనులు సమర్థవంతంగా చేపడితే అంత మేరకు గ్రామాలకు నిధులు వచ్చేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.

ప్రతి గ్రామంలో 100--150 మంది కూలీలకు పని

ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 100 నుంచి 150 మంది కూలీలు పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కూలీలకు నిరంతరం పని లభించేలా ముందుగానే పనులను గుర్తించి, అంచనాలు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. పని ప్రదేశాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, రోజుకు రూ. 308 వేతనం అందేలా ఉత్పాదక పనులను ప్రణాళిక చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ పనులు కూడా జరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించడంలో సమన్వయం పాటిస్తూ ప్రతిరోజూ కనీసం 6 లక్షల మంది కూలీలకు పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

నీటి సంరక్షణ పనులకు అత్యంత ప్రాధాన్యత

ఎలినో ప్రభావం దృష్ట్యా ప్రతి గ్రామంలో నీటి సంరక్షణ పనులను పెద్ద ఎత్తున చేపట్టాలని సీతక్క ఆదేశించారు. "ప్రతి ఇంటికి ఇంకుడు గుంత.. ప్రతి పొలానికి పంట కుంట.. ప్రతి ఊరికి ఊట కుంట" అనే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు, డ్రైయిన్ ఎండ్ సోక్‌పిట్స్, పొలం బాటలు, కందకాలు, రాతి కట్టలు, గేబియన్ల నిర్మాణం వంటి పనులను పెద్ద మొత్తంలో చేపట్టాలని తెలిపారు.

గ్రామసభల నిర్ణయాలకే ప్రాధాన్యత

ప్రతి గ్రామ పంచాయతీలో సోషల్ మ్యాప్, రిసోర్స్ మ్యాప్ ఆధారంగా గ్రామ అవసరాలను గుర్తించి, ప్రజల భాగస్వామ్యంతో పనులను ఎంపిక చేయాలని సూచించారు. అక్టోబర్ 2న నిర్వహించే గ్రామసభల్లో పనులకు ఆమోదం తీసుకుని, 2026 అక్టోబర్ నుంచి 2027 జూన్ వరకు చేపట్టాల్సిన పనులను ముందుగానే సిద్ధం చేసి, జూన్ 2027లోపు పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఇరిగేషన్, ఫారెస్ట్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ఎక్కువ మంది కూలీలకు ఉపాధి కల్పించే పనులను గుర్తించాలని తెలిపారు.

ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు

గ్రామంలో అవసరం ఉన్న ప్రతి కుటుంబానికి కొత్త జాబ్ కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. 18 సంవత్సరాలు నిండిన కుటుంబ సభ్యుల పేర్లను జాబ్ కార్డులో నమోదు చేయాలని, దరఖాస్తు నుంచి జాబ్ కార్డు జారీ ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. "ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాలకు శాశ్వత ఆస్తులు సృష్టించాలి" అని మంత్రి సీతక్క అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి సుమారు రూ. 25 లక్షల నుంచి కోటి రూపాయల వరకు ఉపాధి నిధులు వచ్చే అవకాశం ఉన్నందున వాటిని సద్వినియోగం చేసుకుని గ్రామాల అభివృద్ధికి వినియోగించాలని సూచించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామాల సమగ్ర ప్రణాళికలను రూపొందించుకుని, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.

అన్ని జిల్లాలకు సమన్యాయం

గత ప్రభుత్వ హయాంలో పక్షపాతంతో కొన్ని జిల్లాలకే నిధులు కేటాయించారని, తమ ప్రభుత్వం మాత్రం అన్ని జిల్లాలకు, అన్ని గ్రామాలకు సమన్యాయం చేసే విధంగా నిధులు కేటాయిస్తోందని మంత్రి తెలిపారు. జనాభా, స్థానిక అవసరాలను పరిగణనలోకి తీసుకుని గ్రామాలకు నిధులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాలను నిర్లక్ష్యం చేయకూడదని, ఏజెన్సీ ఆవాసాల్లో మట్టి, మొరం రోడ్లను నిర్మించాలని ఆదేశించారు. ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టేలా చెక్‌డ్యామ్‌లు, నీటి సంరక్షణ పనులను చేపట్టాలని సూచించారు.

మెటీరియల్ నిధులను వేగంగా వినియోగించాలి

రాష్ట్రంలో ప్రస్తుతం రూ. 204.50 కోట్ల ఎలిజిబుల్ మెటీరియల్ కాంపొనెంట్ అందుబాటులో ఉందని మంత్రి తెలిపారు. వి.ఓ భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే వి.ఓ. భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి నవంబర్ 19లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సాంకేతిక, నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి ఎస్ హెచ్ జీ భవనం వద్ద ఎస్ బీ ఎం(జీ) ద్వారా కమ్యూనిటీ శానిటరీ యూనిట్ ఏర్పాటు చేయాలని సూచించారు. "గ్రామీణ ప్రజలకు ఉపాధి.. గ్రామాలకు శాశ్వత ఆస్తులు.. ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టేలా పనులు" అనే లక్ష్యంతో విబి జి రామ్ జీ అమలును మరింత పటిష్టం చేయాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

ఆర్టీసీ విలీనం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

- కార్మికుల హక్కుల కోసం టీజేఎంయూ పోరాటం: నిర్మల జగ్గారెడ్డి
- గద గుర్తుకు ఓటేసి హనుమంతును గెలిపించాలని పిలుపు

సంగారెడ్డి,సెప్టెంబర్ 30 వెలుతురు : ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మాజీ డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి అన్నారు. ఆర్టీసీ కార్మికుల ఎన్నికల్లో టీజేఎంయూ రాష్ట్ర కార్యదర్శి అభ్యర్థి హనుమంతుకు మద్దతుగా సంగారెడ్డిలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో నిర్మల జగ్గారెడ్డితో పాటు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , సంగారెడ్డి డిపో గౌరవ అధ్యక్షుడు తోపాజి అనంత కిషన్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతుందని స్పష్టం చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న కార్మికుల ఆకాంక్షను నెరవేర్చేందుకు ఎన్నికల అనంతరం ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను హీనంగా చూసిందని ఆమె విమర్శించారు. కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న హనుమంత మంచి వ్యక్తి అని పేర్కొన్న నిర్మల జగ్గారెడ్డి, అక్టోబర్ 9న జరిగే ఆర్టీసీ కార్మికుల ఎన్నికల్లో గదా గుర్తుకు ఓటు వేసి హనుమంతును గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఎవరు ఎన్ని చెప్పినా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హనుమంతు చేస్తున్న పోరాటానికి అండగా నిలవాలని కోరారు. ఆర్టీసీ విలీనాన్ని ఇతర సంఘాల నాయకులు అడ్డుకుంటున్నారని టీజేఎంయూ రాష్ట్ర కార్యదర్శి అభ్యర్థి హనుమంతు ఆరోపించారు. కార్మికుల అవసరాలను అడ్డుపెట్టుకుని చందాల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అండతో టీజేఎంయూ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసిన ఆయన, కార్మికుల సమస్యల పరిష్కారం, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కోసం తమ సంఘం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. సంగారెడ్డిలో నిర్వహించిన ర్యాలీలో పలువురు టీజేఎంయూ నాయకులు, ఆర్టీసీ కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం

- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన భేటీ
- కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్
- పలు అంశాలపై చర్చ జరిగే అవకాశం
- కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం!?

హైదరాబాద్, సెప్టెంబర్ 30(వెలుతురు): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నేడు జరగనుంది. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని 6వ అంతస్తులో ఈ కేబినెట్ భేటీ నిర్వహించనున్నారు. ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న 37వ మంత్రివర్గ సమావేశం కావడం విశేషం. ఈ అత్యున్నత స్థాయి సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యాంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల్లోని ముఖ్యమైన సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించనున్నారు. ముఖ్యంగా ఎంతోమంది ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం. దరఖాస్తు చేసుకున్న పేదలు, అర్హులందరికీ త్వరగా లబ్ధి చేకూర్చేలా స్పష్టమైన మార్గదర్శకాలను ఈ కేబినెట్ భేటీలో ఖరారు చేయనున్నారు. వీటితో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయ మార్గాలు, రాబోయే రోజుల్లో కొత్తగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు తదితర అంశాలపై కూడా మంత్రులు సమాలోచనలు చేయనున్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు అందించాల్సిన సాయం, పెండింగ్ బకాయిలపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను మరింత వేగవంతం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి తన మంత్రివర్గ సహచరులకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తారని భావిస్తున్నారు. పాలిటెక్నిక్?లను స్కిల్ ?యూనివర్సిటీలో విలీనానికి సంబంధించి కేశవరావు కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రిమండలిలో చర్చించి నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. నిషేధిత భూముల జాబితా నుంచి ఊరట కలిగించే అంశాలు, నూతన చేయూత పెన్షన్లు, రాజీవ్ యువ వికాసం, హైదరాబాద్ మెట్రో, మూసీ ప్రాజెక్టు, ఆర్ఆర్ఆర్, ఇందిరమ్మ చీరల పంపిణీపై కూడా చర్చ జరిగే అవకాశముంది. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, అంచనాల సవరణపై కేబినెట్ సమాలోచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మరింత జాప్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఖాళీగా ఉన్న 3 మంత్రి పదవులను భర్తీ చేయడంతో పాటు కొన్ని మార్పులు చేర్పులు ఉంటాయనే ప్రచారం చాలా కాలంగా జరుగుతోంది. అయితే ఈ ఏడాది చివరి వరకు విస్తరణ ఉండే అవకాశం లేదని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల ఎన్నిక దాకా కూడా వెళ్లవచ్చని విశ్వసనీయవర్గాల సమాచారం. జరగబోయే కేబినెట్ విస్తరణ, మార్పులు, చేర్పులతో ఎన్నికల టీంగా ఉండాలనే అభిప్రాయంతో కాంగ్రెస్ హైకమాండ్, సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. కేబినెట్?లో మొదటి నుంచి రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఇటీవల కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడంతో ఖాళీల సంఖ్య మూడుకు పెరిగింది.

పెట్టుబడుల ప్రవాహానికి ముంబై రోడ్‌షో శ్రీకారం

అమరావతి, సెప్టెంబర్ 30 (వెలుతురు) : ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అపారమైన పెట్టుబడి అవకాశాలను పారిశ్రామిక వేత్తలకు వివరించేందుకు, నూతన భాగస్వామ్యాలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, భారత పరిశ్రమల సమాఖ్య (అఎ) సంయుక్తంగా ముంబైలో బుధవారం భారీ 'ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ రోడ్‌షో' నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ రోడ్‌షోలో ప్రముఖ పారిశ్రామిక సంఘాలు, వాణిజ్య సంస్థలు, విదేశీ వాణిజ్య ప్రతినిధులు, వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలకు కావలసిన భూమి, సహజ వనరులు, మెరుగైన మౌలిక సదుపాయాలు, ఓడరేవులు, లాజిస్టిక్స్ నెట్‌వర్క్ అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తూ, పెట్టుబడులను సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందన్నారు. ఈ రోడ్‌షోలో ప్రధానంగా బీఎఫ్ఎస్ఐ (ఙఈూఎ) ఢ ఫిన్‌టెక్, జౌళి-వస్త్ర రంగం, ఫార్మాస్యూటికల్స్ ఢ లైఫ్ సైన్సెస్, కెమికల్స్ ఢ పెట్రోకెమికల్స్, పోర్టులు ఢ షిప్పింగ్ లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ ఢ ఎఫ్ఎమ్‌సిజి (ఈఓఅఉ), గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (ఉఅఅ), డేటా సెంటర్లు, పునరుత్పాదక ఇంధన (ఖీఙవఙలిజీఎఖ్రీవ ఇఐవఖీఆం) రంగాలలో ఉన్న విస్తృత అవకాశాలను ప్రత్యేకంగా వివరించారు. ఇక ప్రభుత్వం 3ఎస్ కాన్సెప్ట్ (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సర్వీస్, స్టెబిలిటీ) విధానంతో పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర వ్యూహంలో భాగంగా ఈ రోడ్‌షో నిర్వహించినట్టు మంత్రి తెలిపారు.

అక్టోబర్ 2న

యూపీఐ సేవలు పనిచేస్తాయ్!

- 'నో యూపీఐ డే' నిరసనను విరమణ
- నిర్మలా సీతారామన్‌తో వ్యాపారవేత్తల భేటీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30(వెలుతురు): యూపీఐ లావాదేవీలపై ప్రతిపాదించిన ఎండీఆర్ ఛార్జీకి వ్యతిరేకంగా అక్టోబర్ 2న చేపట్టాలనుకున్న 'నో యూపీఐ డే' నిరసనను వ్యాపార సంఘాలు విరమించుకున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో బుధవారం జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 20 మంది వ్యాపార ప్రతినిధులు నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రూ. 2,000కు మించిన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఫీజు విధించే ప్రతిపాదనపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఛార్జీతో చిన్న, మధ్య తరహా వ్యాపారాలపై భారం పెరుగుతుందని తెలిపారు. డిజిటల్ చెల్లింపుల వినియోగం కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉందని చెప్పారు. చాందినీ చౌక్ ఎంపీ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్‌వాల్ నేతృత్వంలో ఈ ప్రతినిధి బృందం సమావేశమైంది. ప్రతిపాదిత ఛార్జీపై స్పష్టత ఇవ్వాలని కోరింది. వ్యాపారుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. సమావేశం తర్వాత ఖండేల్‌వాల్ మాట్లాడుతూ.. కేంద్రంతో చర్చలు సానుకూలంగా జరిగాయని తెలిపారు. వ్యాపారులు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందన్న భరోసా లభించిందన్నారు. దీంతో అక్టోబర్ 2న తలపెట్టిన నిరసనను ఉపసంహరించుకున్నట్లు చెప్పారు. ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ఫెడరేషన్, ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ తొలుత 'నో యూపీఐ డే'కు పిలుపునిచ్చాయి. అయితే కేంద్రంతో చర్చల తర్వాత ఆ పిలుపును వెనక్కి తీసుకున్నాయి. ఇదిలా ఉండగా.. రూ. 2,000కు మించిన అర్హత ఉన్న మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఫీజు అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రావాల్సి ఉంది. మరోవైపు యూపీఐపై జీఎస్టీ భారం పెరుగుతుందన్న వార్తలను ఎన్‌పీసీఐ గతంలో ఖండించింది. రూ. 2,000 వరకు జరిగే లావాదేవీలకు జీరో ఎండీఆర్ కొనసాగుతుందని స్పష్టం చేసింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం యూపీఐ వ్యాపార లావాదేవీల్లో 96 శాతానికి పైగా రూ. 2,000లోపే ఉన్నాయి.

"ఏఐ సంస్థపై రూ. 7 వేల కోట్ల నష్టపరిహారం కోరిన ఊర్వశి రౌతేలా!"

బాలీవుడ్ హాట్ బ్యూటీ బ్యూటీ ఊర్వశి , లాస్ ఏంజిల్స్‌కు చెందిన ఒక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన అనుమతి లేకుండా తన పేరు, ఫోటోలు, వీడియోలను వాడుకుంటున్నారంటూ ఆమె లీగల్ యాక్షన్‌కు దిగారు. ఈ మేరకు మంగళవారం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందిస్తూ.. ఆ కంపెనీపై ఏకంగా రూ.7,000 కోట్ల నష్టపరిహారం కోరుతూ న్యాయపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎవరి వ్యాపారాలు, బ్రాండ్స్ వారు పెంచుకోవాలని, కానీ ఎలాంటి అనుమతి లేకుండా తన పేరును వాడితే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఊర్వశి చేసిన ఈ హెచ్చరికలపై Bollywood. AI వ్యవస్థాపకుడు, సీఈఓ షీరాజ్ హసన్ వెంటనే స్పందించారు. ఊర్వశి వేస్తున్న రూ. 7,000 కోట్ల లీగల్ క్లెయిమ్ చాలా హాస్యాస్పదంగా ఉందని ఆయన కొట్టిపారేశారు. గతంలో ఊర్వశితో తాను చేసిన ఇంటర్వ్యూ వైరల్ కావడంతోనే ఈ వివాదం తెరపైకి వచ్చిందని పేర్కొన్నారు. ఆ ఇంటర్వ్యూలో బాలీవుడ్, ఏఐ భవిష్యత్తు గురించి మాట్లాడినప్పుడు ఆమె సరిగ్గా సమాధానం చెప్పలేక తడబడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఊర్వశి లీగల్ నోటీసులపై షీరాజ్ హసన్ దీటుగా బదులిచ్చారు. తాము ఎవరి నోటా బలవంతంగా ఆ మాటలు చెప్పించలేదని స్పష్టం చేశారు. ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో ఏఐ భవిష్యత్తు ఏంటో, టెక్నాలజీ ఏ విధంగా మారుతుందో ముందుగా తెలుసుకోవాలని ఆయన సూచించారు. భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఏఐ మూవీస్, డిజిటల్ స్టార్స్ దేనని.. రాబోయే మార్పును ఎవరూ ఆపలేరని, దాన్ని అందరూ స్వీకరించాలని అన్నారు. ప్రస్తుతం లీగల్ వివాదం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఊర్వశి పేరు మార్మోగిపోతోంది.

"రజినీకాంత్ 'ధర్మన్' మూవీలో శ్రీలీల కీలక పాత్ర!"

టాలీవుడ్ డ్యాన్సింగ్ సెన్సేషన్ శ్రీలీలకు గత కొంత కాలంగా అదృష్టం అంతగా కలిసి రావడం లేదు. ఆమె నటించిన కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో బాక్సాఫీసు వద్ద నిరాశపరిచాయి. దీంతో అమ్మడికి వరుస అవకాశాలు కొంత వరకు తగ్గాయనే చెప్పాలి. ఇలాంటి డీలా పడిన సమయంలో శ్రీలీలకు ఒక ఊహించని బంపర్ ఆఫర్ వచ్చినట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు వైరల్ అవుతున్నాయి. రజినీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ధర్మన్'లో శ్రీలీల ఒక కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. సాంప్రదాయ దుస్తులలో శ్రీలీల కనిపించిన వీడియో సోషల్ మీడియాలో లీకై వైరల్ కావడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది.

దర్శకుడు అశ్వత్ మారిముత్తు అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ 'ధర్మన్' చిత్రాన్ని యూనివర్సల్ హీరో కమల్ హాసన్‌కు చెందిన 'రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్' సంస్థ, 'టర్మరిక్ మీడియా'తో కలిసి సంయుక్తంగా నిర్మిస్తోంది. ఈ భారీ మల్టీస్టారర్ ప్రాజెక్టులో సీనియర్ హీరోయిన్ సిమ్రాన్, రాశి ఖన్నా, కమెడియన్ యోగి బాబు, రామ్ పోతినేని ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. 'స్కంద' చిత్రంలో ఇప్పటికే కలిసి నటించిన రామ్ పోతినేని సరసన శ్రీలీల మరోసారి ఈ ప్రాజెక్టులో జతకట్టబోతోందని ప్రచారంజరుగుతోంది. ఇక ఈ సినిమాకు ట్రెండింగ్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండటం విశేషం. ఏదేమైనా ఈ భారీ ప్రాజెక్టుతో శ్రీలీల మళ్లీ హిట్ అందుకుని తన క్రేజ్‌ను దక్కించుకుంటుందా? లేక మళ్లీ ఫ్లాప్ అందుకుంటుందా? అనేది ఆసక్తికరంగా మారింది.

త్రివిక్రమ్, ఎన్టీఆర్ కాంబో ఫిక్స్..

మాటల మాంత్రికుడు త్రివక్రమ్, మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ కలయికలో ఓ ప్రాజెక్టు రాబోతున్నట్లు గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరి కలకయిలో 'అరవింద సమేత' సినిమా రావడంతో ఫ్యాన్స్‌లో ఎక్స్‌పెక్టేషన్స్ భారీగా నెలకొన్నాయి. అయితే.. ఈ రెండో ప్రాజెక్టుపై మాత్రం అఫీషియల్ అప్డేట్ రాలేదు. కానీ రీసెంట్‌గా 'ఆదర్శ కుటుంబం' సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న డైరెక్టర్ త్రివిక్రమ్ దీనిపై అధికారిక ప్రకటన ఇచ్చాడు. వెంకటేష్, శ్రీనిధి శెట్టి జంటగా, త్రివిక్రమ్ డైరెక్షన్‌లో తెరకెక్కిన చిత్రం 'ఆదర్శకుటుంబం'. ఈ సినిమా అక్టోబర్ 9న విడుదల కాబోతుండగా.. ప్రమోషన్స్‌లో భాగంగా సుమ కనకాలతో ప్రత్యేక ఇంటర్వ్యూలో పాల్గొన్న త్రివిక్రమ్.. ఎన్టీఆర్ ప్రాజెక్టుపై స్పందించారు. ఇప్పటికే స్క్రిప్ట్ రెడీ అయిందని, ఇంకా టైటిల్ మాత్రం ఫిక్స్ కాలేదని త్రివిక్రమ్ చేసిన ఈ కామెంట్స్ ప్రజెంట్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. దీంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా.. ఎన్టీఆర్ కోసం త్రివిక్రమ్ ఓ మైథలాజికల్ కథను సిద్ధం చేశాడని, దీనికి 'గాడ్ ఆఫ్ వార్' అనే టైటిల్‌ను కూడా అనుకుంటున్నారని ఇప్పటికే వార్తలు వస్తున్న విషయం తెలిసిందే.

"ఆడై సినిమాలోని ఆ రిస్క్ మళ్లీ చేయను:

తమిళ చిత్రం 'ఆడై' 2019లో విడుదలై సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ మూవీని తెలుగులో 'ఆమె'గా రిలీజ్ చేశారు. ఇందులోని ఓ కీలక సన్నివేశంలో నటించేందుకు తాను తీసుకున్న రిస్క్ గురించి నటి అమలాపాల్ తాజాగా వెల్లడించారు. ఇప్పుడు అలాంటి అవకాశం వస్తే.. కచ్చితంగా తిరస్కరిస్తానని స్పష్టం చేశారు. "ఈ సినిమాలో నటించాలంటే చాలా భయమేసింది. దర్శకుడు రత్నకుమార్ ఆ సున్నితమైన అంశాన్ని ఎలా డీల్ చేస్తారో అనిపించింది. కథ కాకుండా కేవలం ఆ బోల్డ్ అంశంపైనే దృష్టి పెడతారేమోనని భయపడ్డా. చిత్రబృందం ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకోవడానికి నాకు దాదాపు రెండు నెలల సమయం పట్టింది. ఈ సినిమాలో నటిస్తే నా ఇమేజ్ ఏమవుతుందోనని చాలా ఆలోచించా. ఇలాంటి పాత్రలకే నన్ను పరిమితం చేస్తా రేమో అనుకున్నా. దర్శకుడు, సినిమాటోగ్రాఫర్‌పై పూర్తి నమ్మకం వచ్చాకే ఈ ప్రాజెక్టుకు ఓకే చెప్పా. ఆ అశ్లీల సన్నివేశం చిత్రీకరణ సమయంలో.. సెట్‌లో అతి తక్కువ మందితో నాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకు న్నారు" అని అమలాపాల్ గుర్తుచేసుకున్నారు. రత్నకుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కామిని అనే టీవీ జర్నలిస్ట్‌గా అమలాపాల్ కనిపించారు.



దసరాకి ప్రత్యేక పోస్టర్‌తో!

కథానాయకుడు రామ్‌చరణ్, దర్శకుడు సుకుమార్ కలయికలో ఓ కొత్త చిత్రం పట్టాలెక్కనుంది. 'రంగస్థలం' లాంటి హిట్ తర్వాత ఈ ఇద్దరూ కలిసి చేస్తున్న రెండో సినిమా ఇది. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉంది. ఇది అక్టోబరులో పూజా కార్యక్రమాలతో శ్రీకారం చుట్టుకోనున్నట్లు ప్రచారం జరిగినప్పటికీ.. దానికి ఇంకాస్త సమయం పట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే దసరా సందర్భంగా ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ చిత్ర కాన్సెప్ట్‌ని ప్రతిబింబించే ప్రీ లుక్‌లా దీన్ని డిజైన్ చేసే అవకాశమున్నట్లు తెలిసింది. మరి ఈ పోస్టర్‌తోనే దీంట్లోని ప్రధాన తారాగణం, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపైనా స్పష్టత ఇస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం రామ్‌చరణ్ ఈ సినిమా కోసం బరువు తగ్గే పనిలో ఉన్నారని తెలుస్తోంది. ఈ ఏడాది డిసెంబరు నుంచి చిత్రీకరణ మొదలయ్యే అవకాశముంది.

'ధురంధర్'కు మరోసారి

పాన్ ఇండియా స్థాయిలో ఘన విజయం సాధించిన చిత్రం 'ధురంధర్'. రెండు భాగాలుగా వచ్చిన ఈ సినిమా ఓటీటీలోనూ విశేషాదరణ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన ఈ మూవీ తాజాగా మరోసారి సెన్సార్ బోర్డు ముందుకు వెళ్లింది. సెన్సార్ బోర్డు దాదాపు 50 కట్స్‌ను సూచించింది. ఇప్పటికే విడుదలైన చిత్రం మళ్లీ సెన్సార్‌కు ఎందుకు వెళ్లిందనుకుంటున్నారా? బుల్లితెర ప్రేక్షకుల కోసం 'ధురంధర్: ది రివెంజ్'ను టెలివిజన్‌లో ప్రసారం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. థియేటర్లలో విడుదలైనప్పుడు ఈ సినిమాకు సెన్సార్ బోర్డు 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. దీంతో టీవీలో ప్రసారం చేయాలంటే, మరోసారి సెన్సార్ బోర్డు అనుమతి తీసుకోవాలి. ఈ నేపథ్యంలోనే సినిమాను మళ్లీ సెన్సార్ చేయించారు. సినిమాను వీక్షించిన సెన్సార్ బోర్డు బుల్లితెర ప్రేక్షకులకు ఇబ్బందిగా అనిపించే దృశ్యాలను తొలగించాలని చెప్పింది. మొత్తంగా 45 50 కట్స్‌ను సూచించింది. వాటిని తొలగించిన అనంతరం 'యూ/ఏ 16+' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. దీంతో సినిమా నిడివి దాదాపు 10 నిమిషాలు తగ్గినట్లు తెలుస్తోంది.